
శుక్రవారం 22 మే 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



కడపలో మంత్రి లోకేష్ 89వ రోజు ప్రజాదర్బార్

- వివరాలు 3 లో..

# ఏపీ వేగం దేశానికే ఆదర్శం



- సెప్టెంబరుకల్లా ప్రాజెక్టుల గ్రౌండింగ్
- 2028నాటికి ప్రాజెక్టులు ప్రారంభించేలా కార్యాచరణ
- మంత్రుల కమిటీ, అధికారులకు సీఎం లక్ష్య నిర్దేశం
- పెట్టుబడిదారులకు సింగిల్ పోర్టల్ ద్వారా సేవలు
- భూ కేటాయింపుల్లో పర్యాటక ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- గోవా ప్లస్‌గా సూర్యలంక బీచ్ -త్వరలో బాపట్ల మాస్టర్ ప్లాన్
- 23 నెలల్లో 756 ప్రాజెక్టులు, రూ.21.64లక్షల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్ర యువతకు 21.20 లక్షలకుపైగా ఉద్యోగావకాశాలు
- ఎంఓయూలు, ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులపై సీఎం సమీక్ష

2



## స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు

- 20 తీర్మానాలు చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయం
- పండుగలా మహానాడు నిర్వహించాలన్న టీడీపీ అధినేత

3

## రెన్యూవబుల్ ఎనర్జీలో పెట్టుబడుల ప్రవాహం

- కడప జిల్లాలో ఎస్ఏఈఎల్ సోలార్ ప్లాంట్ల నిర్మాణం
- 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు నిర్మించిన ఎస్ఏఈఎల్
- రూ.3వేల కోట్ల పెట్టుబడి, 500మందికి ఉద్యోగాల కల్పన
- నేడు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ప్రారంభించనున్న లోకేష్

3

SAEL
SUSTAINABLE & AFFORDABLE ENERGY FOR LIFE

## భూమికి భద్రత.. రైతుకు హక్కు!



- వేగంగా 22ఎ నిషేధిత జాబితా భూములకు విముక్తి
- ఇప్పటికే 1.6 లక్షల ఎకరాలపై రైతులకు శాశ్వత హక్కులు
- మరో 1.9 లక్షల ఎకరాల చుక్కల భూములకు త్వరలో మోక్షం
- లక్షల ఇంటి స్థలాలు, ఇళ్ల పట్టాలపై నిషేధం ఎత్తివేత
- పట్టణ ప్రాంతాల్లో 10 వేల పేదల గృహ నిర్మాణాల క్రమబద్ధీకరణ
- త్వరలో మరో 25 వేల గృహాలకు మోక్షం
- పేదలకు అనుకూలంగా ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం
- భూహక్కుల రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం
- రెండేళ్లలో రైతులకు భరోసా... పేదలకు ప్రాధాన్యం

6

## బయట ముద్దులు.. లోపల గొడ్డలి పోట్లు



- జగన్‌కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చు
- ఆయన అద్భుత నటనకు భాస్కర్ అవార్డు గ్యారంటీ
- కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ సైకోల కుట్ర
- రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి
- కడప కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్

4

హైబ్రిడ్ మహానాడు కౌంట్ డౌన్- 5

## మహానాడులో స్త్రీ శక్తి మహోద్యమం

మహానాడు అంటే... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మహా సంకల్ప యజ్ఞం. ఈసారి ఆ సంకల్పం "స్త్రీ శక్తి" రూపంలో వెలుగుతోంది. మహిళలను లబ్ధిదారులుగా కాదు... రాష్ట్ర నిర్మాతలుగా నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు మహానాడుకు కొత్త రంగులద్దారు. డ్వాక్రానుంచి విజన్-2047 వరకు మహిళా సాధికారతే తన పాలనకు పునాది అని మరోసారి నిరూపించే వేళ... ఈ మహానాడు మహిళల ఆత్మగౌరవానికి అంకితమైన చారిత్రక వేదికగా నిలవబోతోంది.

- వివరాలు 5 లో..

## అభివృద్ధి అంటే చంద్రబాబు.. విధ్వంసం అంటే జగన్!!



- ప్రజల కష్టాలకు కారణం జగన్ ఆర్థిక విధ్వంసం
- జగన్‌ది విలువల రాజకీయాలు కాదు.. విష రాజకీయాలు
- జగన్ పాలనలోనే రాష్ట్రం అరాచకాలకు అడ్డాగా మారింది
- ప్రజలను మభ్యపెట్టేందుకు జగన్ కొత్త స్క్రిప్ట్
- ఫ్యాక్షన్ రాజకీయాల వారసత్వం జగన్ కుటుంబానిదే
- అమరావతిని నాశనం చేసిన జగన్‌కు రాజధానిపై మాట్లాడే హక్కు లేదు
- గత ఐదేళ్ల విధ్వంస పాలనను ప్రజలు నేటికీ మర్చిపోలేదు
- చంద్రబాబు విజన్‌ను చూసి జగన్ భయపడుతున్నాడు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజం

7



# ఏపీ వేగం దేశానికే ఆదర్శం



- సెప్టెంబరుకల్లా ప్రాజెక్టుల గ్రౌండింగ్
- 2028నాటికి ప్రాజెక్టులు ప్రారంభించేలా కార్యాచరణ
- మంత్రుల కమిటీ, అధికారులకు సీఎం లక్ష్య నిర్దేశం
- పెట్టుబడిదారులకు సింగిల్ పోర్టల్ ద్వారా సేవలు
- భూ కేటాయింపుల్లో పర్యాటక ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- గోవా ప్లస్‌గా సూర్యలంక బీచ్ -త్వరలో బాపట్ల మాస్టర్ ప్లాన్
- 23 నెలల్లో 756 ప్రాజెక్టులు, రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్ర యువతకు 21.20 లక్షలకుపైగా ఉద్యోగావకాశాలు
- ఎంఓయూలు, ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులపై సీఎం సమీక్ష

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల గ్రౌండింగ్ ఈ ఏడాది సెప్టెంబర్ కల్లా జరగాలని, డిసెంబర్ 2028 కల్లా ప్రారంభమయ్యేలా చూడాలని మంత్రుల కమిటీ, అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రం అనుసరిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ఆచరణలో చూపాలన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో క్యాంప్ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఓయూల స్థితిగతులు, ప్రాజెక్టుల పురోగతిపై ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రుల కమిటీ తీసుకున్న చర్యలు, ప్రస్తుత కార్యాచరణ, భవిష్యత్తు ప్రాజెక్టుల గురించి వివరించారు. ఈ 23 నెలల్లో రూ.21,64,258 కోట్ల విలువైన మొత్తం 756 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, వీటితో 21,20,567 ఉద్యోగాలు వస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటు రంగంలో ఏవియేషన్ ప్రాజెక్టులను ఆకర్షించేలా చర్యలు చేపడతామని లోకేష్ చెప్పారు. పెట్టుబడుల సాధనలో దేశంలోనూ, ప్రైవేటు రంగంలోనూ ఏపీ పేరు మార్మోగుతోందని, ఎంఎస్ఎంఈల అనుమతులు, ఇతర వివరాలను త్వరలోనే వెబ్‌సైట్ ద్వారా అందిస్తామని లోకేష్ తెలిపారు.

## 21 ప్రధాన ఆలయాలతో టెంపుల్ టూరిజం సర్క్యూట్

ప్రాజెక్టుల గ్రౌండింగ్, అనుమతుల వివరాలు, ఉద్యోగాల కల్పనపై సింగిల్ పోర్టల్‌లో డ్యాష్‌బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భూ కేటాయింపుల్లో మొదటగా పర్యాటక ప్రాజెక్టులకు, తర్వాత ఐటీ కంపెనీలకు ప్రాధాన్యత కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. టూరిజం, ఐటీ లాంటి ప్రాజెక్టులకు వినూత్నంగా మల్టీ పర్పస్ భవనాల నిర్మాణం చేపట్టే ఆలోచన చేయాలని సూచించారు. సూర్యలంక బీచ్ ఫ్రంట్‌ను గోవా ప్లస్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేయాలని, బాపట్ల బీచ్‌కు త్వరలో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏపీలోని 21 ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం ప్రాజెక్టు వేగంగా చేపట్టాలన్నారు. ఐటీ ప్రాజెక్టులు తమ కార్యకలాపాలు 18 నెలల్లో ప్రారంభించేలా చూడాలని స్పష్టం చేశారు. సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ తయారీ ప్రాజెక్టులను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## నౌకా నిర్మాణ రంగంలో విస్తృత అవకాశాలు

ట్రాన్స్‌మిషన్‌తోపాటు సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఏపీ నిర్దేశించుకున్న 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలని సీఎం అన్నారు. అయితే ఇప్పటికే 99 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించేలా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు త్వరితగతిన ఏర్పాటయ్యేలా చూడాలని సీఎం అన్నారు. 2027 డిసెంబరు నాటికి 46 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు ఉత్పత్తి ప్రారంభించేలా నిరంతరం పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు చేయాలని సీఎం సూచించారు. షిప్ బిల్డింగ్ సెంటర్ నిర్మాణం, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు. నౌకా నిర్మాణ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. గడచిన 30 ఏళ్లుగా ఏపీలో భూసేకరణ గురించి వివాదాలు ఏర్పడలేదని... రైతులకు, పరిశ్రమలకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలిగేలా భూ సేకరణ ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

## పర్యావరణహితంగా ప్రాజెక్టులు

రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో పర్యావరణ హిత టెక్నాలజీ వినియోగించాలని సీఎం సూచించారు. తీరప్రాంతాల్లో సముద్రంలోకి కాలుష్య కారకాలను విడిచిపెట్టకుండా చూడాలని అన్నారు. సూర్యలంక, నెల్లూరు మైపాడు వంటి బీచ్ ప్రాంతాల్లో పరిశుభ్రమైన పరిస్థితులు ఉండాలన్నారు. కాలుష్యాన్ని సముద్రంలోకి విడిచిపెడితే భవిష్యత్తులో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేసే విషయంలోనూ త్వరితగతిన కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ యాక్ట్ వెంటనే అమల్లోకి తీసుకురావాలని... నమోదు చేసుకుని పరిశ్రమ ప్రారంభించుకునేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. పరిశ్రమలు, ఎంఎస్ఎంఈల్లో తయారయ్యే ఉత్పత్తుల నాణ్యతపై దృష్టి పెట్టాలని.. ప్రొడక్ట్ పర్‌ఫెక్షన్‌పై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలన్నారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా ప్రాజెక్టులను సాకారం చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం అన్నారు.



## ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో 114 గ్రౌండింగ్

రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి మొత్తం 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 4.32 లక్షల కోట్లు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 4.72 లక్షల కోట్లు, 2026-27లో (ఈ నెల వరకు) రూ.2.39 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటిలో ఇప్పటికే 114 గ్రౌండింగ్ అయ్యాయి. 2026 సెప్టెంబర్ నాటికి అన్ని ప్రాజెక్టుల గ్రౌండింగ్ లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇందుకోసం పర్యావరణం సహా ఇతర అనుమతులు, విద్యుత్తు, నీరు, రహదారులు వంటి మౌలిక వసతులు, భూముల రిజిస్ట్రేషన్, స్థానిక సమస్యల పరిష్కారం వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. బీపీసీఎల్, ఇండోసోల్, శ్రీ సిటీ ఫేజ్-2 వంటి ప్రాజెక్టులకు భూసేకరణ అత్యంత వేగంగా కొనసాగుతోందని, బీపీసీఎల్ ప్రాజెక్టుకు అవసరమైన సుమారు 3,000 ఎకరాల్లో 2,000 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ కేవలం మూడు రోజుల్లో పూర్తి చేసినట్టు అధికారులు వివరించారు.

## అంశాల పరిష్కారానికి మంత్రుల కమిటీ కృషి

పరిశ్రమల గ్రౌండింగ్ వేగవంతం కోసం మంత్రుల కమిటీ కృషి చేస్తుండగా, విదేశాల నుంచి రాష్ట్రంలో ఏర్పాటు చేసే పెట్టుబడుల వివరాలను ఈడీబీ సేకరిస్తోంది. అన్ని శాఖల పెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు ఐటీ పోర్టల్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీ ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహిస్తోంది. ప్రాజెక్టుల వేగవంతమైన గ్రౌండింగ్ కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా కార్యకలాపాలు చేపట్టేలా చూడాలని మంత్రుల కమిటీకి సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు

**20 తీర్మానాలు చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయం - పండుగలా మహానాడు నిర్వహించాలన్న టీడీపీ అధినేత**





అమరావతి (చైతన్య రథం): మహానాడు-2026ను స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయించింది. 20 తీర్మానాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. గురువారం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్‌గా జరిగిన పొలిట్ బ్యూరో భేటీలో సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పాల్గొన్నారు. వేర్వేరు ప్రదేశాల నుంచి మిగిలిన పొలిట్ బ్యూరో సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు రెండున్నర గంటలపాటు సాగిన సమావేశంలో మహానాడు నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ఏయే తీర్మానాలు ప్రవేశపెట్టాలి... తీర్మానాల్లో సారాంశం ఏవిధంగా ఉండాలి వంటి అంశాలపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు.

ఈ నెల 27, 28వ తేదీల్లో జరగనున్న మహానాడులో మొత్తంగా 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్ బ్యూరోలో నిర్ణయించారు. వీటిల్లో 10 ఏపీ, 4 తెలంగాణ, 1 అండమాన్‌కు సంబంధించి తీర్మానాలున్నాయి. వీటితోపాటు మరో 4 ఉమ్మడి తీర్మానాలతో పాటు... అంతిమంగా కీలక రాజకీయ తీర్మానం చేపట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. ఇక 2026 మహానాడును స్త్రీశక్తి థీమ్‌తో నిర్వహించాలని నిర్ణయించడంతో... దాన్ని ప్రతిఫలించేలా మహానాడు ఉండాలని.. అలాగే ప్రసంగాలుండాలని సీఎం ఆదేశించారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు, మహిళా సాధికారతకు, వారికి హక్కులు కల్పించే విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారనే అంశాన్ని వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతీ పథకంలోనూ మహిళలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. వీటితోపాటు ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపడుతోన్న కార్యక్రమాలు, చేస్తున్న అభివృద్ధి,వస్తున్న పెట్టుబడులు వంటి వాటిపై కూలంకషంగా చర్చించాలని సీఎం ఆదేశించారు. మహానాడులో జరిగిన చర్చతో రాష్ట్రంలో అమలవుతున్న పథకాలపై మరోసారి చర్చ జరగాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇక మన దేశం-మన బాధ్యత పేరుతో పొదుపు చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేకంగా చర్చ జరపాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలను, కుట్రలను బహిర్గతం చేయడం తోపాటు ప్రజల్లో అవగాహన పెంచేలా ఉండాలని పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది. ఇక తెలుగుదేశం చరిత్ర, ఎన్టీఆర్ సిద్ధాంతాలపై నేటి తరానికి తెలిసేలా మహానాడులో ప్రజెంటేషన్లు ఇవ్వనున్నారు. హైబ్రిడ్ పద్ధతుల్లో ఈసారి మహానాడు జరుగుతున్నా... మహానాడు స్ఫూర్తి మాత్రం కొనసాగాలని సీఎం సూచించారు. మహానాడు కార్యక్రమాన్ని పండుగలా చేపట్టాలని పొలిట్ బ్యూరో సమావేశంలో సీఎం చంద్రబాబు సూచించారు. రెండు రోజుల ముందు నుంచి ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగరేయాలన్నారు. పార్టీ అగ్రనాయకత్వం మొదలుకుని క్షేత్ర స్థాయి కార్యకర్త వరకు మహానాడులో భాగస్వాములను చేసేలా నిర్వహించాలని టీడీపీ అధినేత ఆదేశించారు. ఇక అన్ని క్లస్టర్లలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టి మహానాడును ప్రారంభించాలని పొలిట్ బ్యూరో సమావేశంలో నిర్ణయించారు.

## రెన్యూవబుల్ ఎనర్జీలో

# పెట్టుబడుల ప్రవాహం

- కడప జిల్లాలో ఎస్ఏఈఎల్ సోలార్ ప్లాంట్ల నిర్మాణం
- 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు నిర్మించిన ఎస్ఏఈఎల్
- రూ.3వేల కోట్ల పెట్టుబడి, 500మందికి ఉద్యోగాల కల్పన
- నేడు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ప్రారంభించనున్న లోకేష్

అమరావతి (చైతన్య రథం): రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి పెట్టుబడులు తరలివస్తున్నాయి. ప్రముఖ గ్రీన్ ఎనర్జీ సంస్థ ఎస్ఏఈఎల్ (సస్టెయినబుల్ అండ్ ఎఫోర్డబుల్ ఎనర్జీ ఫర్ లైఫ్) సోలార్ పవర్ కంపెనీ కడప జిల్లాలో తన అనుబంధ విభాగాల ద్వారా రెండు ప్రాంతాల్లో 600 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించింది. కొండాపురం, పెద్దముడియం మండలాల్లో రెండు సోలార్ ప్లాంట్లను 300 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మాణం పూర్తిచేసింది. కొండాపురం మండలం టి.కోడూరు వద్ద సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ నేడు ప్రారంభించనున్నారు. పెద్దముడియంలోని మరో ప్లాంట్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తారు.



**రూ.3వేల కోట్ల పెట్టుబడి, 500మందికి ఉద్యోగాల కల్పన**

ఎస్ఏఈఎల్ సోలార్ పవర్ కంపెనీ రూ.3వేల కోట్ల పెట్టుబడితో రెండు ప్రాంతాల్లో 600 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను నిర్మించడం జరిగింది. తద్వారా 500 మందికిపైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా ఏటా 87.6 కోట్ల యూనిట్ల క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి జరగనుంది. మొత్తం 600 మెగావాట్ల సామర్థ్యంతో ఉన్న ఈ ప్రాజెక్టులు రాష్ట్ర పునరుత్పాదక శక్తి రంగంలో అత్యంత వ్యూహాత్మక పెట్టుబడులలో ఒకటిగా నిలిచాయి. 2,400 ఎకరాలకు పైగా విస్తరించిన ఈ ప్రాజెక్టులో 12 లక్షలకు పైగా అత్యాధునిక టాప్ కాన్ బైఫేషియల్ సోలార్ మాడ్యూల్స్ ను వినియోగించడం జరిగింది. ఈ సౌర ప్రాజెక్టుల ద్వారా ఏటా సుమారు 11 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను నివారించే అవకాశం ఉంది. నిర్మాణ దశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వెయ్యి మంది కార్మికులు పనిచేశారు. ప్రజాప్రభుత్వ స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో భూవినియోగం, అనుమతులు, గ్రిడ్ కనెక్షన్ వంటి ప్రక్రియలు వేగంగా పూర్తయ్యాయి. దీంతో రెండు ప్రాజెక్టులను 11 నెలల్లోనే ఎస్ఏఈఎల్ నిర్మించింది. భవిష్యత్ లో రూ.10 లక్షల కోట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది.

## కడపలో మంత్రి లోకేష్

# 89వ రోజు ప్రజాదర్బార్

- ప్రజలు, కార్యకర్తలనుంచి వినతులు స్వీకరణ
- సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని హామీ





కడప (చైతన్య రథం): కడప ఎన్జీవో కాలనీ వద్ద ఏర్పాటుచేసిన వేదికలో నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం అనంతరం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 89వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్రంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు కులగణన నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. భూనిర్వాసిత కోటాలో నియమితులైన జేపీఏ ఉద్యోగుల సీనియారిటీని యథావిధిగా వన్ టైం బేసిస్ భూ నిర్వాసితుల ప్రాధాన్యత కోటా కింద కొనసాగించాలని రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ భూ నిర్వాసిత రైతుల హక్కుల పరిరక్షణ ఐక్యవేదిక ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పుంగనూరు పట్టణంలోని ప్రమీలా నగర్‌లో రోడ్డు ఆక్రమణకు గురైందని, సర్వే నిర్వహించి దారి ఏర్పాటుచేయాలని పట్టణానికి చెందిన హేమాద్రి కోరారు. కడప జిల్లా, పట్టణంలో బలిజ భవనానికి 50 సెంట్ల స్థలం కేటాయించడంతో పాటు బలిజ కాపులకు ఈడబ్ల్యూఎస్ కింద 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లా బలిజ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.





చైతన్యరథం



# జగన్‌కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చు

- బయట ముద్దులు పెట్టి.. లోపల గొడ్డలి పోట్లు వేస్తారు
- ఆయన అద్భుత నటనకు భాస్కర్ అవార్డు గ్యారంటీ
- కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ సైకోల కుట్ర
- రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్‌రెడ్డి
- కడప కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్

కడప (చైతన్యరథం): "ఈరోజు జగన్ ప్రెస్ మీట్ చూశాక ఆయనకు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చని అనిపించింది. తల్లి, చెల్లిని తరిమేశారు. బాబాయిని లేపేసి మరో చెల్లి కుటుంబానికి అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి" అని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కడప అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తలసమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... సొంతజిల్లాను,సొంత నియోజకవర్గాన్ని కూడా ఆయన మోసం చేశారు. 2019లో సొంత బాబాయిని లేపేసింది జగన్మోహన్‌రెడ్డి.తొలుత గుండెపోటు అన్నారు. తర్వాత గొడ్డలివేటు బయటకు వచ్చింది. తర్వాత దొంగపేపర్‌లో నారాసుర రక్తచరిత్ర అని రాసి చంద్రబాబు చేతిలో కత్తి పెట్టి ఫోటో వేశారు. తర్వాత జగన్ ఎంత మోసగాడో ప్రజలకు అర్థమైంది. అందుకే వైకాపాకు ముద్దుగా గొడ్డలి పార్టీ అని పేరుపెట్టాం. రప్పారప్పా అన్నది వారే కదా. జగన్ సినిమా చూపిస్తే ఎండ్ కార్డు వేసే బాధ్యత మా కేడర్‌ది. జగన్ నటనకు ఖచ్చితంగా భాస్కర్ అవార్డు గ్యారంటీగా వస్తుంది. ఆ నటన చూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది. బయట ముద్దులు పెట్టి, లోపల గొడ్డలి పోటువేస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరిని జగన్ మేనమామ చంపేసి, మాపై కేసు పెడతామని బెదిరిస్తారా? ప్రతిపక్షంలోనే మేం భయపడలేదు, ఇప్పుడు కేసులకు భయపడతామా? రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి. కడపలో ఒక పెద్దాయన ఎగిరెగిరి పడుతున్నారు. త్వరలో ఆయన టైమ్ కూడా వస్తుంది. చట్టాలు ఉల్లంఘించిన వారిని వదిలేది లేదు. ఎవరూ ఆయనను కాపాడలేరు" అని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 2029లోగా కడప స్టీల్ ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభం

"ప్రజలంతా గుండెపై చేయివేసుకొని ఆలోచించండి. జగన్ సిఎంగా ఉండగా కడపకు ఒక్క పరిశ్రమ తెచ్చారా? ఒక్క సాగునీటి ప్రాజెక్టు తెచ్చారా? అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే బాధితులను పట్టించుకున్నారా? యువగళం పాదయాత్ర సమయంలో ఇదే కడప గడ్డపై నేను మిషన్ రాయలసీమను ప్రకటించాను. రాయలసీమను



హార్టికల్చర్ హబ్‌గా మారుస్తానని మాట ఇచ్చి, ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. గత రెండేళ్లలో రూ. లక్షకోట్ల పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. 2029 ఎన్నికల్లోపు కడప స్టీల్ ప్లాంట్ కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభించేలా నేను బాధ్యత తీసుకుంటా. గొడ్డలి పార్టీకి ఫ్యాక్షనిస్టులుంటే మనవద్ద ఫైటర్లున్నారు. పసుపుసైన్యం గుండె ధైర్యం చాలాగొప్పది. అవతల ఎవరున్నా మనం తగ్గేదే లేదు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా ఒక కుటుంబంలా పార్టీ బలోపేతానికి కలసికట్టుగా పనిచేయాలి" అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

## కూటమి మధ్య చిచ్చుకు సైకో బ్యాచ్ కుట్ర

"ఇటీవల ఒక సోకాల్డ్ జర్నలిస్టు ఎంత అన్యాయంగా మాట్లాడారో అందరం చూశాం. సైకో బ్యాచ్ కుట్రలు అంతటితో ఆగవు. జనసేన ముసుగులో మనల్ని, టీడీపీ ముసుగులో జనసేనను ఫేక్ అకౌంట్లలో తిడతారు. మనమంతా అప్రమత్తంగా ఉండాలి. కూటమి కార్యకర్తలు, నాయకులు కలసికట్టుగా జగన్ ముఠా కుట్రలను తిప్పికొట్టాలి. దేవుడి గడపలో కూడా కుల మతాల మధ్య చిచ్చుపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. కుట్ర రాజకీయాలను తిప్పికొట్టే బాధ్యత కార్యకర్తలపై ఉంది. గతంలో నా పాదయాత్రలో పాల్గొన్న వారి షాపులు మూయించి వేధించారు. నాకు అండగా నిలిచింది పసుపుసైన్యమే. మా విజయం వెనుక కార్యకర్తల కష్టం, త్యాగం దాగి ఉన్నాయి. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని చిత్తశుద్ధితో అమలుచేస్తున్నాం. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున చంద్రబాబు పక్కన సాధారణ నేతలకు పొలిట్ బ్యూరో పదవులిచ్చి కూర్చోబెట్టాం. ప్రతిపక్షంలో ఉన్నపుడు పల్నాడులో తోట చంద్రయ్య మెడపై కత్తిపెట్టి వైసీపీ నేతలు తమ నాయకుడికి జైకొట్టాలని బలవంతంచేస్తే, జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని ప్రాణం విడిచారు. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకునేందుకే కార్యకర్తే అధినేత అనే నినాదం. కేవలం సంక్షేమం, అభివృద్ధి మాత్రమే కాదు. కార్యకర్తను కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉంది" అని లోకేష్ ఉద్ఘాటించారు.

## చేసిన మంచిని చెప్పాల్సిన బాధ్యత కేడర్‌దే

"రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. 2వేల పెన్షన్ ను 4వేలు చేశాం. పెన్షన్ల కోసమే ఏటా 35వేల కోట్లు ఖర్చుచేస్తున్నాం. ఇంట్లో ఉన్న బిడ్డలందరికీ తల్లికి వందనం, మహిళలు అందరికీ ఉచిత బస్సు, మత్స్యకారులకు వేటనిషేధం సమయంలో ఆర్థిక సాయం, చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు, అన్న క్యాంటీన్లతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నాం. వైసిపి నాయకులు 200 కేసులు వేసినా 150రోజుల్లోనే 16వేల టీచర్ పోస్టులను భర్తీచేశాం. 6వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీచేశాం. ఉగాదికి 10వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదలచేశాం. మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. ఒకరాష్ట్రం, ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నాం. రాయలసీమకు క్యారియర్, ఎల్జీ, రాయల్ ఎన్ ఫీల్డ్, సోలార్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, ఫైటర్ జెట్ పరిశ్రమలు తెచ్చాం. అన్నిప్రాంతాలు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. యువగళంలో యువత కష్టాలు చూసి 20లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చాం. ఆ హామీ నెరవేర్చేందుకు అహర్నిశలు కష్టపడుతున్నాం. 2014-19లో చేసిన పని చెప్పుకోలేక పోవడం వల్లే ఓడిపోయాం. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే"నని దిశానిర్దేశం చేశారు.

## కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి

"రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిశా అందువల్లే అభివృద్ధి సాధించాయి.సంక్షేమం, అభివృద్ధి ప్రజల వద్దకు వెళ్లేందుకు పాస్ పోర్టు మాత్రమే. ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటుచేసుకొని వారితో మమేకం కావాలి.టిడిపి కేడర్‌పై గతపాలకులు పెట్టిన తప్పుడు కేసులు తొలగించే బాధ్యత తీసుకుంటాం. కేసు ఉందని ఇంట్లో పడుకోవద్దు. కార్యకర్తల సంక్షేమం కోసం 160కోట్ల ఖర్చుపెట్టిన పార్టీ తెలుగుదేశం. ఇది మనపార్టీ, అలిగితే నష్టపోయేది మనమే. ఆశిస్తున్న మార్పుకోసం అహర్నిశలు కష్టపడాలి. అధినేత నిర్ణయం తీసుకున్నాక అందరం దానిని ఆచరించాలి. పార్టీలో సమస్యలు ఉంటాయి, మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలి. ఇప్పటికే చాలావరకు నామినేటెడ్ పోస్టులు భర్తీచేశాం, మా చుట్టూ తిరిగితే పదవులు రావు, ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయి. పనిచేసే వారిని గుర్తించాలని పాదయాత్రలో కార్యకర్తలు కోరారు. అందుకే మైటిడిపి యాప్ తీసుకువచ్చాం. ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చారా, లేదా తెలుసుకునేందుకు యాప్ తెచ్చాం. మీ యాక్టివిటీని మై టిడిపి యాప్ ద్వారా మా దృష్టికి తెండి" అని లోకేష్ సూచించారు.

## వర్చువల్ మహానాడును విజయవంతం చేయండి

"అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రధాని పిలుపుమేరకు వర్చువల్ గా హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నాం. నెల్లూరులో అద్భుతంగా చేద్దామని అనుకున్నాం, సాధ్యం కాలేదు. ప్రతి క్లస్టర్ లో కార్యకర్తలను సమీకరించి మహానాడును విజయవంతం చేసే బాధ్యత మీపై ఉంది. టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాకు మీరే అవకాశం ఇచ్చారు. నేను ఏనాడు పదవి కోరుకోలేదు,

- (మిగతా వివరాలు 5లో)



# మహానాడులో స్త్రీ శక్తి మహోద్యమం

## మహిళ బలపడితే రాష్ట్రం బలపడుతుంది - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు చంద్రబాబు విజన్



**మహానాడు అంటే... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మహా సంకల్ప యజ్ఞం. ఈసారి ఆ సంకల్పం "స్త్రీ శక్తి" రూపంలో వెలుగుతోంది. మహిళలను లబ్ధిదారులుగా కాదు... రాష్ట్ర నిర్మాతలుగా నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు మహానాడుకు కొత్త రంగులద్దారు. డ్వాక్రా నుంచి విజన్-2047 వరకు మహిళా సాధికారతే తన పాలనకు పునాది అని మరోసారి నిరూపించే వేళ... ఈ మహానాడు మహిళల ఆత్మగౌరవానికి అంకితమైన చారిత్రక వేదికగా నిలవబోతోంది.**




ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహానాడు అనేది కేవలం ఒకపార్టీ సమావేశం కాదు. అది భవిష్యత్తు దిశను నిర్ణయించే వేదిక. ప్రజల ఆకాంక్షలు, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలు, సామాజిక మార్పులపై స్పష్టమైన సందేశాన్నిచ్చే ఉద్యమ వేదిక. ఈసారి మహానాడును "స్త్రీ శక్తి" థీమ్‌తో నిర్వహించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం మహిళా సాధికారతపై ఆయనకున్న దూరదృష్టిని ప్రతిబింబిస్తోంది. ఒక రాష్ట్రంఅభివృద్ధి చెందాలంటే అక్కడ మహిళలు బలంగా ఉండాలనేది చంద్రబాబు నమ్మకం. మహిళను కేవలం కుటుంబ పరిమితుల్లో చూడకుండా, ఆర్థిక వ్యవస్థను నడిపించే శక్తిగా, సమాజ మార్పునకు దారితీసే నాయకురాలిగా ఆయన ఎప్పటినుంచో చూస్తున్నారు. "స్త్రీ శక్తి" థీమ్‌తో మహానాడు నిర్వహించడం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళల అభివృద్ధినే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని స్పష్టంగా చెబుతోంది.

### మహిళా సాధికారతకు కొత్త దిశ

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్త్రీ శక్తి" ఆలోచన కేవలం ఒక సంక్షేమ పథకం కాదు. అది మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచే సామాజిక ఉద్యమం. ఉచిత బస్సు ప్రయాణంవంటి కార్యక్రమాలు మహిళలకు ఆర్థిక ఉపశమనం కలిగించడమే కాదు, స్వేచ్ఛగా ముందుకు వెళ్లే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నాయి.

### ఈ పథకాల వల్ల:

- ఉద్యోగినులు తమ ఆదాయంలో కొంత భాగాన్ని కుటుంబ అవసరాలకు మళ్లించగలుగుతున్నారు.
- విద్యార్థినులు మరింత ధైర్యంగా చదువుకోవడానికి, ప్రయాణించడానికి అవకాశం పొందుతున్నారు.
- చిన్న వ్యాపారాలు చేసే మహిళలకు ఖర్చు తగ్గి, ఆదాయం పెరుగుతోంది.
- గ్రామీణ మహిళల్లో స్వయం ఆధారిత భావన పెరుగుతోంది.

### "స్త్రీ శక్తి" వెనుక చంద్రబాబు విజన్

చంద్రబాబు రాజకీయ ప్రయాణం మొత్తం చూస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం లేకుండా సమగ్ర ప్రగతి సాధ్యం కాదనే నమ్మకం. అందుకే ఆయన పాలనలో మహిళల కోసం అనేక సంస్కరణలు జరిగాయి. డ్వాక్రా మహిళా సంఘాల బలోపేతం నుంచి మహిళల ఆర్థిక స్వావలంబన వరకు, విద్య నుంచి భద్రత వరకు... ప్రతి రంగంలో మహిళలను ముందుకు తీసుకెళ్లే విధానాలను చంద్రబాబు ప్రోత్సహించారు. ఇప్పుడు "స్త్రీ శక్తి" థీమ్‌తో మహానాడు నిర్వహించడం ద్వారా మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా, రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములుగా నిలబెట్టే దిశగా ఆయన మరో అడుగు వేస్తున్నారు.

### మహానాడు -మహిళల ఆశయాలకు వేదిక

ఈసారి మహానాడు మహిళల స్వప్నాలకు, ఆకాంక్షలకు ప్రతిధ్వనిగా మారబోతోంది. గ్రామం నుంచి నగరం వరకు చదువుకున్న అమ్మాయి నుంచి స్వయం ఉపాధి పొందుతున్న మహిళ వరకు ప్రతి ఒక్కరికీ ఈ మహానాడు ఒక సందేశం ఇస్తోంది: "మీరు బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుంది."

మహిళలకు రాజకీయాల్లో మరింత అవకాశాలు, నాయకత్వంలో భాగస్వామ్యం, ఆర్థిక రంగంలో ప్రోత్సాహం కల్పించాలనే దృఢ సంకల్పం ఈ థీమ్‌లో కనిపిస్తోంది. "విజన్ 2047"లో మహిళలను ప్రధాన శక్తిగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

### కూటమి ప్రభుత్వం - మహిళా అభ్యున్నతికి కట్టుబాటు

గత కొన్నేళ్లలో మహిళలు ఎదుర్కొన్న ఆర్థిక ఒత్తిడి, భద్రతా సమస్యలు,ఉపాధి అవకాశాల లోపం వంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఆశాకిరణంగా నిలుస్తోంది. మహిళల అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నాయి. "స్త్రీ శక్తి" థీమ్ మహానాడు ద్వారా ప్రభుత్వం ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో మహిళలే ప్రధాన శక్తి.

స్త్రీ ఒక కుటుంబాన్ని నిర్మిస్తుంది. అదే స్త్రీ శక్తివంతమైతే సమాజం మారుతుంది. సమాజం మారితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ సత్యాన్ని నమ్మిన నాయకుడు చంద్రబాబు నాయుడు. ఈసారి మహానాడు కేవలం రాజకీయ సమావేశం కాదు.. మహిళల ఆత్మగౌరవానికి అంకితమైన ఉద్యమం. "స్త్రీ శక్తి" అనే భావనను కార్యరూపంలోకి తీసుకువస్తూ, మహిళలను అభివృద్ధి భాగస్వాములుగా నిలబెట్టే ప్రయత్నం.

చంద్రబాబు విజన్ స్పష్టంగా చెబుతోంది. "మహిళ బలపడితే కుటుంబం బలపడుతుంది... కుటుంబం బలపడితే ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు వైపు దూసుకెళ్తుంది."

- శాంతి జలసూత్రం,
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# జగన్‌కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చు

(4వ పేజీ తరువాయి)

పదవి ఉన్నా, లేకపోయినా పనిచేస్తా, పదవితో నా బాధ్యత పెరిగింది. ఎఎంసిఎ ప్రాజెక్టు తెచ్చాక కొద్దిగంటలకే మరో పది ప్రాజెక్టుల టార్గెట్ ఇచ్చారు. కడపలో లేడీ సింగం మాధవీరెడ్డి గారు. తొమ్మిది నెలల ముందు వచ్చి ప్రతిగడప తొక్కారు, ప్రజల మనసు గెలిచారు. గెలిచాక ఫైళ్లు తీసుకొని సిఎం, సెక్రటేరియట్ చుట్టూ తిరిగి పనులు చేయించుకుంటున్నారు. ఆమె పట్టుదలతో ఇప్పటికే 750 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టాం. త్వరలో అనేక కార్యక్రమాలు ప్రారంభిస్తా"మని వెల్లడించారు.

### గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండండి

నాయకులు, కేడర్ గ్రూపులకు దూరంగా ఉండండి. పార్టీ శాశ్వతం, దయచేసి గ్రూపురాజకీయాలు ప్రోత్సహించవద్దు. కడపలో అహర్నిశలు కష్టపడే ఎమ్మెల్యే ఉన్నారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే, పార్టీ జోనల్ కోఆర్డినేటర్, ఇన్ చార్జి మంత్రి ఉన్నారు. కలసికట్టుగా సమస్యలు పరిష్కరించుకుందాం. అధికారం వచ్చింది కదా అని అహంకారం చూపొద్దు, ప్రజలు ప్రతి కదలికను గమనిస్తున్నారు. కలసికట్టుగా పనిచేద్దాం, 2029లో ఎన్ డిఎ ను గెలిపించే బాధ్యత మనందరం తీసుకుందాం. ఎమ్మెల్యే మాధవీరెడ్డి కోరినట్లు అర్బన్ పాఠశాలలకు ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కల్పిస్తాం. పదోతరగతి ఫలితాలపై ఏపీ చరిత్రలో తొలిసారిగా యాడ్ ఇచ్చాం. వచ్చే ఏడాది 90శాతం ఉత్తీర్ణత సాధించాలని నిన్న డిఇఓల సమావేశంలో చెప్పా. మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది, ఫలితాలు తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలది. కడపలో చెరువుల ఆధునీకరణకు నిధులు కేటాయించే బాధ్యత తాను తీసుకుంటానని యువనేత లోకేష్ హామీ ఇచ్చారు.

### గత పాలకులు కడపను పాడుబెట్టారు

కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మాట్లాడుతూ... గత 20ఏళ్లుగా ఇక్కడ టీడీపీ ఎమ్మెల్యే గెలవలేదు. దాంతో కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. ఆ పరిస్థితుల్లో కేడర్ లో శ్రీనివాసరెడ్డి ధైర్యం నింపారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ అవిశ్రాంత కృషితో గత ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ 135స్థానాల్లో విజయఢంకా మోగించిందని చెప్పారు. యువగళం ద్వారా కార్యకర్తల్లో స్ఫూర్తినింపిన యువనేత లోకేష్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కడప నియోజకవర్గంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ నామినేటెడ్ పదవులు కేటాయించినట్టు చెప్పారు. పార్టీలో కష్టపడి పనిచేసిన మరి కొందరు నాయకులకు కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామన్నారు. కడపలో పసుపు జెండా ఎగురవేసి యువనేత లోకేష్‌కు కానుకగా ఇస్తామని మాధవీరెడ్డి ప్రకటించారు. కడప నియోజక వర్గానికి బ్రహ్మంసాగర్‌నుంచి గ్రావిటీపై తాగునీరు అందించే ప్రాజెక్టుకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకులు కడప అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధోగతి పాల్జేశారని చెప్పారు. కడప నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్కూళ్లకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా మంత్రి లోకేష్ కు విజ్ఞప్తిచేశారు. కడప కార్పొరేషన్ పరిధిలో కాలుష్య కాసారాలుగా మారిన 4చెరువులను సుందరీకరణచేసి, వాకింగ్ ట్రాక్ ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మాధవీరెడ్డి కోరారు.







# భూమికి భద్రత..
# రైతుకు హక్కు!

- వేగంగా 22ఎ నిషేధిత జాబితా భూములకు విముక్తి
- ఇప్పటికే 1.6 లక్షల ఎకరాలపై రైతులకు శాశ్వత హక్కులు
- మరో 1.9 లక్షల ఎకరాల చుక్కల భూములకు త్వరలో మోక్షం
- లక్షల ఇంటి స్థలాలు, ఇళ్ల పట్టాలపై నిషేధం ఎత్తివేత
- పట్టణ ప్రాంతాల్లో 10 వేల పేదల గృహా నిర్మాణాల క్రమబద్ధీకరణ
- త్వరలో మరో 25 వేల గృహాలకు మోక్షం
- పేదలకు అనుకూలంగా ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం
- భూహక్కుల రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం
- రెండేళ్లలో రైతులకు భరోసా... పేదలకు ప్రాధాన్యం



కృష్ణా జిల్లా కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ (ఫైల్ ఫొటో)

అమరావతి (చైతన్య రథం): గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో భూ బకాసురులు.. రైతులు, భూ యజమానులు, పేదల భూములను అడ్డగోలుగా దోచుకున్నారు. ఇందుకోసం రెవెన్యూ వ్యవస్థను పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారు. రీ సర్వే పేరుతో రైతులకు లేనిపోని సమస్యలు సృష్టించడంతో పాటు ఉన్న పొలం కంటే తక్కువ విస్తీర్ణం పట్టాదారు పుస్తకాల్లో చూపించింది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. లెక్కలేనన్ని సమస్యలు రెవెన్యూ శాఖలో సృష్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చాలా శ్రమించాల్సి వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా భూములకు సంబంధించిన ఫిర్యాదులే 90 శాతం వస్తున్నాయంటే గత ప్రభుత్వం ఏ స్థాయిలో సమస్యలు సృష్టించిందో అవగాహన చేసుకోవచ్చు. రెవెన్యూ సమస్యల్లేని రాష్ట్రంగా ఏపీ ఉండాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ మార్గదర్శకంలో ఈ రెండేళ్లలో ఎన్నో సంస్కరణలను రెవెన్యూ శాఖలో తీసుకొచ్చారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ లాంటి నల్ల చట్టాన్ని, ఇబ్బందికరంగా ఉన్న నాలా చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి కీలక నిర్ణయం తీసుకుంది. అంతే కాదు భూ ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిటెడ్ యాక్ట్‌ను తీసుకొచ్చారు. రైతులకు ఊరట కలిగించేందుకు ఆర్ఓఆర్ యాక్ట్‌ను సవరించారు. రీ సర్వేపై గ్రామసభలు, అన్ని రకాల భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు నిర్వహించి అక్కడికక్కడే రైతుల సమస్యలను పరిష్కరించారు.

రీ సర్వే 2.0లో రైతులను భాగస్వాములను చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో వివాదాలకు తావులేని భూ రికార్డులను రూపొందిస్తున్నారు. రెవెన్యూ వ్యవస్థలో బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఉపయోగిస్తూ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపల్ శాఖలను అనుసంధిస్తూ భూములకు డిజిటల్ భద్రతను ప్రభుత్వం కల్పిస్తోంది.

రైతులే నేరుగా ఆన్‌లైన్లో తమ భూములకు సంబంధించి 1బి, అడంగల్‌కు సొంతంగా డిజిటల్ లాక్ చేసుకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. దీంతో రైతుల అనుమతి లేకుండా ఏ అధికారి కూడా ఆ భూమిని మ్యుటేషన్ గానీ, రిజిస్ట్రేషన్ గానీ చేయడానికి వీలులేదు. అలాగే 15 రకాల భద్రతా అంశాలతో రాజముద్రతో పకడ్బందీగా రూపొందించిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను కూడా రైతులకు ప్రభుత్వం అందిస్తోంది.

## 22ఎ నిషేధిత భూములకు విముక్తి

రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటూ, భూ యజమాన్య హక్కులు కలిగి ఉండి కూడా గత ప్రభుత్వ నిర్వాకంతో భూములు 22ఎ నిషేధిత జాబితాలో ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. వైసీపీ ప్రభుత్వం రీ సర్వే పేరుతో భూములు కొట్టేయాలనే దుర్బుద్ధితో అనేక వందల ఎకరాలను 22ఎ జాబితాలో చేర్చింది. రైతుల ఇబ్బందులను గమనించిన కూటమి ప్రభుత్వం ఐదు రకాల భూములైనటువంటి... నిషేధిత జాబితాలో ఉన్న పట్టా భూములు, మాజీ సైనికాధికారుల భూములు, స్వాతంత్ర్య సమర యోధుల భూములు, రాజకీయ బాధితుల భూములు, 1954కు అసైన్ చేసిన భూములు, ఒకే సర్వే నంబర్ కారణంగా 22ఎ జాబితాలోకి వెళ్లిన భూములకు విముక్తి కలిగించింది. అంతేకాదు 22ఎ జాబితా నుంచి తొలగింపు ప్రక్రియను కూడా చాలా సులభతరం చేసింది. 9 రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రం ఉన్నా ఈ భూములకు 22ఎ నుండి విముక్తి లభిస్తుంది. దీంతోపాటు ఏళ్లపాటు సమస్యాత్మకంగా ఉన్న గ్రామ సర్వీసు ఈనాం భూములకు కూడా మోక్షం కల్పించారు.

1.3 లక్షల గ్రామ సర్వీసు ఇనాం భూములకు పూర్తి హక్కులు కల్పించారు. ఆ తర్వాత కొద్ది రోజులకే 33 వేల ఎకరాల షరతులగల పట్టా భూములను కూడా 22ఎ జాబితా నుండి తొలగించారు. ఈ భూములను రైతులు నిరభ్యంతరంగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవచ్చు. అవసరాలకు విక్రయించుకోవచ్చు. అదేవిధంగా చుక్కల భూముల జాబితాలో ఉండి 22ఎలో ఉన్న మరో లక్షా 90 వేల ఎకరాల భూములకు మరికొన్ని రోజుల్లో విముక్తి కలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వబోతోంది. ఇప్పటికే ఈ భూములపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. రైతులు, భూ యజమానుల హక్కుల పరిరక్షణ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రానున్న కాలంలో ఈ అడుగులు మరింత వేగంగా పడబోతున్నాయి.

## పేదలకు పెద్ద ఊరట...
## లక్షల ఇళ్ల స్థలాలపై పూర్తి హక్కులు

ఎన్టీఆర్ ప్రభుత్వ కాలం నుంచి పేద ప్రజలకు అసైన్డ్ చేసిన ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించి వారికి పూర్తి హక్కులు కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 10ఏళ్ల కాలం ముగిసిన అసైన్డ్ ఇళ్ల స్థలాలన్నింటికీ రిజిస్ట్రేషన్ చేసి పూర్తి హక్కులు కల్పించాలని, అసైన్డ్ పట్టా, ఇంటి పన్ను రసీదు తప్ప మరేమీ కోరకుండా రిజిస్ట్రేషన్ చేయాలని రిజిస్ట్రార్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ స్థలాలు 22ఎలో ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములకు సంబంధించి ఇళ్ల పట్టాలు, ఇళ్లు రెగ్యులరైజేషన్ చేసుకున్న వారికి రెండేళ్లలోనే పూర్తి హక్కులు కల్పించింది. దీంతో పట్టణ పేదలకు పెద్ద ఎత్తున ఉపశమనం లభించింది. అలాగే పేదలకు ఇళ్ల పథకం కింద అసైన్డ్ స్థలాలు పొందిన పేదలందరికీ కూడా పట్టా పొందిన రెండేళ్లకే పూర్తి హక్కులు కల్పించాలని ఆలోచిస్తోంది. దీనిపై త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం వెలువడనుంది. ఇక పట్టణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లునిర్మించుకున్న 10వేల కుటుంబాల గృహాలను రెగ్యులరైజ్ చేసింది. మరో 25 వేల గృహాలను త్వరలో క్రమబద్ధీకరించనున్నారు. గ్రామకంఠాల్లో తరతరాలు ఇంటి స్థలాలు కలిగి ఉన్న, ఇళ్లు నిర్మించుకున్న వారికి లింక్ డాక్యుమెంట్లు లేనప్పటికీ... వారికి పూర్తి హక్కులను ప్రభుత్వం కల్పించింది. ఈ నిర్ణయాల ద్వారా లక్షల సంఖ్యలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలపై పూర్తి హక్కులు లభించనున్నాయి. ఈ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వంగా వ్యవహరించింది.

## ఏళ్ల తరబడి పెండింగ్ సమస్యలకు పరిష్కారం

ఒకవైపు రెవెన్యూ వ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్కరణలు తీసుకొస్తూనే మరోవైపు ఒక గ్రామానికో, కొందరు రైతులకో పరిమితమై ఏళ్లగా పరిష్కారం కాని భూ సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక చొరవతో పరిష్కరించబడ్డాయి. తిరుపతి జిల్లాలోని శెట్టిపల్లి గ్రామంలో రెండు వేల కోట్ల రూపాయల విలువ చేసే 380 ఎకరాల భూమిని 2,111 మంది లబ్ధిదారులకు అన్ని అడ్డంకులను తొలగించి అప్పగించారు. శ్రీసత్యసాయి జిల్లా నల్లమడ మండలం గోపెపల్లి గ్రామంలో 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 305 ఎకరాలకు పరిష్కారం చూపి రైతుల కళ్లల్లో ప్రభుత్వం ఆనందం నింపింది. ఏలూరు జిల్లాల్లో ఒక్క రోజులోనే 142 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించి భూ యజమానులకు ఊరటనిచ్చారు. సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం గుంజేపల్లి గ్రామంలో 13.59 ఎకరాల్లో ఉన్న ఇళ్ల పట్టాల భూములు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండగా నిషేధిత జాబితా నుండి తొలగించి 226 కుటుంబాలకు ప్రభుత్వం పెద్ద ఉపశమనం కల్పించింది.



మంగళగిరి నియోజకవర్గంలో పేదల ఇళ్లను క్రమబద్ధీకరించి పట్టాలు అందజేసిన విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ (ఫైల్ ఫొటో)



### కడప గడపన లోకేష్‌కు

# ఘనస్వాగతం

రెండు రోజుల పర్యటనలో భాగంగా కడప పర్యటనకు వచ్చిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు విమానాశ్రయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. వారిని ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగారు. శుక్రవారం జరిగే మెగా సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో లోకేష్ పాల్గొననున్నారు.















## అభివృద్ధి అంటే చంద్రబాబు..

# విధ్వంసం అంటే జగన్!!

- ప్రజల కష్టాలకు కారణం జగన్ ఆర్థిక విధ్వంసం
- జగన్‌ది విలువల రాజకీయాలు కాదు.. విష రాజకీయాలు
- జగన్ పాలనలోనే రాష్ట్రం అరాచకాలకు అడ్డాగా మారింది
- ప్రజలను మభ్యపెట్టేందుకు జగన్ కొత్త స్క్రిప్ట్
- ఫ్యాక్షన్ రాజకీయాల వారసత్వం జగన్ కుటుంబానిదే
- అమరావతిని నాశనం చేసిన జగన్‌కు రాజధానిపై మాట్లాడే హక్కు లేదు
- గత ఐదేళ్ల విధ్వంస పాలనను ప్రజలు నేటికీ మర్చిపోలేదు
- చంద్రబాబు విజన్‌ను చూసి జగన్ భయపడుతున్నాడు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజం

అమరావతి (చైతన్య రథం): గత ఐదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల అగాధంలోకి నెట్టి, అమరావతిని నిర్వీర్యం చేసి, పరిశ్రమలను పారదోలిన ఎమ్మెల్యే జగన్ మోహన్‌రెడ్డి ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం ప్రజలను మోసం చేసే మరో రాజకీయ నాటకమని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి అంటే చంద్రబాబు.. విధ్వంసం అంటే జగన్ అని అందరికి తెలుసన్నారు. అమరావతిని నాశనం చేసి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టింది జగనేనని, రైతులను రోడ్డున పడేసి పెట్టుబడిదారులను తరిమేసిన వ్యక్తికి రాజధాని గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఇప్పుడు మావిగన్ అంటూ మరో కొత్త డ్రామా మొదలుపెట్టి ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం అంటే విజన్, దీర్ఘకాల ప్రణాళిక, మౌలిక సదుపాయాలు అవసరమని, కానీ జగన్ పాలనలో రాష్ట్రానికి అభివృద్ధి, పరిశ్రమలు, ఉద్యోగాలు ఏవీ రాలేదన్నారు. రుషికొండలో ప్యాలెస్‌లు కట్టుకుని వేల కోట్ల ప్రజాధనాన్ని విలాసాలకు ఖర్చు పెట్టిన జగన్ ఇప్పుడు అమరావతి నిర్మాణాలపై అవినీతి ఆరోపణలు చేయడం దొంగే ధర్మోపదేశం చేసినట్టుందని ఎద్దేవా చేశారు. తాత్కాలిక భవనాలను చూపిస్తూ శాశ్వత రాజధాని నిర్మాణాన్ని అవహేళన చేయడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. గ్లాస్ ఫిట్టింగులు, డిజైన్లు, టెండర్లు అంటూ తప్పుడు లెక్కలు చదివి ప్రజలను భయపెట్టాలని ప్రయత్నిస్తున్నారని, కానీ జగన్ హయాంలో జరిగిన అవినీతి, దోపిడీ, అప్పుల విధ్వంసం ప్రజలు మర్చిపోలేదన్నారు.

జగన్ తన కుటుంబ విషాదాలను కూడా రాజకీయ లాభం కోసం వాడుకోవడం దారుణమన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిజాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతోనే జగన్ అసహనంతో మాట్లాడుతున్నారని, దస్తగిరి అప్రూవర్‌గా కోర్టులో సాక్ష్యం చెబుతుండటం వల్లే జగన్‌కు భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు. గుండెపోటు కథలు అల్లింది ఎవరు? సాక్ష్యాలను మాయం చేయడానికి ప్రయత్నించింది ఎవరు? సీబీఐ దర్యాప్తును అడ్డుకోవాలని చూసింది ఎవరు? అన్న విషయాలు రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. అసలు హత్య కేసు



నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే చంద్రబాబు నాయుడు , నందమూరి బాలకృష్ణ , తెలుగుదేశం పార్టీపై అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ ఎవరిది? అని జగన్ అడుగుతున్నారని, రాష్ట్రంలో చిన్న పిల్లాడిని అడిగినా ఫ్యాక్షన్ రాజకీయాలు, హత్యా సంస్కృతి, రక్త చరిత్ర ఎవరిదో చెబుతాడన్నారు. సొంత చిన్నాన్న హత్య కేసులోనే దేశం మొత్తం ప్రశ్నలు అడుగుతుంటే వాటికి సమాధానం చెప్పకుండా శవ రాజకీయాలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. తన తాత రాజారెడ్డి మరణాన్ని, తన కుటుంబ విషాదాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం జగన్‌కే సాధ్యమయ్యిందన్నారు. హెలికాప్టర్ ప్రమాదాన్ని కూడా చంద్రబాబుతో ముడిపెట్టే స్థాయికి జగన్ దిగజారిపోయారని విమర్శించారు.

రాష్ట్రంలో జంగిల్ రాజ్ ఉందని జగన్ మాట్లాడటం విడ్డూరమన్నారు. జగన్ పాలనలోనే సోషల్ మీడియా పోస్టులకు కేసులు పెట్టారని, ప్రతిపక్ష నేతలపై దాడులు జరిగాయని, పోలీసులను రాజకీయ కక్షసాధింపులకు ఉపయోగించారని గుర్తు చేశారు. ఇప్పుడు చట్టం తన పని తాను చేసుకుంటుంటే తప్పుడు కేసులంటూ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కడపలో జరిగిన హత్య కేసులో కూడా నిజాలు బయటకు వస్తుండటంతో మీడియాపై, పోలీసులపై బురదజల్లుతున్నారని విమర్శించారు. జాతర గొడవను కూడా రాజకీయ రంగు పులిమి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో వివేకా హత్య కేసులో ఎలా కథలు మార్చారో, ఇప్పుడు కూడా అదే స్క్రిప్ట్‌తో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

పెట్రోల్, డీజిల్ ధరలు, రైతులు, మహిళలు, నిరుద్యోగులు అంటూ జగన్ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని, కానీ ఆయన పాలనలో ఉద్యోగాలు రాలేదని, పరిశ్రమలు పారిపోయాయని, రోడ్లు గుంతలమయమయ్యాయని, రైతులు నష్టపోయారని, మద్యం,ఇసుక,భూముల మాఫియాలు రెచ్చిపోయాయని అన్నారు. ప్రజలపై వేల కోట్ల అప్పులు మోపి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన వ్యక్తి ఇప్పుడు సంక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. మహిళలకు, రైతులకు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఐదేళ్లు ప్రచార పాలన మాత్రమే చేశారని విమర్శించారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలపై దృష్టి పెడుతుంటే జగన్ మాత్రం అబద్ధాలు, విష ప్రచారం, కుట్ర రాజకీయాలతో కాలం గడుపుతున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు జగన్ అహంకారానికి గట్టి తీర్పు ఇచ్చారని, ఆ తీర్పు ఇప్పటికీ జగన్‌కు అర్థం కాలేదన్నారు. అందుకే ప్రతిరోజూ ప్రెస్‌మీట్లు పెట్టి అసహనం, అబద్ధాలు, ఆరోపణలతో కాలం గడుపుతున్నారని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి, శాశ్వత రాజధాని కావాలే గానీ జగన్‌లాంటి అరాచక, ప్రతీకార, విధ్వంస రాజకీయాలు అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.





# గుంటూరు ప్రభుత్వ విద్యార్థులతో ఉపరాష్ట్రపతి










- విద్యే అత్యంత శక్తివంతమైన సాధనం
- విజయాలు చూసి పొంగిపోరాదని నిర్దేశం
- 'నారీ శక్తి'పై ప్రశంసల వర్షం

ఢిల్లీ (చైతన్యరథం): భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను గుంటూరు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కలిశారు. విద్యా పర్యటనలో భాగంగా 41 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బృందం ఢిల్లీ వచ్చారు. విద్యార్థుల బృందంలో 27 మంది విద్యా ర్థినులు ఉండటంపై ఉపరాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి నుల సంఖ్య పెరగడం దేశంలో పెరుగుతున్న 'నారీ శక్తి'కి నిదర్శ నమని ఉపరాష్ట్రపతి వ్యాఖ్యానించారు. తరగతి గదుల దాటి విద్యా ర్థులు నేర్చుకోవడానికి, వారి ఆలోచనలు విస్తృతం కావడానికి ఇలాంటి పర్యటనలు దోహదపడతాయని పేర్కొన్నారు. కష్టాలు మనుషులను మరింత బలంగా, ఆత్మవిశ్వాసంతో మార్చుతాయని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను చూసి విద్యార్థులు అధైర్య పడకూడదని.. విద్యే మిమ్మల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని చెప్పుకొచ్చారు. దేశంలోని ఎందరో గొప్ప శాస్త్రవేత్తలు, నాయకులు ప్రభుత్వ పాఠశాలల నుంచే వచ్చారని ప్రస్తావించారు. తాను కూడా తమిళ మీడియంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నా నని తెలిపారు. జీవితాలను మార్చడానికి, కుటుంబాలను ఉన్నతీ కరించడానికి విద్యే అత్యంత శక్తివంతమైన సాధనమని ఉద్ఘాటిం చారు. ప్రభుత్వ పాఠశాలలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని.. వాటి బలోపేతంపై ఎంపీలు, ఎమ్మెల్యేలు దృష్టి పెట్టాలని సూచిం చారు. డ్రగ్స్, ఇతర హానికరమైన వ్యసనాలకు.. సోషల్ మీడియా అతిగా వాడటానికి విద్యార్థులు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. క్రీడలు, పుస్తక పఠనం, సృజనాత్మకతపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. విద్యార్థుల విజయం కోసం మూడు సూత్రాలను సూచించారు. నిబద్ధతతో కష్టపడాలి. విజయం సాధించినప్పుడు వినయంగా ఉండాలి. జ్ఞానాన్ని సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి పాల్గొన్నారు.

# 28న బక్రీద్ సాధారణ సెలవు దినం



అమరావతి (చైతన్యరథం): బక్రీద్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28న గురువారం సాధారణ సెలవు దినంగా ప్రకటిం చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ జీవో 1006 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. బక్రీద్ పర్వదిన్నాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం గతంలో ఈనెల 27న బుధవారం సెలవు దినంగా ప్రకటించడం జరిగింది. అయితే నెలవంక ఆధా రంగా ముస్లిం సమాజం బక్రీద్ వేడుకను ఈనెల 27కు బదులుగా 28 గురువారం నిర్వహించుకోనున్నారని విజయవాడ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్య నిర్వహణాధికారి ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బక్రీద్ సాధారణ సెలవును ఈనెల 27కు బదులు 28వ తేదీ గురువారానికి మార్పు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సీఎస్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. అందువల్ల 27న బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాల యాలన్నీ యదావిధిగా పనిచేస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# కార్మికుల స్మార్ట్‌వర్క్‌కు నైపుణ్యాభివృద్ధి అవసరం

- నిర్మాణ రంగ అభివృద్ధికి వర్క్‌షాప్ కీలకపాత్ర
- శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్ర నిర్మాణ రంగ అభివృద్ధికి నైపుణ్యంతో కూడిన కార్మిక శక్తిని తయారు చేయడంలో "అధు నాతన నిర్మాణ కార్యకలాపాలు, నిర్మాణ సాంకేతికతలపై జాతీయ వర్క్‌షాప్" కీలక పాత్ర పోషిస్తుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్ నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. అమరావతి నిర్మాణం, రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల విస్తరణ, రహ దారులు, గృహ నిర్మాణ కార్యక్రమాల నేపథ్యంలో నైపుణ్యం కలిగి న కార్మికుల అవసరం మరింత పెరిగిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో పరిశ్రమలను ప్రోత్సహించకుండా మూసివేసే విధానా లు అమలయ్యాయని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల బోర్డుకు వచ్చిన రూ.2574 కోట్ల సెస్ నిధుల్లో స్కిల్ డెవలప్ మెంట్ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శిం చారు. సీఎం చంద్రబాబు, లోకేష్ కృషితో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. కార్మికులు కేవలం హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలంటే నైపుణ్యాభివృద్ధి అవసర మని స్పష్టం చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగంపై కార్మికులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు అమలు చేస్తోందన్నారు. న్యాక్ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ కార్మికులకు ఆధునిక నిర్మాణ సాంకేతికతలు, భద్రతా ప్రమాణాలు, ప్రాక్టికల్ శిక్షణపై కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను 2026-27 ఆర్థిక సంవత్సరంలో మరింత విస్తరించనున్నట్లు వెల్లడిం చారు. "స్కిల్ ఇండియా మిషన్" లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్మిక శాఖ సేవలను డిజిటలైజేషన్ దిశగా తీసుకెళుతూ కార్మికుల నమోదు, సంక్షేమ పథకాల అమలు, ఆన్‌లైన్ సేవలు, డేటా మేనేజ్‌మెంట్‌లో సాంకేతికతను వినియో గిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కార్య దర్శి కోన శశిధర్, భవన నిర్మాణ ఇతర నిర్మాణ సంక్షేమ మండలి చైర్మన్ వలవల బాబ్జి, లేబర్, ఫ్యాక్టరీస్, బాయిలర్స్ కార్యదర్శి ఎం.వి.శేషగిరిబాబు, కార్మిక శాఖ కమిషనర్ గంధం చంద్రుడు, గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ గణేష్, అధికారులు పాల్గొన్నారు.




# ఏపీ ఫిల్మ్, టెలివిజన్ డెవలప్‌మెంట్ చైర్మన్, సభ్యుల నియామకం

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నియమించింది. చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మరో 14 మందిని సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు గురువారం ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీ చైర్మన్‌గా పి. భరత్ భూషణ్‌ని నియమించింది. వైస్ చైర్మన్‌గా చిక్కాల మెహర్ రమేశ్ కుమార్ నియమించింది. డైరెక్టర్లుగా 14 మందిని ఎంపిక చేశారు. కమిటీలో సినీరంగానికి చెందిన పలువురికి చోటు దక్కింది. సుమన్ తల్వార్, ఎస్.శివాజీ, చదలవాడ శ్రీనివాసరావు, బుర్రా సాయిమాధవ్, వై.ఝాన్సీ, కూచిభొట్ల సుబ్రహ్మణ్య వివేకా నంద (వివేక్ కూచిభొట్ల), వి.సముద్ర, కె.ఉమామహేశ్వరరావు, మీర్.ఎస్, కందిమళ్ల సాంబశివరావు, ఏ.సత్యనారాయణ, ఎస్. వెంకటకృష్ణారెడ్డి, జి.రాజ్ వెంకటేశ్వరయాదవ్, డి.సత్యనారా యణ డైరెక్టర్లుగా ఎంపికయ్యారు.

# జగన్‌రెడ్డీ..ఐదేళ్ల అరాచకంపై చర్చకు సిద్ధమా?

- ప్రజలను పీక్కు తినడం తప్ప ఏమి చేశారు
- పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడేలా చేశారు
- నేడు పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారు
- విజనరీకి, విధ్వంసానికి తేడాను ప్రజలు గుర్తించారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కౌంటర్



కర్నూలు(చైతన్యరథం): చంద్రబాబు విజన్ ద్వారా రాష్ట్రా న్ని అభివృద్ధి పథంలో నడిపిస్తే.. జగన్‌రెడ్డి తన విధ్వంసపు విధా నాలతో రాష్ట్ర ప్రతిష్టను భ్రష్టు పట్టించాడని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. కర్నూలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో నిర్వ హించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై నాయకులతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే నిజాయితీ, నిబద్ధత. 44 సంవత్సరాలుగా ప్రజల కోసం రాష్ట్రం కోసం తెలు గుదేశం పార్టీ చేసిన కృషి చారిత్రాత్మకం. జగన్‌రెడ్డి అధ్వాన్న పాల న కారణంగా రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. అయినప్పటికీ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకువెళు తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం. దేశానికి వచ్చిన పెట్టుబ డుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకి రావడం రాష్ట్రంలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలకు నిదర్శనమని స్పష్టం చేశారు.

**రోజుకో కుట్ర తెరపైకి తెస్తున్నారు**

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం ఇష్టం లేక జగన్ రెడ్డికి కడుపు మండిపోతోంది. అందుకే రోజుకో కుట్రతో ప్రభు త్వాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎంతటి విధ్వంస కర పరిస్థితులు ఉన్నాయో లులూ సంస్థ చైర్మన్ యూసుఫ్ అలీ బట్టబ యలు చేశాడు. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దని వేడుకున్నాడంటే ఏ స్థాయిలో వేధించారో అర్థం చేసుకోవాలి. ఐదేళ్ల ప్రజల ముందుకురాని జగన్‌రెడ్డి ఇప్పుడు సొంత మీడియాను ముందు పెట్టుకుని గంటలు గంటలు పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడు. గత ఐదేళ్లు ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా వీల్లేకుండా చేసిన దుర్మార్గ పాలన జగన్ రెడ్డిది. మొన్నటివరకు అమరావతిపై విషం చిమ్మాడు. ఎప్పుడో పూర్తి కావలసిన ప ోలవరం ప్రాజెక్టును దెబ్బతీశాడు. రాయలసీమ ప్రాజెక్టుల్ని, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకున్నాడు.జగన్ రెడ్డి అరాచకం ఇక చాలు అని ప్రజలు నిర్ణయించుకుని కూటమిని భారీ మెజార్టీతో గెలిపించారు. ఆ కక్షతో రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి పథకాన్ని అడ్డుకుంటున్నాడు. చంద్రబాబుని అవమానించాలని ప్రయత్నించినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధే తక్షణ కర్తవ్యంగా పని చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి ప్రఖ్యాత కంపెనీలు తీసుకొచ్చారు. రాయలసీమకు డ్రోన్స్ సిటీ, రిలయన్స్, అనంతలో డిఫెన్స్ పరిశ్రమలు తీసుకొచ్చారు. చంద్ర బాబు కృషికి.. రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఇస్తే.. జగన్‌రెడ్డి విధ్వంసానికి.. డిస్ట్రక్టర్ ఆఫ్ డి సెంచరీ అనే అవార్డు ఇవ్వాలని మండిపడ్డారు.

**కల్తీ మద్యంతో అడ్డంగా దొరికిపోయాడు**

కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు కల్తీ మద్యం తయారు చేయించిన జగన్‌రెడ్డి.. సిట్ విచారణలో అడ్డంగా దొరికిపో యాడు. మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్‌తో కల్తీ మద్యం తయారు చేయించినట్లు సిట్ నిర్ధారించడం అందుకు నిదర్శనం. ఈ రోజు హత్యల గురించి మాట్లాడుతున్న జగన్ రెడ్డి.. గత ఐదు సంవత్సరాలు జరిగిన అరాచకం గురించి చర్చకు సిద్ధమా? డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేశారు. డా.సుధాకర్‌ను పిచ్చోడిని చేసి రోడ్డుపై చంపేశారు. తోట చంద్ర య్య, అమర్నాథ్ గౌడ్, నందం సుబ్బయ్య లాంటి వారి హత్యలకు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. చేయాల్సిన దుర్మార్గాలన్నీ చేసి కూటమి ప్రభుత్వంపై నిందలేయాలనుకోవడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా.. ప్రజలు మళ్లీ ఆదరించడం కల్లే అని తెలుసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. కార్యక్ర మంలో ఎమ్మెల్యేలు జయనాగేశ్వరరెడ్డి, గౌరు చరితరెడ్డి, జయ సూర్య, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, కర్నూలు జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో షైనింగ్ స్టార్స్ అభినందన కార్యక్రమం

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు - పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత**



నక్కపల్లి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో షైనింగ్ స్టార్స్ అభినం దన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థు లను సన్మానించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. మొత్తం 103 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున సొంత నిధుల నుంచి నగదు బహుమతులు అందజేశారు. నగదు బహుమతితో పాటు సాలువా, మెమొంటో, ప్రశంసాపత్రాలను అందించి సత్కరించారు. అనకాపల్లి జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులను కూడా ఘనంగా సన్మానించి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని మంత్రి అందజేశారు. విద్యార్థులకు మంచి ఫలితాలు తీసుకురావడంలో కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా మంత్రి అనిత, కలెక్టర్ విజయ కృష్ణన్ కలిసి సత్కరించారు. గత సంవత్సరం కూడా పాయకరావుపేట నియోజకవర్గంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సొంత నిధులతో ప్రోత్సాహకాలు అందించి సన్మానించినట్లు ఉపాధ్యాయులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా రంగంలో విప్ల వాత్మక మార్పులు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలని, ప్రతి విద్యార్థికి ఒక స్పష్టమైన లక్ష్యం అవసరమని తెలిపారు. యువత కూడా రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.

## బీసీ గురుకుల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు

- క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పవర్ లిఫ్టింగ్ విజేతలకు అభినందన



అమరావతి(చైతన్యరథం): విద్యతో పాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని, దీన్ని దృష్టిలో పెట్టుకునే బీసీ గురుకులాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ సూట్, షూస్ అందజేయనున్నట్లు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడంతో పాటు వాట ిలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురు క్రీడాకారులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి అభినందించారు. గత నెల 26 నుంచి 28 వరకూ రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో గుంటూరుకు చెందిన టి.నాగజ్యోతి 76 కిలోల విభాగంగా జూనియర్ స్థాయిలో పోటీ పడింది. బాలిక 355 కిలోలు ఎత్తి జాతీయస్థాయి రికార్డు సాధించి బంగారు పతకం గెలిచుకుంది. అదే జూనియర్ స్థాయి విభా గంలో పోటీపడిన కె.సత్యారామ్ రాజ్ 53 కిలోల విభాగంలో 110 కిలోలు ఎత్తి జాతీయస్థాయి రికార్డు సాధించి బంగారు పతకం గెలుచుకున్నాడు. సబ్ జూనియర్ స్థాయి విభాగంగా పోటీపడిన వినోద్‌కుమార్ 110 కిలోలు ఎత్తి జాతీయస్థాయి రికార్డు సాధించి బంగారు పతకం సాధించాడు. ఈ ముగ్గురు క్రీడాకారులతో పాటు వారికి కోచింగ్ అందజేసిన ఎండీ కమ్రుద్దీన్‌ను మంత్రి అభినందిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ గురుకులాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ సూట్‌లతో పాటు షూస్ కూడా అందజేయనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపా రు. అంతకుముందు బంగారు పతకాలు సాధించిన ముగ్గురు క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు వురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు

- శాఖలో 625 ఏఈ పోస్టుల భర్తీకి చర్యలు
- త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఐటీవరంలో రూ.3.80 కోట్లతో సబ్‌స్టేషన్ ప్రారంభం



యర్రగొండపాలెం (చైతన్యరథం): రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి గురు వారం పర్యటించారు. ముందుగా పుల్లల చెరువు మండలం, ఐటీవరంలో రూ.3.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. సబ్‌స్టేషన్ నిర్మాణంతో లో ఓల్టేజ్ సమస్యలు తొలగి రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందు తుందని తెలిపారు. రాష్ట్రంలో త్వరలోనే విద్యుత్ శాఖలో 625 ఏఈ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా నియోజకవర్గంలో రూ.123.7 కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 200 సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టామని, అక్టోబర్ నాటికి 220 కేవీ సబ్‌స్టేషన్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. అభివృద్ధి వేగవంతం కావాలంటే ఉద్యోగుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పం చేందుకు రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కడపలో 600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను శుక్రవారం మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారని చెప్పారు. దీనితో ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలు అన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. జగన్ హయాంలో అదనంగా ఒక్క మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి కూడా జరగలేద న్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను రూ.500 కోట్లతో వేగ వంతం చేస్తున్నామని, ప్రాజెక్టు పూర్తయ్యాక పరిసర గ్రామాలకు తాగు, సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు.

**సూర్యఘర్ పథకం ప్రారంభం**

చిన్నగుడిపాడు కాలనీలో పీఎం సూర్యఘర్ పథకాన్ని మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.32.20 కోట్లతో 2,661 కుటుంబాలకు సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. అనంతరం దోర్నాలలో సుమారు రూ.కోటి వ్యయం తో నిర్మించే ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం ఇన్చార్జ్ ఎరిక్ష న్‌బాబు, జిల్లా కలెక్టర్ విజయ సునీత పాల్గొన్నారు.

# రక్త చరిత్రకు మారు పేరు వైఎస్ కుటుంబం

- వైసీపీ హయాంలో దళితులపై దమనకాండ
- జగన్‌రెడ్డి అరాచకాలు ప్రజలు మర్చిపోలేదు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

అమరావతి (చైతన్యరథం): రక్త చరిత్రకు మారు పేరు వైఎస్ కుటుంబమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. జగన్ తాత రాజారెడ్డి నుంచి తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి..జగన్ వరకు ఆ కుటుంబ రాజకీయ ప్రస్థానమంతా రక్త చరిత్రతోనే నిండిపోయింది. సొంత బాబాయిని దారుణంగా గొడ్డలితో చంపి జగన్ పెద్ద మనుషిలా మాట్లాడడం సిగ్గుచేటు. గత ఐదేళ్ల దళితులపై దమనకాండ సాగించిన విష యం జగన్ మర్చిపోయారా? డాక్టర్ సుధాకర్ నుంచి డాక్టర్ అచ్చన్న, డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితులను బలి తీసుకున్నారు. వైసీపీ నేతల ఇసుక మాఫియాని ప్రశ్నించిన పాపానికి రాజమండ్రిలో దళిత యువకుడికి శిరముండనం చేశారు. ఇవన్నీ జగన్ మర్చిపోయినా ప్రజలు మర్చిపోలేదు. గత ఐదేళ్ల జగన్ అరాచక, అసమర్థ పాలన వల్లే ప్రజలు వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. నేడు సీఎం చంద్రబాబు పాల నలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్ణ ధామంగా మార్చి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నారు. జగన్ బేలతనంతో ప్రభుత్వంపై విషం చిమ్మడం సరికాదని హితవుపలికారు.



## వంశధార హైలెవల్ వంతెనకు మోక్షం

- సీఎం హామీ ఇచ్చిన నాలుగో రోజే ఉత్తర్వులు
- సవరించిన అంచనాలకు ఆమోదం
- రూ.84 కోట్లతో పనులకు గ్రీన్‌సిగ్నల్
- నరసన్నపేట, శ్రీకాకుళం వాసుల హర్షం



శ్రీకాకుళం (చైతన్యరథం): జిల్లా ప్రజలు, పర్యాటకులు దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న వంశధార హైలెవల్ వంతెన నిర్మాణా నికి ఎట్టకేలకు మోక్షం లభించింది. సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన నాలుగు రోజుల్లోనే వంతెన పనులకు సంబంధించి సవరిం చిన అంచనాలను ఆమోదిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నెల 16న నరసన్నపేట పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈ వంతెన సమస్యను తీసుకువెళ్లారు. 'పోలాకి మండలం వనిత మండలం గ్రామం నుంచి ప్రముఖ పర్యాటక ప్రాంతమైన శాలిహుండాన్ని కలుపుతూ వంశధార నదిపై నిర్మించతలపెట్టిన వంతెన పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని తక్షణమే నిధుల మంజూరు చేయాల'ని ఎమ్మెల్యే కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ప్రభు త్వం నుంచి వంతెన పనుల సవరించిన అంచనాలకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ కావడం విశేషం. వంశధార హైలెవల్ వంతెన నిర్మాణానికి సంబంధించి 2016 జూన్ 4న అప్పటి ప్రభుత్వం జీవో నెం.329 ద్వారా రూ.72 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. సుదీర్ఘ కాలం గడిచిపోవడంతో నిర్మాణ సామగ్రి ధరలు పెరగడం, పాత అంచనాలతో పనులు చేయడం సాధ్యం కాకపోవడంతో కాంట్రాక్టరు పనులను అర్ధాంత రంగా నిలిపివేశారు. ఈ నేపథ్యంలో విజయవాడలోని ఈఎన్సీ (ఆర్అండ్‌బీ) ఈ ఏడాది ఏప్రిల్ 6న ప్రభుత్వానికి సవరించిన వర్కింగ్ ఎస్టిమేట్స్(పని అంచనాలు) పంపారు. జీఎస్టీ, ధరల సవరణ, టీపీ, సీనరేజ్ చార్జీల పెరుగుదల కారణంగా వంతెన నిర్మాణ వ్యయం రూ.72 కోట్ల నుంచి రూ.84 కోట్లకు పెరిగినట్లు ఆ నివేదికలో స్పష్టం చేశారు. ఈ మేరకు రూ.84 కోట్లతో సవరించిన వర్కింగ్ ఎస్టిమేట్‌కు అనుమతిస్తూ రవాణా, రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు జీవో ఆర్టీ నెం.286 జారీ చేశారు. ఆర్థిక శాఖ ఏకాభిప్రాయంతో ఈ నిధులకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు..

### రాజమండ్రి కోర్టులో రెండోరోజు విచారణ

రాజమండ్రి(చైతన్యరథం): దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో రాజమండ్రి ప్రత్యేక కోర్టులో రెండో రోజు విచారణ కొనసాగుతోంది. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు గురువారం కోర్టు కు హాజరయ్యారు. ఈ కేసులో బుధవారం నుంచి సాక్షుల విచారణ జరుగుతోంది. నిన్న డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లి నూకరత్నం కోర్టుకు హాజరయ్యారు. గురువారం సుబ్రహ్మణ్యం తండ్రి, సోదరులను న్యాయమూర్తి విచారించనున్నారు. సాక్షుల విచారణ మే 26 వరకు కొనసాగనుంది. బుధవారం విచారణ తర్వాత స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు డీహైడ్రేషన్‌తో అస్వస్థతకు గురయ్యారు. గురువారం ఆయన ఆసు పత్రి నుంచి డిశ్చార్జ్ అయి కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు ప్రస్తుతం రాజమండ్రి ప్రత్యేక కోర్టులో విచారణ కొనసాగుతోంది. సాక్షుల విచారణ పూర్తి అయిన అనంతరం తదుపరి విచారణ ఎలా ఉండబోతుందనే ఆసక్తి నెలకొంది.

## యూకేతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి అడుగులు

- ఇంధన, రవాణా, మౌలిక సదుపాయాలపై దృష్టి
- గ్లోబల్‌స్థాయిలో పెట్టుబడులే లక్ష్యంగా చర్చలు



అమరావతి (చైతన్యరథం): ఇంధనరంగం, పట్టణ రవాణా, సుస్థిర మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వ్యూహాత్మక భాగస్వా మ్యాన్ని విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)తో ఉన్నతస్థాయి చర్చలు ప్రారంభించింది. గ్లోబల్ పెట్టుబడులు, ఆధునిక సాంకేతికతలను రాష్ట్రానికి ఆకర్షిం చడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, యూకే ప్రతినిధి బృందం మధ్య జరిగిన ఈ సమా వేశంలో యూకే డిపార్ట్‌మెంట్ ఫర్ బిజినెస్ అండ్ పార్టనర్‌షిప్ డైరెక్టర్ చాజ్వాలియా, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషన్ ఒవెన్ పాల్గొ న్నారు. ఈ సమావేశానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షత వహించారు.

సీఆర్డీఏ కమిష నర్, ఏజీఐసీఎల్ఎండీ, ఏపీఏడీసీఎల్సీ ఎండీ, సీఆర్‌డీఏ అదనపు కమిషనర్లు హాజరయ్యారు. ఇంధన ఉత్పత్తి, ప్రసరణ రంగాల్లో సహకారం, గ్రీన్ మొబిలిటీ, సుస్థిర పట్టణ రవాణా వ్యవస్థలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి, క్రీడా మౌలిక సదుపాయాలపై ఇరుపక్షాలు చర్చించాయి.

పట్టణాల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు డిస్ట్రిక్ట్ లెవలింగ్ సిస్టం వంటి ఆధునిక పరిష్కారాలపై కూడా చర్చించారు. పెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు అవసరమై న నిధుల సమీకరణపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. యూకే ప్రతినిధి బృందం ఎక్స్ఛేంజ్ ఫైనాన్స్ సహా పలు ఫండింగ్ విధా నాలను వివరించగా, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్ ద్వారా ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలను ప్రస్తావించారు. సుస్థిర ప్రాజెక్టులపై దృష్టిపెట్టి ప్రైవేట్‌రంగ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్రం కట్టుబడి ఉందని ప్రభుత్వం తెలిపింది. గ్లోబల్ భాగస్వామ్యాలకు అనుకూల వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. పర్యాటకం, నాలెడ్జ్ భాగస్వా మ్యాలపై కూడా ఇరుపక్షాలు ఆసక్తి వ్యక్తం చేశాయి.

సాంకేతిక పరిజ్ఞానం, అనుభవాల మార్పిడి ద్వారా సంస్థాగత సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించాయి. ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ సుస్థిర పట్టణాభివృద్ధి కోసం ఫలితాలపై దృష్టి సారించిన అంతర్జాతీయ భాగస్వామ్యాలను రాష్ట్రం ప్రోత్సహిస్తోం దని తెలిపారు. మౌలిక సదుపాయాల మెరుగుదల, సేవల నాణ్యత పెంపు కోసం ఇటువంటి భాగస్వామ్యాలు కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను కార్యరూపం దాల్చేందు కు త్వరలోనే ఫాలో-అప్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## వరహా నదిపై వేగంగా వారధి పనులు

- వంతెన పిల్లర్లపై పూర్తయిన శ్లాబ్ పనులు
- ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి
- చురుగ్గా సాగుతున్న అప్రోచ్ రోడ్ల పనులు
- రెండు నెలల్లో అందుబాటులోకి తెచ్చేలా చర్యలు



కోటవురట్ల-విశాఖపట్నం(చైతన్యరథం): మండలంలో వరహా నదిపై పందూరు వద్ద నిర్మిస్తున్న వంతెన పనులు శరవేగంగా సాగుతున్నాయి. వర్షాలు మొదలై నదిలో వరద ప్రవాహం పెరిగే నాటికి వంతెన అందుబాటులోకి వస్తుందని అధికారులు చెబుతు న్నారు. దీంతో 14 ఏళ్ల నుంచి ఆయా గ్రామాల ప్రజలు రాకపోక లకు పడుతున్న ఇక్కట్లు తొలగిపోతాయి. వరహా నదికి 2012 నవంబరులో భారీగా వరద పోటెత్తడంతో పందూరు వద్ద వంతెన కొట్టుకుపోయింది. దీంతో మూడు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. ఇక్కడ కొత్త వంతెన నిర్మాణం కోసం రాష్ట్ర విభజనకు ముందు 2013లో రూ.6 కోట్లు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తయిన తరువాత 2014 ఏప్రిల్‌లో కాంట్రాక్టర్‌తో అగ్రిమెంట్ జరిగింది. 2015 మార్చి 5న అప్పటి మంత్రి అయ్యన్నపాత్రుడు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2017 డిసెంబరు నాటికి శ్లాబ్ మినహా మిగిలిన పనులు పూర్త య్యాయి. నిధులు మంజూరు అయ్యే నాటికి ఉన్న ధరలతో పోలిస్తే నిర్మాణ సామగ్రి ధరలు బాగా పెరగడంతో ప్రభుత్వం కేటాయిం చిన రూ.6 కోట్లతో ఇంతవరకే పనులు అయ్యాయంటూ కాంట్రా క్టర్ పనులు ఆపేశారు. అధికారులు మళ్లీ అంచనాలు తయారు చేసి రూ.3 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపారు. తరువాత 2018 అక్టోబరుతో కాంట్రాక్టు గడువు ముగియడం, మరుసటి ఏడాది ఫిబ్రవరిలో ఎమ్మెల్సీ (ఉపాధ్యాయ) ఎన్నికల కోడ్, మార్చిలో సాధారణ ఎన్నికల కోడ్ అమల్లోకి రావ డంతో ప్రభుత్వం నిధులు విడుదల చేయలేని పరిస్థితి ఏర్పడింది. సాధారణ ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకు లు మిగిలిన అభివృద్ధి పనుల మాదిరిగానే పందూరు వంతెనను కూడా అటకెక్కించారు. రెండేళ్ల క్రితం కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ఎమ్మెల్యే వంగలపూడి అనిత హోం మంత్రి అయ్యారు. ఆమె ప్రత్యేక శ్రద్ధ వహించి పందూరు వంతెన పనులకు ప్రభుత్వం నుంచి రూ.5.75 కోట్లు మంజూరు చేయిం చారు. గత ఏడాది ఏప్రిల్‌లో పనులు పునఃప్రారంభం అయ్యాయి. పిల్లర్లపై శ్లాబ్ నిర్మాణం, ఒకవైపు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మరోవైపు రిటైనింగ్ వాల్, ఇరువైపులా అప్రోచ్ రోడ్ల పనులు జరుగుతున్నాయి. కాంట్రాక్టర్‌కు ఈ ఏడాది అక్టోబ రు వరకు గడువు ఉందని, అయినప్పటికీ జూలై నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తిచేసి వంతెనను అందుబాటులోకి తెస్తామని ప్రాజెక్టు ఏఈ సత్యనారాయణ తెలిపారు.

చైతన్యరథం

## లేళ్ల అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్లతో

# రూ.75లక్షలు మోసం చేశారు

- గ్రీవెన్స్‌లో గుంటూరు వాసి ఫిర్యాదు
- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనుచరుల దౌర్జన్యం... ఎలక్ట్రీషియన్లకు కేటాయించిన భూమి కబ్జాకు యత్నం
- వారసత్వ భూమిపై సీపీఎం నేతల కన్ను... పొలంలోకి అక్రమంగా చొరబడి పంట ధ్వంసం
- జగనన్న రీ-సర్వేలో తప్పిదం... రికార్డుల్లో మాయమైన 20 సెంట్ల భూమి
- అర్జీలు స్వీకరించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పెరిక వెల్ఫేర్, డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పెరిక వెల్ఫేర్, డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

గుంటూరుకు చెందిన సూర్యప్రసాద్‌రావు అర్జీ... నేను కోటిరెడ్డి అనే వ్యక్తితో కలిసి వ్యవసాయ ఆధారిత వ్యాపారం కోసం పెట్టుబడి పెట్టాను. సుమారు రూ.75 లక్షల మొత్తాన్ని పెట్టుబడిగా సమకూర్చాను. ఈ క్రమంలో సదరు భాగస్వామి ఒక డాక్టర్ కలిసి మంగళగిరి ప్రాంతంలో ఒక హాస్పిటల్ నిర్మిస్తున్నట్టు తెలిసింది. నేను పెట్టిన పెట్టుబడి డబ్బులు, వ్యాపార లావాదేవీల గురించి నిలదీయగా.. సదరు కోటిరెడ్డి, మంగళగిరికి చెందిన డాక్టర్ తీవ్రంగా స్పందించారు. నన్ను, నా కుటుంబ సభ్యులను చంపేస్తామని నేరుగా బెదిరించారు. దీనిపై గతంలో పోలీసులను కూడా ఆశ్రయించినా న్యాయం జరగలేదు. ఇదిలా ఉండగా ఇటీవల వారు కోటిరెడ్డికి సంబంధించిన భూములు అమ్ముకుంటున్నట్టు తెలిసింది. నా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాను. దీంతో వారు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, అప్పటి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్లు చెప్తూ... "మా వెనుక అంతటి పెద్ద నాయకులు ఉన్నారు, మమ్మల్ని ఏమీ చేయలేవు" అని హెచ్చరించారు. సదరు నాయకుల అనుచరులను, మనుషులను పంపించి నన్ను, నా కుటుంబ సభ్యులను చంపేస్తామని నిరంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తన సమస్యను పరిష్కరించాలని అభ్యర్ధించాడు.

సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన గోవిందరాజు విజ్ఞప్తి... సర్వే నెం.650-2లో గల రెండు ఎకరాల భూమిని గతంలో ఎలక్ట్రీషియన్లుగా పనిచేసే మాకు కేటాయించారు. 2024 ఫిబ్రవరిలో అప్పటి వైసీపీ నాయకులు, అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ఈ భూమిని వేరే వాళ్లకు కట్టబెట్టారు. దీనిపై మేము ప్రశ్నించగా... "మీరు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటేనే ఈ భూమి మీ పేరు మీద ఉంచుతాం, లేదంటే ఇవ్వం" అంటూ బహిరంగంగానే బెదిరించారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా కండువా కప్పుకోవడానికి నిరాకరించిన మాకు ఆ భూమి దక్కకుండా అన్యాయం చేశారు. దీనిపై స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా, నిరసన చేపట్టాం. మా పోరాటానికి దిగివచ్చిన రెవెన్యూ అధికారులు... నిబంధనలకు విరుద్ధంగా వేరే వాళ్లకు ఇచ్చిన ఆ పట్టాను రద్దు చేశారు. అధికారులు కాలయా పన చేస్తూ ఇప్పటిదాకా ఆ భూమిని మాకు అప్పగించలేదు.

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం రామన్నగూడేనికి చెందిన వెంకట లక్ష్మణరావు విన్నపం... సర్వే నెం.1588లో మాకు 19.72 సెంట్లు వారసత్వ భూమి ఉంది. దీఇపై పూర్తి హక్కులు ఉండి దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నాము. ఇటీవల సీపీఎంకి చెందిన తెల్లం రామకృష్ణ ఆధ్వర్యంలో పూనెం వీరాస్వామి, పూనెం శేఖర్, కరిగితి కన్నయ్య, పొట్టేలు పాపమ్మ, సోయం సోమమ్మ, కోర్స విజయలక్ష్మి, మరికొందరు గిరిజనులు ఏకమై మా భూమిలోకి దౌర్జన్యంగా చొరబడ్డారు. మేమెంతో ఖర్చు పెట్టి పెంచిన జామాయిల్ పంటను నరికివేసి భారీ నష్టం కలిగించారు. ఆ భూమిని ట్రాక్టర్లతో దున్ని, అందులో అపరాలు చల్లి, భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాజకీయ బలం చూపుతూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మా సొంత భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా మమ్మల్ని ప్రాణ భయానికి గురిచేస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన పచ్చల లక్ష్మీనారాయణ విజ్ఞప్తి... జి.కొండూరు మండలం కందులపాడు గ్రామంలోని సర్వే నెం.31/3లో నలుగురు అన్నదమ్ములకు వారసత్వంగా వచ్చిన ఎకరా 18 సెంట్ల భూమి ఉంది. దీనికి రికార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్‌లో స్పష్టంగా నమోదై ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష (రీ సర్వే)లో ఈ భూమి విస్తీర్ణం భారీగా తగ్గిపోయింది. కొత్త సర్వే ప్రకారం కేవలం 0.98 సెంట్లు (ఒకచోట 0.92 సెంట్లు, గుడిమీరు కట్ట వద్ద విడిగా ఉన్న 0.06 సెంట్లు కలిపి) మాత్రమే రికార్డుల్లో చూపించారు. దీనివల్ల అసలు భూమి కంటే 0.20సెంట్లు తక్కువగా నమోదైంది. మా భూమి తగ్గడానికి ప్రధానకారణం పక్కనే ఉన్న సరిహద్దుదారుల భూమిని (రీ సర్వే నెం.31/02 తప్పుగా కొలవడమే. అక్కడ ఉండాల్సిన 0.87సెంట్లకు రికార్డుల్లో పొరపాటున 1.00ఎకరాగా నమోదు చేస్తూ 0.13సెంట్లు అదనంగా కలిపారు. మిగిలిన 0.07 సెంట్లు సర్వే నెం.31/4లో కలిసిపోయింది. రీ సర్వే అధికారుల పొరపాటు వల్ల మాకు దక్కాల్సిన 0.20 సెంట్లు భూమి సరిహద్దుదారుల ఆక్రమణలోకి వెళ్లిపోయింది.దీంతో మేము తీవ్రంగా నష్టపోతున్నాము.

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన మధుసూదన బాబు అర్జీ... సర్వే నెం. 1256 లో మాకు సుమారు 8.20 సెంట్లు భూమి ఉంది. ఇది మా పూర్వీకుల నుంచి మాకు వారసత్వంగా సంక్రమించిన సొంత భూమి. గత రెండు, మూడేళ్లుగా బుట్టాయిగూడెం రెవెన్యూ పరిధిలోని పద్మవారిగూడేనికి చెందిన కొందరు గిరిజనులు మేము మా సొంత భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. మమ్మల్ని వ్యవసాయం చేసుకోనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మేము ఎంతో కష్టపడి పండించిన జామాయిల్ పంటను సైతం నరుక్కుని పట్టుకుపోతున్నారు. ప్రస్తుతం ఆ భూమిని ఆక్రమిం చుకోవడానికి సిద్ధపడుతున్నారు. మాపై దౌర్జన్యం చేస్తూ మా జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారు.

బాపట్ల జిల్లా రేపల్లె మండలం గుడ్డికాయలంకకు చెందిన పార్ధసారధి వినతి... మా గ్రామానికి సుమారు ఒక కిలోమీటరు దూరంలో సాగులో ఉన్న మాగాణి వ్యవసాయ భూమి ఉంది. గతంలో జగనన్న ఇళ్ల స్థలాల పథకం కింద సేకరించే భూముల జాబితాలో ఆ భూమిని చేర్చి రెవెన్యూ రికార్డుల్లో 'హోల్డ్'లో పెట్టారు. దీంతో భూమి ఆన్‌లైన్ రికార్డులైన 1బి, అడంగల్ రాకుండా నిలిచిపోయాయి. తద్వారా మా సొంత భూమిపై హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన రామకృష్ణ అర్జీ... మాకు నెల్లూరు జిల్లా కొండాపురం మండలం చింతలదేవి గ్రామంలో పూర్వీకుల నుంచి వారసత్వంగా సంక్రమించిన భూమి ఉంది. మొత్తం 8 సర్వే నెంబర్లలో కలిపి సుమారు 16 ఎకరాల భూమి మా ఆధీనంలో ఉంది. ఈ భూమిని రెవెన్యూ రికార్డుల్లో పొరపాటున 'చుక్కల భూమి' 22(ఎ) కింద చేర్చారు. ఈ తప్పును సరిదిద్ది నాకు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని తొమ్మిదేళ్లుగా పోరాటం చేస్తున్నాను. ఈ భూమిపై నాకున్న పూర్తి హక్కులను నిరూపించే అన్ని రకాల అసలు సర్టిఫికెట్లు, పత్రాలను జతపరిచి కొండాపురం తహసీల్దారుకి సమర్పించాను. కావలి ఆర్డీవో, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు కలెక్టర్‌కి పలుమార్లు 'స్పందన'లో అర్జీలు సమర్పించాం. అయినా న్యాయం జరగలేదు.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

# పారదర్శకంగా ఉచిత ఇసుక పాలసీ

- గనుల రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- అక్రమ, కల్తీ మద్యం నివారణపై ప్రత్యేక దృష్టి
- గనులు, భూగర్భ వనరులు మంత్రి కొల్లు రవీంద్ర



కర్నూలు (చైతన్యరథం): రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీని పటిష్ఠంగా అమలుచేస్తున్నామని, గత రెండేళ్లుగా ప్రజలకు ఇసుక అందించడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంత్రి మైనింగ్, ఎక్సైజ్ శాఖల అధికారులతో సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా పరిపాలన చేయాలన్న లక్ష్యంతో పని చేస్తోందన్నారు. అపారమైన ఖనిజ సంపద ఆంధ్ర రాష్ట్రంలో ఉందని, ఈ వనరుల ద్వారా అటు ప్రభుత్వానికి ఆదాయం, ప్రజలకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నా రు. ఆ మేరకు ప్రభుత్వం వచ్చిన వెంటనే శాండ్ పాలసీ మైనింగ్ పాలసీ, ఎక్సైజ్ పాలసీలను అమలు చేయడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక పాలసీ అమలు అస్తవ్యస్తంగా జరగడం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఎన్జీటీలో కేసులు పడ్డాయని అధికారులు కోర్టులకు వెళ్లవలసి వచ్చిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్రీ శాండ్ పాలసీ అమలు చేసిందని, ఈ రెండేళ్లు కూడా ఎక్కడా ఇబ్బంది రాకుండా పర్యవేక్షించి లబ్ధిదారునికి తక్కువ ధరకే ఇసుక అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. రూ.202 రూపాయలకే ఇసుక అందిస్తున్నామని, రవాణా దూరాన్ని బట్టి చార్జెస్ చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలానికి ముందే సరిపడా ఇసుక నిలువలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో దాదాపు 250 కోట్ల పైనే ప్రజల మీద భారం పడకుండా ప్రభుత్వం ప్రజలకు ఇసుక అందజేసిందన్నారు. మైనింగ్ రంగ అభివృద్ధికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. ఈ సంవత్సరం 30% గ్రోత్ మైనింగ్ రంగంలో తీసుకొని వచ్చామన్నారు. జిల్లాలో జొన్నగిరిలో గోల్డ్ మైన్స్ ఆపరేషన్‌లోకి వచ్చిందని మంత్రి తెలిపారు. ఇదే కాకుండా మరో రెండు, మూడు ఐడెంటిఫై చేశామన్నారు. దీనివల్ల భవిష్య త్తులో రాష్ట్రానికి ఆదాయం తెచ్చే విధంగా ఉంటుందన్నారు. అలాగే ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేకంగా ఒక పాలసీ తీసుకు వచ్చామన్నారు. నవోదయ 2.0 ద్వారా నాటు సారా నిర్మూలన పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఎల్సీడీ లిక్కర్ లేకుండా చేశామని తెలిపారు. ఈరోజు అతి తక్కువ ధరకే రూ.99కే లిక్కర్ తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. కల్తీ మద్యం లేకుండా దాదాపుగా ఐదు ప్రాంతాల్లో ల్యాబ్స్ పెట్టి 13 రకాల పరీక్షలు చేసి ప్రజల ఆరోగ్యం గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపా రు. సురక్ష యాప్ తీసుకుని వచ్చామని, ఇప్పటివరకు ఒక్క బాటిల్ కూడా ఎక్కడ ట్రేస్ కాలేదని తెలిపారు. జిల్లాలో డ్రోన్ సిటీ, రిలయన్స్‌ల వంటి పరిశ్రమలతో పాటు ఓర్వకల్లు ప్రాంతంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. అలాగే మొన్ననే డిఫెన్స్ రంగానికి సంబంధించి పుట్టపర్తిలో ముఖ్యమం త్రి, రక్షణ మంత్రి చేతులమీద శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్ట డం జరిగిందని తెలిపారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో 5 వేల శ్రీవాణి భజన మందిరాలు

- టీటీడీ సహకారంతో ఏర్పాటు చేస్తాం
- త్వరలో 438 ఆలయాలకు పాలక మండళ్లు
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- కాణిపాకంలో వసతి సముదాయాల ప్రారంభం



కాణిపాకం (చైతన్యరథం): చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో స్వామివారి ఆశీస్సులతో నూత నంగా నిర్మించిన బ్లాక్-1, బ్లాక్-2 వసతి సముదాయాలను గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనా రాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే జగన్‌మోహన్, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మనీ నాయు డు, ఈవో పెంచలకిషోర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియా తో మాట్లాడుతూ రూ.14.74 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ వసతి సముదాయాల్లో మొత్తం 83 గదులు, 15 సూట్ రూములు, రెండు కామన్ హాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ, దాతలు, ఆలయ పాలకవర్గాల సహకారంతో మ్యాచింగ్ గ్రాంట్ల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంద న్నారు. కామన్ గుడ్ ఫండ్ ద్వారా చిత్తూరు జిల్లాలో 30 ఆలయాల పునర్నిర్మాణ పనులకు రూ.64.33 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పనులు ప్రారంభించగా, కొన్ని చోట్ల టెండర్లు పూర్తి చేసి కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు.

**రాష్ట్రంలో శ్రీవాణి భజన మందిరాలు**

తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో "శ్రీవాణి భజన మందిరాలు" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆలయం లేని గ్రామాలు, తాండాలు, గిరిజన ప్రాంతా లు, దళిత వాడల్లో భజన మందిరాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో 10 భజన మందిరాలకు రూ.1.50 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండేళ్లలో 5 వేల శ్రీవాణి భజన మందిరాలు నిర్మించాలన్న లక్ష్యం తో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గ్రామంలో లభ్యమ య్యే భూమి పరిమాణాన్ని బట్టి రూ.20 లక్షలు, రూ.30 లక్షలు, రూ.40 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్నామని చెప్పారు. గ్రామస్తుల అభీష్టం మేరకు ఏ దేవత విగ్రహాలు కావాలో వాటినే ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ ప్రక్షాళనలో భాగంగా గత 23 నెలల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కామన్ గుడ్ ఫండ్ కింద 691 ఆలయాలకు రూ.812.67 కోట్లతో జీర్ణోద్ధరణ పనులు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత భారీ స్థాయిలో ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలు ఎప్పుడూ జరగలేదన్నారు.

**438 ఆలయాలకు త్వరలోనే ధర్మకర్తల మండళ్లు**

రాష్ట్రవ్యాప్తంగా 980 ఆలయ ధర్మకర్తల మండళ్ల నియామకా లు పూర్తి చేశామని, మరో 438 ఆలయాలకు త్వరలోనే నియా మకాలు చేపడతామని వెల్లడించారు. గతంలో వినాయక చవితి బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం వచ్చినప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులు కోరిన మేరకు అర్ధగిరి దేవస్థానాన్ని టెంపుల్ టూరి జం కింద అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దేవాదాయ, పర్యాటక శాఖలు కలిసి జూన్ 15 నాటికి ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేస్తాయని చెప్పా రు. ఆయుర్వేద, నక్షత్ర వృక్షాలతో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అలాగే మోగి లేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణానికి త్వరలో ధార్మిక పరిషత్ ఆమోదం తీసుకుని శంకుస్థాపన చేపడతామని పేర్కొన్నారు. అరగొండ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం అభివృద్ధికి దాతల సహకారంతో మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా నిధులు కేటాయిం చినట్లు తెలిపారు. కాణిపాకం ఆలయ అభివృద్ధిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా రూ.25 కోట్లతో రెండు కళ్యాణ మండపాలు, వీఐపీ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు. పుష్కరిణి మార్పిడి పనులకు రూ.3 కోట్లు, బస్ స్టాండ్ నిర్మాణానికి రూ.16 కోట్లు, డోనర్ గెస్ట్ హౌస్‌కు రూ.4 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి చేతులమీదుగా శంకుస్థాపనలు నిర్వహించనున్న ట్లు వెల్లడించారు. దేవాదాయ శాఖలో ఇంత విస్తృత స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు గతంలో ఎప్పుడూ చూడలేదని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రక్షాళన కార్యక్రమాల తర్వాత ఆలయాల్లో భక్తుల రద్దీ, సేవా కార్యక్రమాలు గణనీ యంగా పెరిగాయని తెలిపారు. ప్రధాన ఆలయాల్లో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విస్తరించామని, ప్రస్తుతం 52 ఆలయాల్లో ప్రతిరోజూ భక్తులకు అన్నప్రసాదం అందిస్తు న్నామని చెప్పారు. త్వరలో ఈ కార్యక్రమాన్ని 116 ఆలయాలకు విస్తరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి భక్తుడికి స్వామి వారి ప్రసాదం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.



# పట్టణ మౌలికవసతుల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

- రాష్ట్రంలో నాలుగింటికి కేంద్రం ఆమోదం
- అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద 1,990.83 కోట్లు
- మొత్తం 497.71 కోట్ల కేంద్ర సాయం మంజూరు
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ

అమరావతి (చైతన్యరథం): అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద రాష్ట్రం లో రూ.1,990.83 కోట్ల విలువైన నాలుగు ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపినట్లు పురపాలక మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నాలుగు ప్రాజెక్టులకు ఆమోదం రావడం రాష్ట్రానికి గొప్ప గుర్తింపుగా వివరించారు. సీఎం చంద్రబాబు నాయకత్వం లో మౌలికవసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. సాధారణ మున్సిపల్ పనులకు మించి ఆధునిక పట్టణాభివృద్ధిపై ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మురుగునీటి శుద్ధిపై ప్రభుత్వం ప్రధాన దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా విశాఖ, మంగళగిరి-తాడేపల్లిలో ప్రజారోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. పట్టణాల్లో కోర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ముందుగా పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ అవకాశాన్ని రాష్ట్రం పూర్తిస్థాయిలో వినియోగించుకుంటుంది. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అత్యుత్తమ పట్టణ మౌలికవసతుల రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పట్టణాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికి మోడల్‌గా నిలుస్తుందని ఆకాంక్షించారు.

# జూలై నాటికి నెయ్యి తయారీ కేంద్రం

**సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనులు పూర్తిచేయాలి - అధికారులకు టీటీడీ జేఈవో ఎ.శరత్ ఆదేశం**



తిరుపతి(చైతన్యరథం): తిరుపతిలోని టీటీడీ ఎస్వీ గోశాలలో నిర్మాణంలో ఉన్న నెయ్యి తయారీ కేంద్రం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనులను టీటీడీ జేఈవో (వైద్యం, విద్య) ఎ.శరత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర ఆదేశాల మేరకు పెండింగ్ పనులను సమీక్షించామని తెలిపారు.

నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనులు, చివరి దశలో ఉన్న నెయ్యి తయారీ కేంద్రం పెండింగ్ పనులు జూలై నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్వీ గోశాలలో రోజుకు సుమారు 2 వేల లీటర్ల పాలను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎస్వీ గోశాల నుంచి సేకరించే పాలను వినియోగించి స్వామివారి కైంకర్యాలు, సేవల కోసం పాలు, పెరుగు, నెయ్యి తదితర ఉత్పత్తులను టీటీడీ స్వయంగా తయారు చేసేలా చర్యలు చేపడు తున్నామని చెప్పారు. అదేవిధంగా నెయ్యి తయారీ ప్లాంట్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయని, వెంటనే ట్రయల్ రన్ నిర్వహించి మిగిలిన పనులను పూర్తి చేయాలని సూచించా రు.

పాలు ఇచ్చే దేశీయ ఆవులను మరింతగా సమీకరించేం దుకు చర్యలు చేపట్టాలని, టీటీడీ తరపున చేపట్టాల్సిన నీరు, విద్యుత్, ఫ్యాన్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, లైటింగ్, సైన్ బోర్డులు తదితర మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాల ని ఆదేశించారు. మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా మజ్జిగ, వెన్న తయారీ అనంతరం వెన్న నుంచి నెయ్యి ఉత్పత్తి చేసే ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముంద స్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్వామివారి ధూప, దీప, నైవేద్య కార్యక్రమాలకు వినియోగించే నెయ్యిని ఎస్వీ గోశాల నుండే సరఫరా చేసేలా పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ యూనిట్ ద్వారా రోజుకు 2 వేల లీటర్ల పాల నుంచి సుమారు 80 కిలోల నెయ్యి తయారు చేసే అవకాశం ఉందని, దశలవారీగా యూనిట్ సామర్థ్యాన్ని 10 వేల లీటర్ల వరకు పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జేఈవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్వీ గోశాల డైరెక్టర్ ఏవీఎన్ శివకుమార్, ఎస్ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, ఈఈ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# భూమన కుటుంబాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

- భూకబ్జాల బాగోతాన్ని త్వరలోనే బయటపెడతాం
- శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజం



తిరుపతి(చైతన్యరథం): ప్రశాంతంగా ఉన్న తిరుపతిలో అరాచకవాదులకు, ఉన్మాదులకు, మహిళల ను ఇబ్బందులను పెట్టే వారిని వదిలిపెట్టేది లేదని శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు హెచ్చరించారు. భూమన కుటుంబాన్ని తిరుపతి నుంచి తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమన కుటుంబ బాధితులు ముందుకు రావాలని,వారికి అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చి తీరుతామన్నారు. జేబీ శ్రీనివాసులు మాట్లాడుతూ గంజాయిని స్మగ్లింగ్ చేసే పెద్ద గంజాయి రెడ్డి భూమన కరుణాకర్ రెడ్డి అయితే,చిన్న గంజాయి రెడ్డి భూమన అభినయరెడ్డి అని ఆరోపించారు.తిరుపతిలో అల్లర్లు చేయాలని భూమన కుటుంబం ప్రయత్నిస్తోందని,ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు జె.బి.శ్రీనివాస్, మాపై పనిగట్టుకుని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు..భూమన ఇల్లు మొత్తం కబ్జానే అని ఆరోపించారు. స్థల యజమానులను భయపెట్టి భూమన కుటుంబం స్థలాలను కబ్జా చేశారు. తన పల్లె దగ్గర భూమన అభినయరెడ్డి గుర్రపుస్వారీ కోసం 5 ఎకరాల స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. భూమన భూకబ్జాల బాగోతాన్ని త్వరలోనే బయటపెడతామని, రౌడీయిజం చేస్తుంది ఎవరో ప్రజలకు తెలుసునన్నారు. భూమన నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. భూమన అభినయరెడ్డి మానసిక స్థితి బాగాలేదు. రోడ్ల నిర్మాణం పేరుతో టీడీఆర్ బాండ్ల లో భూమన అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీక్రిష్ణారెడ్డి. తిరుపతి, తిరుమల పవి త్రతను భూమన కుటుంబం దెబ్బతీస్తోంది. గతం మర్చిపోయి కూటమి నేతలపై భూమన కుటుంబం బురదజల్లుతుంది. భూమన కరుణాకర్‌రెడ్డి ఏ ఎన్నికలను సజావుగా జరగనివ్వలేదు. భూమన కుటుంబం అబద్ధపు మాటలను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన బాధ నుంచి ఇంకా భూమన కుటుం బం కోలుకోలేదన్నారు. దొంగ ఓటర్లతో గత ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నించారని పేర్కొన్నారు. భూమన అమాయకంగా మాట్లాడి నంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ మురళీకృష్ణారెడ్డి అన్నారు. గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై భూకబ్జా ఆరోపణలు చేశారని, ఒక్క సెంటు భూమి కూడా నేను కబ్జా చేయలేదని, భూకబ్జా చేసినట్లు నిరూపిస్తే ఆ స్థలాన్ని వారికే రాసిస్తానన్నారు. భూకబ్జాకు పాల్ప డలేదని గంగమ్మ ఆలయంలో ప్రమాణానికి నేను సిద్ధమని చెప్పారు. ఓటమి భాధతో తిరుపతిని వదిలి వెళ్లిపోయిన వ్యక్తి భూమన అభినయరెడ్డి..కూటమి ప్రభుత్వంపై అనవసర ఆరోపణ లు చేయవద్దని సూచించారు.

# సంస్కరణల దిశగా రాష్ట్ర విద్యుత్ శాఖ

**● విజయనగరంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయలక్ష్మీ గజపతిరాజు**



విజయనగరం (చైతన్యరథం): దాసన్నపేట ప్రశాంతినగర్‌లో రూ.5 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను గురువారం నియోజకవర్గ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విజయనగరం నియోజకవర్గ పరిధిలో ఈ రెండేళ్లలో కోట్లాది రూపాయలతో విద్యుత్ శాఖలో అనేక అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలన అందిస్తున్నదని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి అందించిన సహకారంతో ఈ పనులు అన్ని చేసుకోగలుతున్నామని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కూడా పూర్తి కాకముందే నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో పనులు చేసుకోగలిగామని గుర్తుచేశారు. ఇటీవల వేణుగోపాలపురం వద్ద సుమారు రూ.200 కోట్లతో శంకుస్థాపన చేసిన సబ్ స్టేషన్ పనులు జరుగుచున్నవని, గత ఏడాది సోనియా నగర్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించామని, 100 నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాటు, వుడా కోలనీ, తోటపాలెం మరియు బుచ్చెన్న కోనేరు విద్యుత్ సబ్ స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచామని, సోనియానగర్, తోటపాలెం, అయ్యన్నపేట, పూల్ బాగ్ మరియు దాసన్నపేట ప్రాంతాలలో రూ.2.40 కోట్లతో 8 నూతన 11 కెవి ఫీడర్స్ ఏర్పాటు చేశామని, వి.టి. అగ్రహారం నుండి దాసన్నపేటకు రూ.2.20 కోట్లతో 33 కెవి హెచ్‌టీ విద్యుత్ లైన్ వంటి అనేక పనులను చేయడం ద్వారా నేడు విజయనగరం ప్రజలకు ఎంటువంటి ఇబ్బందులు, కోతలు లేని నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయగలుగుతున్నామని అన్నారు.

# దళితులపై జరిగిన దౌర్జన్యాలకు వైసీపీ పాలనే నిదర్శనం

**●ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మండిపాటు**




పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో దళితులపై దాడులు, హత్యలు, అవమానాలు, అణచివేతలు పెరిగిపోయాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య ఘటన, డాక్టర్ సుధాకర్‌పై జరిగిన అమానుష వేధింపులు వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. ప్రశ్నించిన వారిని బెదిరించడం, దళితుల గొంతు నొక్కేయడం వైసీపీ పాలనలో సాధారణమైందని విమర్శించారు. దళితుల సంక్షేమం పేరుతో మాటలు చెప్పిన జగన్ రెడ్డి, వాస్తవానికి దళితులపై దాడులు పెరిగేలా చేశారని మండిపడ్డారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళిత యువత భవిష్యత్తుతో ఆటలాడారని ఆరోపించారు. వీధి సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుధాకర్ వంటి ఘటనలను ప్రజలు మరువరని, దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మే 19 నుండి 21 వరకు నిర్వహించే సంస్మరణ కార్యక్రమాలలో నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని దళితులపై జరిగిన అన్యాయాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# టీడీపీలోకి ఎరుకుల సామాజికవర్గ కుటుంబాలు

**●పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. వాడపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద టీడీపీ పలివెల గ్రామ శాఖ అధ్యక్షుడు వైవీ కృష్ణ ఆధ్వర్యంలో ఫోకస్ బూత్ 162లో ఎరుకుల (ఎస్టీ) సామాజికవర్గానికి చెందిన 25 కుటుంబాల వారు వైసీపీని వీడి ఎమ్మెల్యే బండారు సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే బండారు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, టీడీపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై తాము వైసీసీని వీడినట్టు వారు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేయాలని వారికి ఎమ్మెల్యే సూచించారు.

# టెక్కలి కేంద్రంగా పట్టుమహాదేవి కోనేరు... అభివృద్ధికి మంత్రి అచ్చెన్న సంకల్పం

**●ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పట్టుమహాదేవి కోనేరు...**

**●కోనేటి వాకిట కొంగొత్త వెలుగు... కోనేరు మధ్యలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు**

**●13 కోట్ల రూపాయలతో పనులకు శ్రీకారం.. రెండు దశలలో పనులకు ప్రణాళికలు**



టెక్కలి (చైతన్యరథం): అభివృద్ధికి చిరునామాగా టెక్కలి నియోజకవర్గ కేంద్రాన్ని మలిచేందుకు మార్చేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సంకల్పించారు. ఈ సంకల్పంలో భాగంగా పట్టణంలో పట్టుమహాదేవి కోనేరు అభివృద్ధికి ఆయన ఎంతో ప్రాధాన్యం ఇస్తూ. నిధుల విడుదలకు చొరవ చూపారు. ప్రజలకు పచ్చందనాలతో కూడిన ఆహ్లాదకరమయిన వాతావరణం అందించాలన్న ఆలోచనలో భాగంగా 13కోట్ల రూపాయలతో కోనేరు అభివృద్ధికి ఆయన ప్రణాళికలు రూపొందింపజేశారు. రెండు దశలలో ఈ పనులు జరగనున్నాయి.

## పచ్చందనాలకు ప్రాధాన్యం

మొదటి విడతలో భాగంగా ఆరు కోట్ల రూపాయలతో పనులకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒకప్పటి కన్నా వేగంగా నియోజకవర్గ అభివృద్ధి సాగాలన్న సంకల్పంతో కూటమి ఇంటి పెద్దగా ఉన్న చంద్రబాబును ఒప్పించి నిధులు తీసుకుని రావడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ రాజ్ శాఖ నేతృత్వంలో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వాల్యూను కన్ఫం చేశారు. నిధులతో పాటే పనుల ప్రారంభానికీ చొరవ చూపించారు. టెక్కలి ప్రాంతాన ఇప్పటి వరకూ చేపట్టిన అభివృద్ధి పనుల మాదిరిగానే నాణ్యతతో పాటే..పచ్చందనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## మనోల్లాసానికి చిరునామా..

శ్రీకాకుళం నగరంలో కార్గిల్ విక్టరీ పార్కును ఇటీవల సుడా నిధులతో అనూహ్య రీతిలో అభివృద్ధి చేసిన విధంగానే టెక్కలి పరిసరాలలో పట్టుమహాదేవి కోనేరు అభివృద్ధికి మంత్రి అచ్చెన్న తన ప్రాధాన్యంగా పరిగణిస్తున్నారు. పట్టణంలో చిన్నారులకు మనోల్లాసం కలిగించే విధంగా ఆధునిక హంగులు కల్పిస్తూ, నయా బ్రాండ్ ను క్రియేట్ చేస్తూ.. పార్కు సుందరీకరణకు నిధులు మంజూరు చేయించారు.

## కోనేటి మధ్యలో విశ్వ విఖ్యాత ఎన్టీఆర్ విగ్రహం

పట్టణ సుందరీకరణకూ కోనేటి ప్రాంగణం అభివృద్ధికీ గతంలో పాలకులు శ్రద్ధ తీసుకున్న దాఖలాలు లేవు. కానీ ఇప్పుడు కోనేరు పనులు చేపట్టడంతో పాటే తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు సైతం మంత్రి అచ్చెన్న చొరవ చూపుతుండడం విశేషం. అలానే చిన్నారుల కోసం రెండు పార్కులు ఏర్పాటు కానున్నాయి. యువతను ఆకట్టుకునే విధంగా క్రికెట్ నెట్ ఏర్పాటు చేయనున్నారు. పికెల్ బాల్ కోర్టు సైతం నెలకొల్పనున్నారు. పెద్దలు సేదతీరేందుకు వీలుగా సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయనున్నారు. కోనేటి చుట్టూ పచ్చందనాలతో కూడిన ప్రాంగణం రూపుదిద్దించనున్నారు. యువతకు మనోల్లాసం కలిగించే విధంగా పార్కు సుందరీకరణ చేయనుండడంతో రానున్న రోజులలో ఇక్కడి వారికి మరింత మనోల్లాసం దక్కనుంది. పక్కనే వేంకటేశ్వర స్వామి ఆలయం ఉండడంతో ఆధ్యాత్మిక – పర్యాటక కేంద్రంగా ఈ పట్టమహాదేవి కోనేరును పునరుద్ధరించనున్నారు. ఆధునిక సోయగాలతో అలరించనుంది. అతి కొద్ది కాలంలోనే ఈ కోనేరు పనులు పూర్తి కానున్నాయి అని అధికారులు చెబుతున్నారు.



## నిధుల కేటాయింపునకు కృషి

గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా రోజు పార్కుల అభివృద్ధికి కానీ అలానే టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి కానీ నిధులు ఇవ్వని చెడ్డ ప్రభుత్వంగా వైఎస్సార్ కాంగ్రెస్ ఉండిపోతే ఇందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ప్రతి చిన్న పనినీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని అటు టెంపుల్ టూరిజంతో పాటూ ఇటు పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు దూసుకుపోతోంది. గతం కన్నా భిన్నంగా తమ ప్రభుత్వం మాటల కన్నా చేతలకు ప్రాధాన్యం ఇస్తూ.. సరికొత్త చరిత్రకు నాంది పలుకుతోందని మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంటోందని మంత్రి అచ్చెన్న పదేపదే నిరూపిస్తూ సత్తా చాటుతున్నారు. కూటమి ఇంటి పెద్ద చంద్రబాబు సహకారంతో పాటే డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖామాత్యులు పవన్ కల్యాణ్ సమష్టి కృషితో రాష్ట్రాభివృద్ధిని పరుగులు తీయిస్తున్న వైనం తెలిసిందే. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు పట్టణ శోభను, పట్టణ ప్రాంతాలకు నగర శోభను తీసుకుని వస్తూ.. అందుకు తగ్గ విధంగా అభివృద్ధికి చొరవ చూపిస్తూ.. నిధుల కేటాయింపునకు కృషి చేస్తూ మంత్రి అచ్చెన్న సత్ఫలితాలు అందుకుంటున్న వైనం శుభ పరిణామం. ఆధ్యాత్మిక వైభవానికి నిదర్శనం.

# విశాఖలో మూడు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం : ఎంపీ శ్రీభరత్



దిల్లీ (చైతన్యరథం): విశాఖలో మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధికి సంబంధించి 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద జీవీఎంసీ ప్రతిపాదించిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపినట్టు చెప్పారు. రూ.1,501.03 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. మధురవాడ జోన్ అండర్గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి రూ.658.61 కోట్లు, మధురవాడ జోన్లో స్మార్ట్ తాగునీటి సరఫరా వ్యవస్థ కోసం రూ.725.18 కోట్లు, బల్క్ అండ్ సెమీ బల్క్ నీటిసరఫరా వ్యవస్థ ఆధునీకరణ కోసం రూ.117.24 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ మూడు ప్రాజెక్టులు విశాఖపట్నం పట్టణ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా టీడీపీ... రూ. 5 లక్షల బీమా మంజూరు



చీపురుపల్లి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తన కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. గురువారం చీపురుపల్లి మండలం, చొక్కారపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దివంగత బొల్లు పైడి రాజు పేరున పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ ఉండటంతో రూ.5 లక్షల నగదు నేరుగా వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలో జమ అయింది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించారు. పైడి రాజు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ తరపున మంజూరైన రూ.5 లక్షల బీమా సొమ్ము వారి ఖాతాలో జమ అయిన విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు తెలిపారు. కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రజాసేవ చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే గోరంట్ల

**●1.35 కోట్ల రూపాయలతో మూడు వాటర్ ట్యాంకులు ప్రారంభోత్సవం**

**●67.54 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామ భవనం, రైతు సేవ కేంద్రం ప్రారంభం**

**●46 లక్షల రూపాయలతో మంచినీటి సంపు మరియు మోటర్ పైప్ లైన్‌కు శంకుస్థాపన**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రజాసేవ చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. గురువారం ఎండను సైతం లెక్కచేయకుండా మండుటెండలో కోలమూరు పంచాయతీ నందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేశారు. జలజీవన్ మిషన్ నిధులు 1.35 కోట్ల రూపాయలతో జంగాల కాలనీ, రాజరాజేశ్వరినగర్, బూసమ్మ కాలనీ నందు నూతనంగా నిర్మించిన మూడు వాటర్ ట్యాంకులు ప్రారంభోత్సవం, చెంచు కాలనీ నందు 67.54 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామ భవనం, రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవం, మరియు 46 లక్షల రూపాయలతో మంచినీటి సంపు, మోటర్, పైపులైనుకు శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా గ్రామ టీడీపీ అధ్యక్షులు పిన్నమరెడ్డి ఈశ్వరుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... కోలమూరు పంచాయతీ నందు భారీగా మంచినీటి సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని జల జీవన మిషన్ నిధులతో ఈరోజు మూడు వాటర్ ట్యాంకులు ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుతానికి బోర్ వాటర్ ఇచ్చినప్పటికీ రాబోయే సంవత్సర కాలంలో శుద్ధి చేసిన గోదావరి నీటిని పైపులైన్ ద్వారా ప్రతి ఇంటికి ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో వేసిన లేఔట్ దారులు కనీస సౌకర్యాలు కల్పించకుండా వదిలేయడం వలన ప్రభుత్వంపై భారం పడుతుందని, అయినప్పటికీ కూడా కొంతమూరు, కోలమూరు, రాయుడుపాకల ప్రాంతాలలో 12 కోట్ల రూపాయలతో పనులు చేస్తామని, 2 కోట్ల రూపాయలతో జంగాలప కాలనీలో మెయిన్ డ్రైనేజీ నిర్మాణం, మరో 2 కోట్ల రూపాయలతో రాజేశ్వరి నగర్ నందు మెయిన్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని, వాటికి అనుసంధానం చేస్తూ అనేక డ్రైనేజీలు కూడా త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 67.54 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామ భవనం, రైతు సేవా కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని, చెంచు కాలనీ నందు మంచినీటి సమస్య లేకుండా చూసేందుకు శంకుస్థాపన చేసిన సంపు నిర్మాణాన్ని రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఢిల్లీలో అరుదైన గౌరవం

**●కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసిన టాపర్ విద్యార్థులు... ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జీవితంలో మరపురాని అనుభవం దక్కింది. పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన గుంటూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమానంలో ఢిల్లీ విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్లగా, అక్కడ వారు గుంటూరు ఎంపీ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి, పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆయన ప్రోత్సాహకరంగా మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలు, ఉన్నత చదువులపై వారి అభిరుచులు అడిగి తెలుసుకుంటూ వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థులకు ఢిల్లీ వంటి దేశ రాజధానిని చూపించి, పార్లమెంట్, చారిత్రక కట్టడాలు, జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ విద్యా విహారయాత్రను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని విమాన ప్రయాణంతో ఢిల్లీకి తీసుకెళ్లడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో అపార ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం అందితే వారు దేశ స్థాయిలో రాణిస్తారని తెలిపారు. విద్యార్థుల కలలను నిజం చేయడం కోసం తాను ఎప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలని, విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఆమె ప్రేరణాత్మకంగా సూచించారు. ఢిల్లీ పర్యటన ద్వారా దేశ రాజధాని వైభవం, పరిపాలనా వ్యవస్థ, జాతీయ చరిత్ర గురించి ప్రత్యక్ష అవగాహన కలిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. జీవితంలో ఎన్నటికీ మరచిపోలేని అనుభవాన్ని అందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# దళితుల్ని ఓటు హక్కు అడిగే నైతిక బాధ్యత జగన్‌కు లేదు



తణుకు (చైతన్యరథం): తణుకు నియోజకవర్గం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు స్థానిక శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎక్స్ జెడ్పీటీసీ చుక్కా సాయిబాబు ఆధ్వర్యంలో ఇరగవరం గొల్ల మాలపల్లి గ్రామంలో డాక్టర్ సుధాకర్‌పై వైసీపీ ప్రభుత్వం వేధింపుల కారణంగా చనిపోయిన రోజు సందర్భంగా నివాళులు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం, మరియు కొవ్వొత్తుల నిరసన, శాంతి ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గత వైసీపీ పాలనలో మాస్క్ ఇవ్వండి అని అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ని పిచ్చివాడని ముద్ర వేసి మానసికంగా హింసించి గాయపరిచి మరణానికి గురి చేసిన జగన్మోహన్ రెడ్డికి దళితులను ఓటు హక్కు అడిగే నైతిక బాధ్యత లేదని, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు నా ఎస్టిలని వారిని చంపడం ఎంతవరకు కరెక్ట్ అని చుక్కా సాయిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాక రామాంజనేయులు సొసైటీ ప్రెసిడెంట్లు కారెం బాబురావు వేంద్ర నాగు, రాజేష్ సుబ్రహ్మణ్యం, సంజీవరావు, శ్రీనివాసు, సత్యనారాయణ, కొండయ్య, పాలేశ్వరరావు, పోతురాజు, చిట్టి రాజు, పండు బాబు, చంద్రరావు, దళిత నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బూరుగుపూడి గేట్ వద్ద డాక్టర్ సుధాకర్ సంస్మరణ సభ నిర్వహణ



రాజానగరం (చైతన్యరథం): బూరుగుపూడి గేట్ వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేదింపులకు గురై ప్రాణాలు కోల్పోయిన డాక్టర్ సుధాకర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అనేక దాడులు జరిగిన ఘటనలను గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్ విధి నిర్వహణలో భాగంగా మాస్కులు కోరిన కారణంగా మానసిక వేధింపులకు గురై ప్రాణాలు కోల్పోయిన ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ మృతదేహ ఘటనను దళిత సమాజం ఇప్పటికీ మరచిపోలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం దళితుల పేరును వాడుకుంటూ రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ చేపడుతున్న నిరసనలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంధన పొదుపు ఉద్యమానికి పిలుపునిచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు.

# దళితులపై అరాచక పాలన సాగించిన జగన్

**●ఎమ్మెల్సీ అనంత బాబును పార్టీ నుండి సస్పెండ్ చేసి, ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలి : టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): దళితులకు మేనమామను అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి దళితులపై అరాచక పాలన సాగించాడని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ విమర్శించారు. గురువారం రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో చిత్రం గురై, మానసిక క్షోభతో మృతి చెందిన డాక్టర్ సుధాకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో డాక్టర్ సుధాకర్ ఎన్ – 90 మాస్క్ అడిగినందుకు అప్పటి జగన్ ప్రభుత్వం ఆయనను చిత్ర హింసలు పెట్టి వేధింపులకు గురిచేసి, గజదొంగ వలె చేతులు వెనక్కి కట్టి ఆటోలో పోలీస్ స్టేషన్‌కు తరలించారని అన్నారు. డాక్టర్ సుధాకర్ ఏ విధమైన నేరం చేయకుండానే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మానసిక క్షోభకు గురిచేసి ఆయన మృతికి కారణమయ్యారని అన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అనంతబాబు ఏ విధమైన శిక్ష అనుభవించకుండానే బయట తిరుగుతున్నాడని అన్నారు.

# వాటర్ ప్లాంట్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి : విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటిని అందిస్తున్న పబ్లిక్, ప్రైవేటు వాటర్ ప్లాంట్లలో పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నాణ్యత లేని, కలుషిత తాగునీరు సేవించడం ద్వారా ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున తక్షణం గన్నవరం నియోజకవర్గంలోని ప్రైవేటు, పబ్లిక్ వాటర్ ప్లాంట్లలో తనిఖీలు నిర్వహించి సదరు ప్లాంట్ల ద్వారా సరఫరా అవుతున్న నీటిని ల్యాబ్‌లలో పరీక్షలు చేయించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన యార్లగడ్డ తక్షణం అన్ని వాటర్ ప్లాంట్లను పరిశీలించి నిర్దిష్టమైన నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాంట్లలో ఎప్పటికప్పుడు ఫిల్టర్లు మార్చేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలు పాటించని, నిబంధనలు ఉల్లంగించిన ప్లాంట్ల యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించటమే లక్ష్యంగా అధికారులు క్రమం తప్పకుండా వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయాలని, తనిఖీల నివేదికను ఉన్నతాధికారులతో పాటు తనకు సమర్పించాలని ఆదేశించారు.

## రాష్ట్రపతి భవన్ సందర్శించిన విద్యార్థులు

● టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో విజ్ఞాన విహారయాత్ర



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న ఢిల్లీ విజ్ఞాన విహారయాత్ర విద్యార్థుల జీవితాల్లో చిరస్మరణీయ అనుభూతిగా మారింది. పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేకంగా ఈ విద్యా విహారయాత్రను ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు దేశ అత్యున్నత గౌరవనీయ స్థలమైన రాష్ట్రపతి భవన్ ను సందర్శించారు. భారత రాష్ట్రపతి అధికార నివాసమైన రాష్ట్రపతి భవన్ యొక్క వైభవం, చారిత్రక ప్రాధాన్యం, నిర్మాణ శైలి గురించి విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు. దేశ పరిపాలనా వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, జాతీయ నాయకత్వంపై విద్యార్థులకు అవగాహన పెరిగేలా ఈ సందర్శన ఎంతో ఉపయోగపడింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా పెద్ద లక్ష్యాలు సాధించగలరనే నమ్మకాన్ని కలిగించే విధంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. గ్రామీణ మరియు సాధారణ కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విమాన ప్రయాణం, దేశ రాజధాని ఢిల్లీ సందర్శన, జాతీయ ప్రాధాన్య కట్టడాల వీక్షణ వంటి అరుదైన అవకాశాలను కల్పించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... "ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉంది. వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే దేశ స్థాయిలో రాణించగలరు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను మరింత ప్రోత్సహించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తాము" అని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

● ఈపూరులో రెవెన్యూ క్లినిక్‌లు : ఛీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): ప్రజలు, ముఖ్యంగా రైతుల రెవెన్యూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈపూరు మండల కేంద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం కింద రెవెన్యూ అధికారులు ప్రతి వారం ఒక గ్రామాన్ని సందర్శించి, నెల రోజుల్లో ఆయా గ్రామాల్లోని రైతుల సమస్యలన్నింటినీ సమగ్రంగా సమీక్షిస్తారని పేర్కొన్నారు. భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, అప్‌డేట్ చేసిన అనంతరం రైతులకు పాస్‌పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు, వివాదాలకు అతీతంగా కేవలం చట్టప్రకారం ఎవరికి హక్కు ఉంటే వారికే పూర్తి పారదర్శకంగా న్యాయం చేయాలని స్థానిక తహశీల్దార్, రెవెన్యూ సిబ్బందిని ఆయన ఆదేశించారు. అధికారులు రికార్డుల పరిశీలనలో చిన్న పొరపాట్లు చేసినా అవి రైతుల మధ్య పెద్ద వివాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున, అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. భూ వివాదాలు ఏవైనా ఉంటే లోతుగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. మండల పరిధిలోని రైతులు, ప్రజలు ఎవరైనా రెవెన్యూ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. తమ గ్రామాలకు వచ్చే రెవెన్యూ అధికారులను కలిసి, అర్జీలు అందజేసి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

## కొనకళ్ళ నారాయణరావు సాయికళ్యాణి అభినందన



హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): ఇటీవల ప్రకటించిన టీడీపీ జాతీయ నూతన కార్యవర్గంలో కోశాధికారిగా ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీ, కొనకళ్ళ నారాయణరావు నియమితులయ్యారు. ఈసందర్భంగా కొనకళ్ళ నారాయణని మరియు వారి సోదరులు రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్యని బుధవారం సాయంత్రం మచిలీపట్నంలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అన్నదమ్ముల బంధానికి ప్రతీకగా కొనకళ్ళ సోదరుల చిత్రపటాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి అందచేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం, టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా సాయి కళ్యాణి నియమితులైన సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు, బుల్లయ్య కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు అభిలషించారు.

## ఐదేళ్ళ జగన్ పాలన దళితులకు నరక యాతన : గద్దె రామ్మోహన్




విజయవాడ (చైతన్యరథం): గత ఐదు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో దళిత సోదరులు నరక యాతన అనుభవించారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ చెప్పారు. వైఎస్.జగన్ పాలన అంతా దళితులపై దాడులు, హత్యలు, దౌర్జన్యాలతోనే సాగిందని వారు పేర్కొన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన వేధింపుల వల్ల 2021 సంవత్సరం మే 21వ తేదిన మరణించిన డాక్టర్ సుధాకర్ జ్ఞాపకార్థం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్‌లోని ఆర్‌సీఎం చర్చి నుండి సున్నపు బట్టీల సెంటర్ వరకు శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ గురువారం సాయంత్రం జరిగింది. ఆర్‌సీఎం చర్చి సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌తో పాటుగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పాల్గొని డాక్టర్ సుధాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ర్యాలీలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్‌పై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన దాడులు ప్రజాస్వామ్యంపై జరిగిన దాడులుగానే పరిగణించాలని పేర్కొన్నారు. డాక్టర్ సుధాకర్ నిజం మాట్లాడినందుకే ఆయనపై వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వేధింపులకు పాల్పడిందని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలోనే ఎస్సీలకు తగిన న్యాయం



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ హయాంలో ఎస్సీలపై తీవ్ర దౌర్జన్యాలు జరిగాయని, ఇది ప్రజలందరికీ తెలిసిన సత్యమని తెలుగుదేశం పార్టీ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు మండిపడ్డారు. గురువారం సాయంత్రం స్థానిక తూర్పు కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లలో ఎస్సీలను చిన్న చూపు చూశారని విమర్శించారు. చట్టాలను సమాధి చేస్తూ దురాగతాలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. వైసీపీ ఎమ్మెల్సీ కారు డ్రైవర్‌గా పని చేసిన దళిత యువకుడు సుబ్రమణ్యంను ప్రణాళిక ప్రకారం హత్య చేశారన్నారు. చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ హత్య విషయాన్ని మసిపూసి మారేడు కాయ చేయాలని చూశారని తెలిపారు. కరోనా సమయంలో వైద్యానికి సంబంధించిన కిట్లు అడిగిన నేరానికి డాక్టర్ సుధాకర్‌ను తీవ్రంగా వేధించారన్నారు. అనంతరం ఆయనపై కేసులు పెట్టి మానసికంగా కృంగిపోయేలా చేశారని తెలిపారు. ఈ కారణంగా ఆయన మరణించారని, ఇది ముమ్మాటికీ వైసీపీ హత్యలేనని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఎస్సీలకు రావాల్సిన పథకాలను అందకుండా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ సామాజిక వర్గానికి పూర్తి న్యాయం జరుగుతుందన్నారు.


## దళిత సంక్షేమాన్ని పూర్తి నిర్లక్ష్యం చేసిన జగన్ : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలోని ది కృష్ణ ఫార్మర్స్ అసోసియేషన్ బిల్డింగ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వం, జగన్ మోహన్ రెడ్డి పాలనలో దళిత సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దళితుల కోసం కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం, సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేయడం, సంక్షేమ పథకాలను నిలిపివేయడం వల్ల దళిత వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో అమలైన దళిత డ్రైవర్ సబ్సిడీ, విదేశీ విద్య, స్వయం ఉపాధి వంటి పథకాలు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడంతో వేలాది మంది యువత అవకాశాలు కోల్పోయారని తెలిపారు. అలాగే దళితులపై దాడులు, వివక్ష ఘటనలు పెరిగినా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దళితులకు కేటాయించిన వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ఆగిపోయాయని, దళిత యువత ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకం, దళిత కార్పొరేషన్ రుణాలు, భూముల పంపిణీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి అంటే దళితుల అభివృద్ధి కూడా సమానంగా ఉండాలని, దళితుల హక్కులు, ఆత్మగౌరవం కాపాడే విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## వైసీపీ రక్త చరిత్రను ప్రజలు మరిచిపోరు : దేవినేని ఉమా

●అమరావతి అభివృద్ధి చూసి జగన్ ఓర్వలేక అసత్య ప్రచారం



విజయవాడ (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలన అరాచకాలు, విధ్వంసాలు, హత్యా రాజకీయాలతో నిండిపోయిందని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని మండిపడ్డారు. పరిటాల రవి హత్య నుంచి బాబాయ్ వివేకానందరెడ్డి హత్య వరకు జరిగిన ఘటనలను ప్రజలు మరిచిపోలేదన్నారు. బాబాయ్ హత్య కేసులో న్యాయం చేయాలని అడిగిన సొంత చెల్లిని కోర్టుల చుట్టూ తిప్పుతూ, మరోవైపు తమ్ముడిని సమర్థించడం జగన్‌కే చెల్లిందన్నారు. రాజకీయ లబ్ధి కోసం కుటుంబాన్నే ఉపయోగించుకున్న చరిత్ర వైసీపీదేనని విమర్శించారు. రిలయన్స్ సంస్థలపై దాడులు చేయించిన వారికే తరువాత రాజ్యసభ సీటు ఇచ్చిన జగన్‌కు రాజశేఖర్ రెడ్డి మరణంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. వైసీపీ నాయకత్వం ఎప్పుడూ ద్వంద్వ వైఖరితోనే రాజకీయాలు చేసిందని ఆరోపించారు. అమరావతిలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండటాన్ని చూసి జగన్ అసూయ, ద్వేషాలతో మాట్లాడుతున్నారని దేవినేని ఉమ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి, 24 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ముందుకెళ్తోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కానీ వైసీపీ మాత్రం తాడేపల్లిలో కొంతమందిని కూర్చోబెట్టి ప్రెస్‌మీట్లు నిర్వహిస్తూ అసత్యాలు, అబద్దాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అసత్యాలు, అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని, రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారని దేవినేని ఉమ స్పష్టం చేశారు.

# వైసీపీపై విరుచకుపడిన టీడీపీ నేతలు

## డాక్టర్ సుధాకర్‌కు కొవ్వొత్తులతో ఘన నివాళి



కుప్పం (చైతన్యరథం): వైసీపీ హయాంలో ఎస్సీలపై జరిగిన దౌర్జన్యాలు, అన్యాయాలపై టీడీపీ నేతలు విరచుకుపడ్డారు. కుప్పం మున్సిపాలిటీలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అంతకు ముందు దళిత మేథావి డాక్టర్ సుధాకర్ మృతికి నివాళులర్పించారు. ఎస్సీల హక్కులను కాలరాసి, వారి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఎస్సీల అభ్యున్నతి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలియజేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎస్సీల విద్య, ఉపాధి, గృహ నిర్మాణం, ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించడం జరిగింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీల సామాజిక, ఆర్థిక అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు.

# సమష్టి కృషితో డిజిటల్ మహానాడు విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే కావ్య పిలుపు



కావలి (చైతన్యరథం): ఈనెల 27, 28 తేదీల్లో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్న "డిజిటల్ మహానాడు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి క్లస్టర్ ఇన్‌చార్జులు, టీడీపీ నాయకులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమ నిర్వహణ, క్లస్టర్ వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యకర్తల భాగస్వామ్యం, డిజిటల్ ప్రసారాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. కావలి నియోజకవర్గ పరిధిలోని 12 క్లస్టర్లలో ప్రత్యేకంగా భారీ ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి, మంగళగిరిలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రతి కార్యకర్తకు చేరువ చేయాలని నిర్ణయించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహానాడుకు ప్రత్యేక స్థానం ఉందని, పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చించే మహత్తర వేదిక మహానాడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ సూచనల మేరకు పొదుపులో భాగము రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు ఈసారి డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడును ప్రతి కార్యకర్త పండుగలా భావించి పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి క్లస్టర్ పరిధిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి పెద్దఎత్తున కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు నాయకులు ప్రజలకు సమాచారం చేరవేసి, యువతను కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం, పార్టీ భవిష్యత్ దిశానిర్దేశం,అభివృద్ధి కార్యాచరణపై చర్చలు ప్రతి కార్యకర్తకు స్ఫూర్తినిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. డిజిటల్ మహానాడును విజయవంతం చేసి కావలి నియోజకవర్గం పార్టీ బలం మరోసారి రాష్ట్రానికి చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జులు, మండల అధ్యక్షులు,ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ అభివృద్దే మా లక్ష్యం

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ ఆశీస్సులతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ లో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని మాదరాజుగూడూరు గ్రామంలో 55 లక్షల రూపాయల అభివృద్ధి పనులనుమండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాదరాజుగూడూరు గ్రామ అభివృద్ధికి 6 కోట్ల 81 లక్షల రూపాయల నిధులు కేటాయించామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, కో క్లస్టర్ ఇంచార్జ్ కుంచనపల్లి శివకుమార్,



మాదరాజుగూడూరు పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ బైనబోయిన సుధాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు యాదవ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పల్లంరెడ్డి రవీందర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అల్లాభక్షు, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, పాల్గొన్నారు.

# విజయవంతంగా గడప గడపకూ టీడీపీ



## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

పులివెందుల (చైతన్యరథం): శాసనసభ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడం లేదని విమర్శించడం పట్ల దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏ గ్రామం వెళ్లిన ఏ గడప తట్టినా ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకం ఉంటుందని ఆమె వివరించారు. క్రమం తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా పరిశ్రమల అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రతి ఇంట్లో స్కూలుకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి 15000 రూపాయలు ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి విడుదల చేస్తున్న మీకు కనిపించడం లేదా అన్నారు.



# దోర్నాల ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం

## శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

దోర్నాల (చైతన్యరథం): 30 ఏళ్లగా ఇబ్బంది పడుతున్న మూడు రాష్ట్రాల నుండి శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి వెళ్ళే భక్తులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న కష్టాలకు నేటితో ముగింపు పలుకుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌కు కోటి రూపాయలు మంజూరు చేయగా మొదటి విడతగా 40 లక్షలు విడుదల చేసి త్వరతగతిన పూర్తి చేసి దోర్నాల ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తముల అశోక్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# పేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యం

## రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నిరుపేద వృద్ధురాలు చెంచమ్మ ఆవేదన నుండి పుట్టిన నారాయణ నేత్ర జ్యోతి మహా యజ్ఞం నెల్లూరు నగరంతో పాటు రూరల్ నియోజకవర్గానికి సైతం విస్తరించింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ పిలుపు మేరకు, గురువారం నెల్లూరు రూరల్ పరిధిలోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూరల్ ఎమ్మెల్యే కొటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి నారాయణ 3 కోట్ల సొంత నిధులతో ఏర్పాటు చేసిన 'నారాయణ ఆన్ వీల్స్' మొబైల్ క్లినిక్ ద్వారా ఇకపై వారానికి 3 రోజులు సిటీలో, 2 రోజులు రూరల్ పరిధిలో నిరుపేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యాన్ని అందించనున్నారు. ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 7,116 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 4,025 మందికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. అలాగే చూపు కోల్పోయే ప్రమాదంలో ఉన్న 150 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి సర్జరీలు పూర్తి చేసి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న నారాయణ నేత్రజ్యోతి, నారాయణ దంత సురక్ష సేవలను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు రూరల్ నియోజకవర్గానికి కూడా విస్తరించినట్లు తెలిపారు.



ఒంగోలు రైల్వే స్టేషన్‌లోని ఒంగోలు ఫుడ్ ఎక్స్ప్రెస్ రైల్ కోచ్ రెస్టారెంట్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ఒంగోలుఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు శాసనసభ్యుడు, విజయ్ కుమార్, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఏఎంసీ చైర్మన్ వెంకటరావు పాల్గొన్నారు.

# పీపీఈ కిట్లు అడిగిన డాక్టర్ సుధాకర్‌ను వేధించి చంపారు

## డా.సుధాకర్ సంస్మరణార్థం కొవ్వొత్తుల నివాళిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): కరోనా సమయంలో పీపీఈ కిట్లు లేవని చెప్పినందుకు ఒక దళిత వైద్యుడిని వెంటాడి వేటాడి చంపిన సంఘటన ప్రజలెవరూ మర్చిపోలేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో డాక్టర్ సుధాకర్ సంస్మరణార్థం కార్యక్రమం నిర్వహించారు. 2021 మే 21న డాక్టర్ సుధాకర్ మరణించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్సీ కాలనీ వాసులతో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కరోనా తాండవిస్తున్న సమయంలో చాలా మందికి సరైన వైద్య సదుపాయాలు లేక చనిపోయారన్నారు. చివరకు వైద్యులకు పీపీఈ కిట్లు, మాస్కులు లేని దుస్థితిని డాక్టర్ సుధాకర్ ప్రశ్నించారన్నారు. అయితే ఓర్చుకోలేని అప్పటి వైసీపీ ప్రభుత్వం సస్పెండ్ చేస్తే.. వైసీపీ నాయకులు సోషల్ మీడియాతో పాటు ఆయన్ని నేరుగా వేధింపులకు గురి చేశారన్నారు. ఆయన గొంతు నొక్కాలన్న ఉద్దేశ్యంతో అరెస్టు చేసి అవమానించారన్నారు. ఆ ఆవేదనతో ఆయన కుంగిపోయి మరణించారన్నారు. ఆ ప్రభుత్వంలో ప్రశ్నించే వారిని ఎలా వేధిస్తారని చెప్పేందుకు సుధాకర్ మరణం సాక్ష్యంగా నిలిచిందన్నారు. కేవలం ఒక్క సుధాకర్ మాత్రమే కాకుండా ఎంతో మంది దళితుల్ని పొట్టన పెట్టుకున్నారన్నారు. వందలాది మంది పై దాడులు, అకృత్యాలు జరిగాయన్నారు. అందుకే 2024ఎన్నికల్లో ఎస్సీలంతా వైసీపీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. దళితులకు ఆత్మగౌరవం, సంరక్షణ కూటమి పాలనలో ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



# డాక్టర్ సుధాకర్‌ను వైసీపీ ప్రభుత్వం వేధించి చంపింది

## మాజీ కేంద్ర మంత్రి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

డోన్ (చైతన్యరథం): ప్యాపిలి పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ కేంద్ర మంత్రి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి దళిత మేధావి డాక్టర్ సుధాకర్ జ్ఞాపకార్థం కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్ మరణం కేవలం ఒక వ్యక్తి మరణం కాదని, అది అహంకార పాలన బలిగొన్న ఒక దళిత మేధావి ఆవేదనకు తార్కాణమని అన్నారు. కరోనా సమయంలో ప్రజల ఆరోగ్యం కోసం పోరాడిన ఒక వైద్యుడు "మాస్కులు ఇవ్వండి.. రక్షణ పరికరాలు అందించండి" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే ఆయనను అవమానించి, మానసిక రోగిగా ముద్ర వేసి, పోలీసులతో నడిరోడ్డుపై చేతులు కట్టించి అమానుషంగా ప్రవర్తించడం రాష్ట్ర ప్రజలను కలచివేసిందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వం, నిజం మాట్లాడిన వారిని అణగదొక్కడమే లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. ఒక ఉన్నత విద్యావంతుడైన దళిత అధికారిపై జరిగిన ఈ దౌర్జన్యం రాష్ట్ర చరిత్రలో ఒక నల్లటి అధ్యాయంగా మిగిలిపోయిందన్నారు. అధికార మదంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కిన గత పాలకులకు ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దళితులు, బడుగు బలహీన వర్గాలు ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, అవమానించడం గత ప్రభుత్వానికి అలవాటైపోయిందని మండిపడ్డారు. డాక్టర్ సుధాకర్ గారి ఘటనపై దేశవ్యాప్తంగా మేధావులు, మానవ హక్కుల సంఘాలు స్పందించినా అప్పటి ప్రభుత్వం కనీస మానవత్వం కూడా చూపలేదని విమర్శించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా గత పాలకులు వ్యవహరించారని, దళిత సమాజం గౌరవాన్ని దెబ్బతీసే చర్యలు చేపట్టారని అన్నారు. అలాంటి అరాచక పాలనను ప్రజలు తిరస్కరించి ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, టీడీపీ కూటమి కార్యకర్తలు, పాల్గొని కొవ్వొత్తులతో నివాళులర్పించారు.

# వైసీపీ పాలనలో అంతులేని అక్రమాలు

## ఏపీఈఎమ్‌సీఎల్ చైర్మన్, పోలంరెడ్డి దినేష్ రెడ్డి



రాజంపేట (చైతన్యరథం): తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం తెట్టు గ్రామంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబుతో నియోజకవర్గ, మండల నాయకులతో కలిసి ఏపీఈఎమ్‌సీఎల్ చైర్మన్, తంబళ్లపల్లె నియోజకవర్గం అబ్జర్వర్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. స్మరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెట్టు గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. "ఒక్క మాస్క్ అడిగితే ఇవ్వడం లేదు అండి" అని చెప్పిన ఆ మాటలు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చైతన్యానికి నాంది పలికాయని దినేష్‌రెడ్డి అన్నారు. నాడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం దళితులపై దమనకాండ కొనసాగించిన రోజుల్లో, కేవలం ఒక మాస్క్ అడిగినందుకు దళిత మేధావి డాక్టర్ సుధాకర్‌ని పిచ్చివాడిగా చిత్రీకరించి నడిరోడ్డుపై అవమానించడం, హింసించడం వంటి ఘటనలు ఈ రాష్ట్ర ప్రజల మనసుల్లో ఎప్పటికీ చెరిగిపోవన్నారు. అనంతబాబు కేసులో డ్రైవర్ శ్రీకాంత్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటన వైసీపీ పాలనలో జరిగిన దారుణాలకి నిదర్శనం. ఇలాంటి అన్యాయాలపై ప్రజలు ఇప్పటికే తమ తీర్పు ఇచ్చారు. రాబోయే రోజుల్లో కూడా వైసీపీ పార్టీకి ప్రజలు మరింత గట్టిగా బుద్ధి చెపుతారని నేను విశ్వసిస్తున్నానన్నారు. ఇదే సమయంలో ప్రజలను, నాయకులను తెలుగుదేశం పార్టీ ఎలా ఆదరిస్తుందో రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ప్రజల పక్షాన నిలబడి, న్యాయం కోసం పోరాడటం మా పార్టీ ధ్యేయమన్నారు. డాక్టర్ సుధాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



నగరి నియోజకవర్గం నిండ్ర మండలం కచరవేడు దళితవాడలో డాక్టర్ సుధాకర్ సంస్మరణ సభ

# వైసీపీ పాలనలో దళితుల నరకయాతన

## దళితులు ఎప్పటికీ జగన్‌రెడ్డిని క్షమించరన్న టీడీపీ నేతలు



అనంతపురం (చైతన్యరథం): డాక్టర్ సుధాకర్‌తో పాటు ఎంతో మంది దళితుల్ని పొట్టన పెట్టుకున్న జగన్ రెడ్డి ఎస్సీ సామాజిక వర్గం ఎప్పటికీ క్షమించదని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. అనంతపురం నగరంలో గురువారం సాయంత్రం డాక్టర్ సుధాకర్ సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ సుధాకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ కరోనా సమయంలో మాస్కులు లేవన్న పాపానికి ఒక వైద్యున్ని పిచ్చోడిని చేశారన్నారు. ఆయన సస్పెండ్ చేయడమే కాకుండా అరెస్ట్ కూడా చేసి వేధింపులకు పాల్పడ్డారన్నారు. వైసీపీ నాయకులు ఆయన పై విమర్శలు చేయడంతో మానసిక క్షోభకు గురై చనిపోయారన్నారు. డాక్టర్ సుధాకర్ ది కచ్చితంగా వైసీపీ నేతల హత్యగా భావించాలన్నారు. ఒక్క సుధాకర్ మాత్రమే కాకుండా ఎమ్మెల్సీ కార్ డ్రైవర్ గా ఉన్న సుబ్రహ్మణ్యంని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఎస్సీలపై దాడులు, హత్యలే కాకుండా ఎస్సీ సామాజిక వర్గానికి ఇచ్చే సంక్షేమ పథకాలకు అంబేద్కర్ పేరు ఉంటే.. దానిని తొలగించి తన పేరు పెట్టుకున్నారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన దారుణాలను, జగన్ రెడ్డి వ్యవహించిన తీరును ఎస్సీ సామాజిక వర్గం ఎప్పటికీ మరువదన్నారు. ఇప్పటికే ఒకసారి ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని.. భవిష్యత్ లో కూడా వారిని క్షమించే ప్రసక్తి ఉండదని టీడీపీనాయకులు స్పష్టం చేశారు. టీడీపీ నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టీడీపీరాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ, క్లస్టర్ ఇంచార్జ్ లు సాకే లక్ష్మీనరసింహ, వన్నూరప్ప, గోపాల్ గౌడ్, పొట్లూరి కేశవ నాయుడు, దళవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు మణిరవి వాల్మీకి, మోహన్ కుమార్, గోళ్ళ సుధాకర్ నాయుడు, భూలక్ష్మీ, వెంకట సుబ్బన్న, శివ తదితరులు పాల్గొన్నారు.




రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు కదిరి పట్టణం మున్సిపల్ సైదాపురం 3 వార్డులో వైసీపీ నాయకులు ఒక డాక్టర్‌ను పిచ్చివాడు అని ముద్ర వేసి హత్య చేసిన నేపథ్యంలో సుధాకర్ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ జరిగింది వైసీపీ ప్రభుత్వం లో దళితుల పై జరిగిన దాడులను,అరాచకాలను ఎండగడుతూ నిరసిస్తూ తెలుగుదేశం దళిత నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

















# అట్లాంటాలో క్రీడా పండుగ

## 'తానా' ఆధ్వర్యంలో జార్జియాలో వాలీబాల్ టోర్నమెంట్

## ఉత్సాహంగా పాల్గొన్న ఇరవై జట్ల క్రీడాకారులు, చిన్నారులు

## విజేతలను అభినందించిన 'తానా' అధ్యక్షుడు నరేన్ కొడాలి, ప్రెసిడెంట్ ఎలక్ట్ శ్రీని లావు

**జార్జియా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అట్లాంటా విభాగం ఆధ్వర్యంలో జార్జియాలోని రోస్వెల్‌లో ఉన్న డాన్ వైట్ మెమోరియల్ పార్క్‌లో 'తానా' అట్లాంటా వాలీబాల్ టోర్నమెంట్‌కు కమ్యూనిటీ నుంచి అద్భుతమైన స్పందన లభించింది. 20 టీమ్‌లు ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు క్రీడాస్ఫూర్తి ప్రదర్శిస్తూ ఆడటం అందరినీ ఆకట్టుకుంది.

పదేళ్ల వయసున్న పిల్లలు తమ తల్లిదండ్రులతో కలిసి ఒక టీమ్‌గా నిలిచి అనుభవజ్ఞులైన జట్లతో తలపడటం విశేషంగా ఆకట్టుకుంది. వారి ఆత్మవిశ్వాసం, సమష్టి కృషి, పోటీతత్వం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ వారి ఆటను ఆసక్తిగా తిలకించేలా చేసింది. ఈ టోర్నమెంట్‌ను ఇంత విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన నిర్వాహకులు, వాలంటీర్లు, ఆటగాళ్లు, స్పాన్సర్లు, వీక్షకులకు 'తానా' నాయకత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

ఈ టోర్నమెంట్ నిర్వహణలో తమను ప్రోత్సహించడంతో పాటు మద్దతు అందించిన 'తానా' అధ్యక్షుడు నరేన్ కొడాలి, ప్రెసిడెంట్ ఎలక్ట్ శ్రీని లావుకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. కాగా టోర్నమెంట్‌ను నరేన్ నల్లూరి చక్కటి సమన్వయంతో అద్భుతంగా నిర్వహించారు. తానా రీజినల్ రిప్రజెంటేటివ్ శేఖర్ బి కొల్లు, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ భరత్ మద్దినేని, సునీల్ దేవరపల్లి (సోషల్ వెల్ఫేర్ కో-ఆర్డినేటర్) టోర్నీ విజయవంతానికి సహకరించారు. 'తానా' స్థానిక నాయకులు శ్రీనివాస్ ఉప్పు, వినయ్ మద్దినేని, అనిల్ యలమంచిలి, మురళి బొడ్డు, కోటి కందిమల్ల, చైతన్య కొర్రపాటి, బాబీ, కార్తీక్ గుమ్మడి, శ్రీహర్ష యెర్నేని, శివ నాగ కూడా టోర్నీ విజయానికి కృషి చేశారు.



**విజేతలు-రన్నరప్ జట్లు**

చాంపియన్స్ లీగ్ డివిజన్ పోటీల్లో విజేతగా అట్లాంటా స్పైకర్స్ (కెప్టెన్ జాకబ్) నిలిచారు. రన్నరప్‌గా ఫీల్డ్‌స్టోన్ (కెప్టెన్ అరవింద్) టీమ్, మూడో స్థానంలో హిట్మెన్ (కెప్టెన్ కార్తీక్ గుమ్మడి) టీమ్ నిలిచింది.

ప్రీమియర్ లీగ్ డివిజన్ పోటీల్లో విజేతగా టీఎన్‌టీ (కెప్టెన్ రామ్‌జీ) నిలిచింది. రన్నరప్‌గా ఈజీపాస్-2 (కెప్టెన్ బాల్కి) టీమ్, మూడో స్థానంలో గద్దె క్యాపిటల్స్ (కెప్టెన్ మథన్) టీమ్ నిలిచాయి.

ఈ ఈవెంట్ లైవ్, ఆన్‌లైన్ కవరేజ్, రియల్ టైమ్ టోర్నమెంట్ అప్డేట్‌లను బాబీ ముఖర్జీ వేములపల్లి చక్కగా నిర్వహించారు. ఈ కమ్యూనిటీ కార్యక్రమానికి అండగా నిలిచి క్రీడలను ప్రోత్సహించిన స్పాన్సర్లు మురళి సుంకర (వీపీఆర్ రియల్టర్), సంకీర్త్ పడాల (గూస్‌హెడ్ ఇన్సూరెన్స్), బాబీ (జీపీఎస్ కిడ్స్), సాయిబాబు మద్దినేని (ఫైనాన్షియల్-మార్ట్‌గేజ్ ఎక్స్‌పర్ట్), దేశీ డిస్ట్రిక్ట్‌లకి నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# టేబుల్ టెన్నిస్ హంగామా

## కమ్మింగ్‌లో 'ఫోర్టియస్ మైనర్ లీగ్-2026' ప్రారంభం

## ఫోర్టియస్ రిక్రియేషన్ క్లబ్‌లో క్రీడాకారుల అద్భుత ప్రదర్శన

**కమ్మింగ్ (అట్లాంటా, జార్జియా):** అట్లాంటాలోని కమ్మింగ్ పరిధిలో ఉన్న 'ఫోర్టియస్ అట్లాంటా రిక్రియేషన్ క్లబ్' అద్భుతమైన క్రీడా మైలురాయి అందుకుంది. ఎంతో ఉత్కంఠభరితంగా సాగే "మైనర్ లీగ్-2026" టోర్నమెంట్ సిరీస్‌ను ఈ క్లబ్ ఘనంగా ప్రారంభించింది. టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు, అభిమానులు, స్థానిక కమ్యూనిటీ మద్దతుతో వీకెండ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లు క్రీడా ప్రేమికులను ఎంతగానో అలరించాయి.

**మేజర్ లీగ్ భాగస్వామ్యం:** ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌కు అధికారిక భాగస్వామిగా వ్యవహరించిన 'మేజర్ లీగ్ టేబుల్ టెన్నిస్' అందించిన మద్దతును ఫోర్టియస్ టేబుల్ టెన్నిస్ క్లబ్ ప్రత్యేకంగా అభినందించింది. వీరి కలయిక ఈ లీగ్‌కు మరింత ప్రాచుర్యాన్ని, ప్రత్యేక ఆకర్షణను తెచ్చిపెట్టింది. ఫోర్టియస్ అట్లాంటా రిక్రియేషన్ క్లబ్ సాధించిన అతి పెద్ద విజయాల్లో ఇది ఒకటిగా నిలిచింది.

**ఉత్సాహంగా సాగిన 'గోల్డెన్ గేమ్స్':** ఈ లీగ్ అన్ని వయసుల, విభిన్న నైపుణ్యాలు గల క్రీడాకారులకు మరపురాని వేదికగా నిలిచింది. చిన్న, పెద్ద తేడా లేకుండా ఆటగాళ్లు ఎంతో ఉత్సాహంతో పోటీపడ్డారు. ముఖ్యంగా 'గోల్డెన్ గేమ్స్' అత్యంత కఠినంగా, ఉత్కంఠభరితంగా సాగుతూ వీక్షకులకు కనువిందు చేశాయి.

**విలక్షణమైన జట్టు ఫార్మాట్:** ఈ టోర్నమెంట్‌లో



ప్రతి జట్టుకు నలుగురు ఆటగాళ్లు, ఒక కెప్టెన్ ఉండేలా ప్రత్యేకమైన ఫార్మాట్ రూపొందించారు. ఇది క్రీడాకారుల మధ్య గట్టి పోటీ పెంచడంతో పాటు స్నేహపూర్వక వాతావరణం సృష్టించింది. ఆరు వారాల పాటు సాగే రెగ్యులర్ మ్యాచ్‌లు, ఆ తర్వాత జరిగే ఉత్కంఠభరితమైన ప్లేఆఫ్ రౌండ్లలో ఆటగాళ్లు తమ అసాధారణ ప్రతిభ, పట్టుదల, క్రీడా స్ఫూర్తి ప్రదర్శించనున్నారు. ఫోర్టియస్ క్లబ్ సభ్యులతో పాటు ఇతర క్రీడాకారులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాలను చాటుకున్నారు. విభిన్న నేపథ్యాల నుంచి వచ్చిన ఆటగాళ్లు తీవ్రంగా పోటీ పడుతూనే ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ టేబుల్ టెన్నిస్‌పై స్థానిక సమాజంలో మరింత ఆసక్తి పెంచారు.

**నగదు బహుమతులు-ప్రశంసలు:**

చాంపియన్‌షిప్ టైటిల్, ఆకర్షణీయమైన బహుమతుల కోసం క్రీడాకారులు హోరాహోరీగా తలపడుతూ వీక్షకులకు వినోదం అందిస్తున్నాయి. ఫోర్టియస్ మైనర్ లీగ్-2026లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు భారీ నగదు బహుమతులు, ప్రత్యేక మెర్చండైజ్ బహుమతులను అందించనున్నారు.

ప్రముఖ కోచ్, ఈవెంట్ కో-ఆర్డినేటర్ అలెక్స్ కాజాకు, లీగ్ విజయవంతంగా ప్రారంభమవడానికి సహకరించిన ఆటగాళ్లకు, మద్దతుదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఈవెంట్‌ను కేవలం పోటీ కోసమే కాకుండా టేబుల్ టెన్నిస్ ప్రేమికులంతా ఒకచోట చేరి తమ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఒక వేదికగా డిజైన్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. అట్లాంటా పరిసర ప్రాంతాల్లో టేబుల్ టెన్నిస్ శిక్షణకు, టోర్నమెంట్లకు, కమ్యూనిటీ ఈవెంట్లకు ఫోర్టియస్ టేబుల్ టెన్నిస్ క్లబ్ ఇప్పుడు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది.













# జాక్సన్‌విల్లేలో అత్యంత వైభవంగా ఉగాది వేడుకలు

## ఉట్టిపడిన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు

## భారీగా తరలివచ్చిన ప్రవాసాంధ్రులు

## అలరించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు

**జాక్సన్‌విల్లే:** తెలుగు అసోసియేషన్ ఆఫ్ జాక్సన్‌విల్లే ఏరియా (TAJA) ఆధ్వర్యంలో 'శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది 2026' వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రవాసాంధ్రులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ప్రతిభ చాటారు. వేదికపై నృత్యాలు, సాంస్కృతిక, సంగీత ప్రదర్శనలు తెలుగుదనాన్ని ప్రతిబింబిస్తూ ఆహుతులను అలరించాయి.

ఆహుతులకు వడ్డించిన విందు భోజనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'మసాలా రెస్టారెంట్' అందించిన రుచికరమైన మధ్యాహ్నం, రాత్రి భోజనాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి. 'దేశీ హ్యాంగౌట్' వారి లైవ్ స్నాక్స్ కౌంటర్ వేడుకల్లో సందడి చేసింది. ముఖ్యంగా వేడివేడిగా కరకరలాడే జిలేబీలను లైవ్‌లో తయారు చేసి వడ్డించడం అందరికీ సరికొత్త అనుభూతి ఇచ్చింది.

రాజ్‌కమల్ ఫొటోగ్రఫీ, మీడియా టీం ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా లైవ్-స్ట్రీమింగ్ చేయడమే కాకుండా సరికొత్త రియల్-టైమ్ ఫొటో



వీక్షణ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఈవెంట్‌లో దిగిన ఫొటోలను క్షణాల వ్యవధిలోనే ఆన్‌లైన్‌లో చూసుకునే వీలు కలిగింది. దీంతో పాటు నిర్వహించిన 'రాఫిల్ గివ్‌అవేస్' (లక్కీ డ్రా) విజేతలకు బహుమతులు అందించడం ఈవెంట్‌లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘన విజయం చేసిన కమిటీ సభ్యులకు, వాలంటీర్లకు, స్పాన్సర్లకు, ప్రదర్శనకారులకు, ప్రతి తెలుగు కుటుంబానికి 'తాజా' (TAJA) బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.







# 23న ఎడిసన్‌లో 'నాట్స్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**న్యూజెర్సీ:** అమెరికాలోని ప్రవాస తెలుగు వారి ప్రముఖ సేవా సంస్థ 'ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS), 'సాయిదత్త పీఠం శ్రీశివ విష్ణు టెంపుల్ న్యూజెర్సీ' సంయుక్త ఆధ్వర్యంలో మహిళలు, పురుషులు వృద్ధుల కోసం ఒక భారీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. న్యూజెర్సీలోని ఎడిసన్ నగరంలో ఈ నెల 23వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్ జనార్ధన్ బొల్లు (MD), ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు, డాక్టర్ స్మిత, (MD), ప్రముఖ ఫ్యామిలీ మెడిసిన్ నిపుణురాలు, బీనా లోపెజ్, FNP-BC నిపుణులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు ఇస్తారు. రిజిస్ట్రేషన్ల కోసం మురళీకృష్ణ మేడిచర్ల (973-670-0578), బిందు యలమంచిలి (908-240-3167), కిరణ్ మందాడి (732-491-1776), శ్రీనివాస్ మెంతా (908-230-5390)లను సంప్రదించాలి. హెల్త్ క్యాంప్‌ను నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి పర్యవేక్షణలో నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, ఎగ్జిక్యూటివ్ కమిటీ, న్యూజెర్సీ చాప్టర్ టీమ్ న్యూజెర్సీ చాప్టర్ అడ్వైజరీ టీమ్ సభ్యులు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు.

# కళతో సమాజ సేవ

## ఫార్సిత్ కౌంటీలో 'కళ ది ఆర్ట్' వార్షిక ప్రదర్శనకు విశేష స్పందన

### రికార్డు స్థాయిలో 400 మంది అతిథుల హాజరు.... స్వచ్ఛంద సంస్థకు మద్దతుగా నిధుల సేకరణ



**ఫార్సిత్ కౌంటీ:** యువ సృజనాత్మక మనసులకు కళను బోధించడమే ధ్యేయంగా 'కళ ది ఆర్ట్' సంస్థ ప్రతిఏటా ఆర్ట్ షో నిర్వహిస్తోంది. సంస్థ వ్యవస్థాపకురాలు క్యాథీ పిన్నిక నేతృత్వంలో ఈ సంవత్సరం జరిగిన ప్రదర్శనలో ఐదు సంవత్సరాల వయసు నుంచి పైబడిన 190 మంది కళాకారులు వారు రూపొందించిన కళాఖండాలను ప్రదర్శించారు. ఇవి ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీ, అంతేరా బార్ అండ్ గ్రిల్ వేదికలుగా వైభవంగా జరిగాయి.

కళాకారులు "జర్నీ త్రూ టైమ్" అనే ఇతివృత్తాన్ని అనుసరిస్తూ కేవలం నలుపు-తెలుపు రంగులను మాత్రమే ఉపయోగించి చిత్రాలను రూపొందించడం విశేషం. అక్రిలిక్ పెయింటింగ్స్ ద్వారా రకరకాల భావాలు, బంధాలను ప్రతిబింబిస్తూ సాగిన ప్రదర్శన వీక్షకులను ఒక మధుర జ్ఞాపకాల ప్రపంచంలోకి తీసుకెళ్లింది. ఈ ప్రదర్శనను రికార్డు స్థాయిలో 400 మందికి పైగా అతిథులు సందర్శించి కళాకారుల సృజనాత్మకతను మనస్ఫూర్తిగా ప్రశంసించారు. ఇవి యువ కళాకారుల్లో మరింత ఆత్మవిశ్వాసం నింపాయి.

నిరంతరం ప్రజల రక్షణ కోసం శ్రమించే ఫస్ట్ రెస్పాండర్స్ (షెరీఫ్ కార్యాలయం, ఫైర్ డిపార్ట్‌మెంట్, కమ్మింగ్ పోలీస్ డిపార్ట్‌మెంట్, 911/EMA సెంటర్ ఉద్యోగులు) సంక్షేమం కోసం పనిచేసే B.A.D.G.E. అనే స్వచ్ఛంద సంస్థకు మద్దతుగా ఈ చిత్రాల ద్వారా నిధులు సేకరించారు.

నీలిమ గడ్డమనుగు, అనిల్ కొల్లి, రాధాకాంత్ స్వయంపాకుల, అంతేరా బార్ అండ్ గ్రిల్, ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీ, బిందు గోపాలం, సూచి అస్యూరెన్స్, సుచరిత ఆకుల, సుధారెడ్డి, ఆర్‌పీ ఎలైట్ డెకర్, రమ్య పరుచూరి, ఆశిష్ దోషి, MOH జ్యువెల్స్ వంటి దాతల సహకారంతో పాటు SSS చారిటీ & శ్రీకృష్ణ విలాస్ సంయుక్త భాగస్వామ్యంతో ఈవెంట్ విజయవంతమైంది.





# 31న 'తానా' సాహిత్య వేదిక 6వ వార్షికోత్సవం

**ఉత్తర అమెరికా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) ప్రపంచ సాహిత్య వేదిక 6వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31వ తేదీ ఆదివారం అంతర్జాతీయ వర్చువల్ సదస్సు నిర్వహిస్తోంది. "ప్రాచీన భారతీయ వేద విజ్ఞానం-ఆధునిక శాస్త్ర, సాంకేతిక ఆవిష్కరణలకు మూలం" అంశంపై ప్రముఖ ప్రవచన కర్త, సాహిత్యవేత్త, కవి పండితుడు, 'రుషిపీఠం' ఆధ్యాత్మిక పత్రిక సంపాద కుడు సామవేదం షణ్ముఖశర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేకంగా ప్రసంగిస్తారు. విశిష్ట అతిథులుగా 'భారతీయం' (గొట్టిపాటి) సత్యవాణి, డాక్టర్ గరికిపాటి గురజాడ, డాక్టర్ భువనగిరి సత్య సింధుజ, డాక్టర్ సత్య హనుమశ్రీ పాల్గొంటారు. ప్రత్యక్ష ప్రసార సమయాలు: భారతదేశం (IST): రాత్రి 7.30 గంటలకు (మే 31, ఆదివారం), అమెరికా (PST): ఉదయం 7 గంటలకు, అమెరికా (CST): ఉదయం 9 గంటలకు, అమెరికా (EST): ఉదయం 10 గంటలకు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా YuppTVలోని "తానా ప్రపంచ సాహిత్య వేదిక" టీవీ ఛానెల్ ద్వారా, టోరి (ToRE) తెలుగువన్, ఈటీవీ భారత్ ప్లాట్‌ఫారాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

# ప్రధాని అధ్యక్షతన కేంద్రకేబినెట్ సమావేశం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం సాయంత్రం కేంద్ర మంత్రిమండలి సమావేశం జరిగింది. దేశంలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, అంతర్జాతీయ పరిణామాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్షిస్తున్నారు. ముఖ్యంగా ప్రజలకు చేరుతున్న సేవలు, వివిధ పథకాల అమలు స్థితి, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల ప్రభావంపై మంత్రులతో ప్రధాని మోదీ మాట్లాడుతున్నారు. అలాగే దేశవ్యాప్తంగా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిపై కూడా సమీక్షించనున్నారు. రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు వంటి కీలక ప్రాజెక్టుల అమలు వేగం, పెట్టుబడుల పరిస్థితి, భవిష్యత్తు కార్యాచరణపై మంత్రివర్గంతో ప్రధాని చర్చించనున్నారు. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలకు దారితీస్తున్న పశ్చిమాసియా సంక్షోభంపై కూడా ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలోని పరిస్థితులు భారత ఆర్థిక వ్యవస్థపై చూపే ప్రభావం, చమురు ధరల మార్పులు, వాణిజ్యంపై పడే ప్రభావం వంటి అంశాలను ప్రధాని మోదీ సమీక్షిస్తున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల పనితీరు, తీసుకున్న నిర్ణయాలు, రాబోయే రోజుల కార్యాచరణపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. కేంద్ర మంత్రులు తమ శాఖలకు సంబంధించిన పురోగతి నివేదికలను ప్రధాని ముందు ఉంచినట్లు సమాచారం. ఈ సమావేశంలో భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలు, పెట్టుబడుల ప్రోత్సాహం, ఆర్థిక వృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మరింత సమర్థవంతమైన అమలుపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

# సీబీఐ దర్యాప్తు తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం



దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన 2024 నాటి 'ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్' యువ లేడీ డాక్టర్ అత్యాచారం, హత్య కేసు దర్యాప్తు తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కేసు విచారణలో పురోగతి, వేగంపై కేంద్రీయ దర్యాప్తు సంస్థను తీవ్రంగా నిలదీస్తూనే, కేసును మరింత వేగవంతం చేసేందుకు కీలక ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ జాయింట్ డైరెక్టర్ (ఈస్టర్న్ జోన్) నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తూ హైకోర్టు గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. ఘటన జరిగిన రోజు రాత్రి ఏం జరిగిందనే అంశంపై పూర్తి స్పష్టత కోసం ఒక నిమిషం కూడా వదలకుండా సరికొత్తగా 'టైమ్‌లైన్'ను పునర్నిర్మించాలని హైకోర్టు సీబీఐను ఆదేశించింది. బాధితురాలు ఆ రాత్రి తన సహోద్యోగులతో కలిసి డిన్నర్ చేసిన సమయం నుంచి.. ఆమె అంత్యక్రియలు పూర్తయ్యే వరకు జరిగిన ప్రతి ఒక్క ఘటన క్రమాన్ని సూక్ష్మంగా పరిశీలించాలని పేర్కొంది. ఈ మధ్య కాలంలో ఎవరెవరు అక్కడ ఉన్నారు? ఏం జరిగింది? దర్యాప్తు కథనంలో ఏవైనా కీలకమైన గ్యాప్స్ ఉన్నాయా? అనే కోణంలో ప్రతి లింక్‌ను నిశితంగా పరిశోధించాలని స్పష్టం చేసింది. నిజాన్ని వెలికితీసేందుకు, ఈ ఘటన వెనుక ఏదైనా పెద్ద కుట్ర దాగి ఉందా అనే కోణంలో విచారించడానికి సీబీఐకి కోర్టు పూర్తి స్వయంప్రతిపత్తి, స్వేచ్ఛను ఇచ్చింది. దర్యాప్తు అధికారులు తమకు అవసరమైన అన్ని మార్గాల్లోనూ విచారణ జరిపవచ్చని పేర్కొంది. కేసు దర్యాప్తు నెమ్మదించడంపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతేడాది అక్టోబర్ 7న 24 పేజీల ప్రాథమిక చార్జ్‌షీట్‌ను సమర్పించిన తర్వాత.. గడిచిన ఒక సంవత్సరం ఏడు నెలల్లో సీబీఐ సాధించిన పురోగతి ఏమిటని కోర్టు పదునైన ప్రశ్నలు సంధించింది. కోర్టు ఆందోళనలపై సీబీఐ కౌన్సెల్ స్పందిస్తూ, విచారణ ఇప్పటికీ చురుగ్గా సాగుతోందని కోర్టుకు తెలిపారు. ఈ కేసుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న సుమారు 70 నుంచి 80 మంది వ్యక్తుల స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశామని, కీలక ఆధారాలను సేకరించామని కోర్టుకు వివరించారు. ఈ కేసు విచారణలో ఇటీవల న్యాయపరమైన మార్పులు జరిగాయి. వ్యక్తిగత కారణాల వల్ల జస్టిస్ రాజశేఖర్ మంథా ఈ కేసు విచారణ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్ ఆదేశాల మేరకు ఈ కేసును కొత్త డివిజన్ బెంచ్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం జస్టిస్ షంపా సర్కార్, జస్టిస్ తీర్థంకర్ ఘోష్‌లతో కూడిన కొత్త ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. కలకత్తా హైకోర్టు పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడం, సీబీఐ నుంచి జవాబుదారీతనాన్ని డిమాండ్ చేయడంతో.. ఈ సంచలన కేసులో రాబోయే వారాలు అత్యంత కీలకమైనవిగా మారనున్నాయి.

# పాడైన కిడ్నీకి బదులు మరో కిడ్నీ తీసేసిన డాక్టర్

## రూ. 2 కోట్ల జరిమానా విధించిన జాతీయ వినియోగదారుల పరిష్కార కమిషన్



ఒక కిడ్నీకి బదులు ఇంకో కిడ్నీ తీసి ఓ మహిళ చావుకు కారణమైన డాక్టర్‌కు జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ షాక్ ఇచ్చింది. మృతురాలి కుటుంబానికి రెండు కోట్ల రూపాయల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. మృతురాలి కుటుంబసభ్యులు వేసిన కేసుపై రిటైర్డ్ జస్టిస్ ఏపీ సాహి, భరత్‌కుమార్ పాండ్యాలతో కూడిన ధర్మాసనం మే 18న విచారణ జరిపింది. 'తల్లిని ఆమె కుమారులకు.. భార్యను ఆమె భర్తకు.. గృహిణిని ఆమె కుటుంబానికి దూరం చేయడం వల్ల జరిగిన నష్టం పూడ్చలేనిది. నిర్లక్ష్యానికి డాక్టర్ భారీ నష్టపరిహారం చెల్లించాల్సిందే' అని ధర్మాసనం స్పష్టం చేసింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు 1.5 కోట్ల రూపాయలు.. నలుగురు ఫిర్యాదుదారులకు ఒక్కోరికి 10 లక్షల చొప్పున 40 లక్షల రూపాయలు.. కోర్టు ఖర్చుల నిమిత్తం లక్షరూపాయలు ఇవ్వాలని డాక్టర్‌ను ఆదేశించింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీఘర్‌కు చెందిన ఓ మహిళ 2012 ఏప్రిల్ 17వ తేదీన కడుపు నొప్పితో స్థానికంగా ఉండే ఓ నర్సింగ్ హోమ్‌లో చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు కుడి కిడ్నీలో సమస్యను గుర్తించారు. ఆ కిడ్నీని తీసివేయాలని బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు చెప్పారు. మే 6వ తేదీన కిడ్నీ ఆపరేషన్ జరిగింది. ఆమెను డయాలసిస్‌కు పంపించారు. రోజులు గడుస్తున్నా.. డయాలసిస్ చేయించుకుంటున్నా కడుపునొప్పి సమస్య ఏమాత్రం తగ్గలేదు. దీంతో ఆమె వేరే ఆస్పత్రికి వెళ్లింది. అక్కడి వైద్యులు పరీక్షలు చేసి సమస్య ఉన్న కుడి కిడ్నీ అలాగే ఉందని గుర్తించారు. ఆమెకు ఆపరేషన్ చేసిన వైద్యులు కుడి కిడ్నీకి బదులు ఆరోగ్యంగా ఉన్న ఎడమ కిడ్నీని తీసేశారని కనుగొన్నారు. బాధితురాలు దీనిపై పోలీసులను ఆశ్రయించింది. ఆస్పత్రిపై కేసు పెట్టింది. కిడ్నీ సమస్య కారణంగా రెండేళ్ల తర్వాత 2014లో మరణించింది. ఈ నేపథ్యంలోనే ఆమె కుటుంబసభ్యులు కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించారు. తమకు 2 కోట్ల రూపాయల పరిహారం ఇప్పించాలని కోరారు. తాజాగా, తుది విచారణ జరిపిన కన్స్యూమర్ కోర్టు మృతురాలి కుటుంబానికి రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలని సర్జరీ చేసిన డాక్టర్‌ను ఆదేశించింది.



# నిప్పుల కొలిమిగా దేశం

## ఢిల్లీలో తొలి వడదెబ్బ మరణం నమోదు

దేశ వ్యాప్తంగా భానుడి నిప్పులు చెరుగుతున్నాడు. ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. ఉదయం 10 గంటల తర్వాత బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలను మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండ వేడి తట్టుకోలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వడదెబ్బ కారణంగా ప్రాణాలు సైతం పోతున్నాయి.

దేశ రాజధాని ఢిల్లీలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ యువకుడు వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోయాడు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన 24 ఏళ్ల ఓ విద్యార్థి ఢిల్లీలో చదువుకుంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం అతడు వడదెబ్బకు గురై కుప్పకూలాడు. స్థానికులు అతడిని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చేర్పారు. డాక్టర్లు బాధితుడి శరీర ఉష్ణోగ్రత 105 డిగ్రీల ఫారెన్ హీట్ ఉన్నట్లు గుర్తించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. అయితే, డాక్టర్ల ప్రయత్నాలు ఫలించలేదు. చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఎండాకాలం మొదలైన తర్వాత ఢిల్లీలో చోటుచేసుకున్న మొదటి వడదెబ్బ మరణం ఇదే కావటం గమనార్హం. ఈ విషయాన్ని వైద్యాధికారులు స్వయంగా వెల్లడించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మధ్యాహ్నం వేళ అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు. ఎండలోకి వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఎబోలా వైరస్‌తో ప్రమాద ఘంటికలు

## 'ఇండియా, ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ వాయిదా

దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా, ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం ఇవాళ (గురువారం) అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. అయితే, ఆఫ్రికాలో మారుతున్న ప్రజారోగ్య పరిస్థితుల నేపథ్యంలో ఆఫ్రికన్ యూనియన్ ఛైర్‌పర్సన్, ఆఫ్రికన్ యూనియన్ కమిషన్, భారత ప్రభుత్వం పరస్పరం చర్చించుకుని సదస్సును వాయిదా వేయాలని నిర్ణయించాయి. ఈ సదస్సుకు సంబంధించిన కొత్త తేదీలను, ఇతర అనుబంధ సమావేశాల షెడ్యూల్‌ను ఇరుపక్షాలు త్వరలోనే సంప్రదింపుల ద్వారా ఖరారు చేయనున్నాయి. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ (మార్గదర్శకాలు) జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై-రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచ్‌ఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశించింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి' అని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇక, భారత్, ఆఫ్రికా దేశాల మధ్య దౌత్య, ఆర్థిక బంధాన్ని బలోపేతం చేసే ఇండియా, ఆఫ్రికా ఫోరమ్ కీలక సదస్సు, అక్కడి ఆరోగ్య సంక్షోభం అదుపులోకి వచ్చిన తర్వాత తిరిగి నిర్వహిస్తారని కేంద్రం స్పష్టం చేసింది.



## పుల్వామా మాస్టర్‌మైండ్

# హమ్జా బుర్హాన్ హత్య



పుల్వామా దాడి ప్రధాన సూత్రధారి, కేంద్ర హోంశాఖ మోస్ట్ వాంటెడ్ జాబితాలోవున్న హమ్జా బుర్హాన్ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో హత్యకు గురయ్యాడు. గురువారం ముజఫరాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తులు అతడిపై కాల్పులు జరిపారు. బుల్లెట్ గాయాలవల్ల కలిగిన అధిక రక్తస్రావంతో అతడు మృతి చెందాడు. హత్య సమాచారం భారతీయ భద్రతా వర్గాలలో చర్చనీయాంశమైంది.

హమ్జా బుర్హాన్ అసలు పేరు అర్జుమండ్ గుల్జార్ దర్. పుల్వామాలోని రత్నిపురా ప్రాంతంలో జన్మించిన అతడు నిజానికి భారత పౌరుడే. భద్రతా వర్గాలలో 'డాక్టర్' అనే మారుపేరుతో పిలుచుకొనే అతడు చిన్నప్పటి నుండే తీవ్రవాద భావజాలానికి ఆకర్షితుడయ్యాడు. కాశ్మీర్‌లో పలు చిన్నస్థాయి ఉగ్రవాద చర్యల్లో ప్రమేయం ఉన్నట్లు నమోదైన అతడు 2017లో ఉన్నత విద్య పేరుతో పాకిస్తాన్ చేరుకున్నాడు. అయితే చదువు అతడి లక్ష్యం కాదని చాలా త్వరగానే తేలిపోయింది. పాకిస్తాన్‌లో అడుగుపెట్టిన కొద్ది నెలల్లోనే నిషేధిత తీవ్రవాద సంస్థ 'అల్ బదర్'లో చేరాడు. అతడి నైపుణ్యం, వ్యూహాత్మక చాతుర్యం చూసిన సంస్థ నాయకత్వం అతడిని వేగంగా కమాండ్ స్థాయికి ప్రమోట్ చేసింది. అల్ బదర్ అనుభవం పెంచుకున్న తర్వాత కాశ్మీర్ తిరిగివచ్చిన అతడు

### పాక్ నేలపై కాల్పులకు బలి

స్థానిక యువతను వేగంగా తన వలలో వేసుకోవడం మొదలుపెట్టాడు. పుల్వామా నుండి షోపియన్ వరకు విస్తరించిన దక్షిణ కాశ్మీర్ ప్రాంతంలో అతడు తన నెట్‌వర్క్‌ను క్రమంగా, జాగ్రత్తగా నిర్మించాడు. ఆ ప్రాంతంలోని నిరుద్యోగ యువకులను, మతపరమైన అసంతృప్తిని తన సొంత ప్రయోజనాలకు వాడుకున్నాడు. జైషే మొహమ్మద్ తీవ్రవాద సంస్థతో పొత్తు పెట్టుకున్న అతడు 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా దాడికి కీలక రూపకర్తగా మారాడు. ఈ దాడిలో భారత సీఆర్పీఎఫ్‌కు చెందిన 40 మంది జవాన్లు దారుణంగా ప్రాణాలు కోల్పోయారు. ఆ విషాద ఘటన దేశాన్ని కదిలించింది. దాడికి అవసరమైన పేలుడు పదార్థాలు సేకరించి అందించిన వ్యక్తిగా హమ్జా బుర్హాన్ పేరు ముందుకు వచ్చింది. దాడి తర్వాత భద్రతా బలగాలు అతడి కోసం వ్యాపకంగా గాలింపు చేపట్టగా అతడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి పారిపోయాడు. అక్కడ్నుంచి కూడా సంస్థ కార్యకలాపాలను నడిపించాడు. 2022లో కేంద్ర హోం శాఖ అతడిని అత్యంత ప్రమాదకరమైన మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా అధికారికంగా ప్రకటించింది. నిపుణుల ప్రకారం, ఇటీవలి కాలంలో పాకిస్తాన్ భూభాగంలో, ముఖ్యంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న నాయకులను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసే సంఘటనలు పెరిగిపోతున్నాయి. ఇది పాకిస్తాన్ అంతర్గత రాజకీయాల్లో కొత్త పోకడకు సంకేతమని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హమ్జా హత్య వెనక ఎవరి హస్తమున్నదనేది ఇప్పటివరకు అధికారికంగా తేలలేదు. అయితే భారత భద్రతా వర్గాలు ఈ పరిణామాన్ని నిశితంగా పరిశీలిస్తున్నాయి. పుల్వామా దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. బాలాకోట్ వైమానిక దాళులతో భారత్ తన దృఢమైన వైఖరిని ప్రకటించింది. హమ్జా వంటి సూత్రధారులు సజీవంగా ఉన్నంత కాలం న్యాయం అసంపూర్ణంగానే ఉంటుందని శహీద్ జవాన్ల కుటుంబాలు పేర్కొన్నాయి. ఇప్పుడు అతడి మరణంతో పుల్వామా బాధితుల కుటుంబాలకు కొంత ఊరట కలిగిందని భావిస్తున్నారు.

## ఐరాసలో పాకిస్తాన్‌కు చుక్కలు చూపిన భారత్



అంతర్జాతీయ వేదికపై పాకిస్తాన్ మరోసారి తీవ్ర భంగపాటు ఎదుర్కొంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌పై నిందలు మోపేందుకు పాక్ ప్రతినిధి చేసిన ప్రయత్నం తీవ్రమైన ప్రతిదాడికి దారితీసింది. పౌరులకు రక్షణ అనే అంశంపై జరిగిన బహిరంగ చర్చలో పాక్ ప్రతినిధి జమ్మూకాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించగా, భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ అత్యంత తీవ్రంగా స్పందించారు. హరీష్ ప్రసంగం అత్యంత వాడిగా, వాస్తవ ఆధారితంగా సాగింది. నరమేధ చర్యలకు ఒడిగట్టిన దేశం భారత్ అంతర్గత విషయాలపై వ్యాఖ్యానించడం అత్యంత హాస్యాస్పదమని ఆయన తేల్చి చెప్పారు. తన మాటలకు బలం కోసం ఆయన అఫ్గానిస్థాన్‌పై పాకిస్తాన్ జరిపిన దాడులను ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఒక ఆస్పత్రిపై జరిగిన దాడిలో 269మంది ప్రాణాలు కోల్పోగా, 122మంది తీవ్రంగా గాయపడిన విషాదాన్ని గుర్తుచేశారు. అమాయక పౌరులను చీకట్లో లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపే దేశం అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాకిస్తాన్ కపటత్వానికి నిదర్శనమని హరీష్ ఆరోపించారు. తన సొంత పౌరులపై బాంబుల వర్షం కురిపిస్తూ, జాతి నిర్మూలనకు పాల్పడే దేశం ఇతర దేశాలపై నైతిక నిందలు వేయడం హాస్యాస్పదమని చాటారు. ఈ ప్రసంగం వేదికపై ఉన్న అనేక దేశాల ప్రతినిధుల నుండి సానుకూల స్పందన పొందింది. పాకిస్తాన్ ఇటీవలి కాలంలో ఐరాస వేదికలను భారత్‌కు వ్యతిరేకంగా వాడుకునే ప్రయత్నాలు పెంచింది. అయితే ప్రతిసారీ భారత దౌత్య బృందం అత్యంత ప్రభావవంతంగా స్పందించి పాక్ వ్యూహాలను నిర్వీర్యం చేస్తోంది. ఈ సంఘటన అంతర్జాతీయ వేదికలపై భారత్ పెరుగుతున్న దౌత్య నేర్పును స్పష్టంగా చాటింది.

## కిమ్-ట్రంప్ మధ్య వారధి



### జిన్‌పింగ్ ఉత్తరకొరియా పర్యటన

అమెరికా-ఉత్తరకొరియా మధ్య అణు ఉద్రిక్తతలు మళ్లీ తలెత్తుతున్న నేపథ్యంలో, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ వచ్చే వారంలో ప్యాంగ్యాంగ్ పర్యటనకు వెళ్లనున్నారని దక్షిణకొరియా మీడియా వర్గాలు నివేదిస్తున్నాయి. ఇప్పటికే చైనా భద్రతా, ప్రొటోకాల్ బృందాలు ముందస్తు ఏర్పాట్ల కోసం ఉత్తరకొరియాలో పర్యటించిన విషయం నిర్ధారణైంది. ఈ పర్యటన ద్వారా జిన్‌పింగ్ ట్రంప్-కిమ్ మధ్య మధ్యవర్తి పాత్ర పోషించవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఉత్తరకొరియా ఇటీవలి కాలంలో అణ్వాయుధ కార్యక్రమాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్తోంది. అమెరికాపై దాడికి సరిపడా సామర్థ్యం గల క్షిపణి ఇంజిన్లు, అణు పరికరాలను పరీక్షించడం ద్వారా ప్రాంతీయ ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. అంతే కాదు.. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో అయతుల్లా ఖమేనీ వంటి అగ్రనాయకులు మరణించిన పరిణామాల నేపథ్యంలో కిమ్ ప్రభుత్వం కొత్త విధాన మార్పులు చేసింది. తనకేదైనా జరిగినా.. వెంటనే అణుదాడులు జరిగేలా స్వయంచాలక వ్యవస్థలను ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం అంతర్జాతీయ సమాజంలో తీవ్ర ఆందోళన రేపింది. అమెరికా, జపాన్, దక్షిణకొరియా ఒత్తిళ్ళకు లొంగకుండా కిమ్ తన అణు కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాడు. ఈ పరిస్థితిలో చైనా ఒక్కటే కిమ్‌ను ప్రభావితం చేయగల శక్తిగా మిగిలింది. ఆర్థిక ఆంక్షలతో సతమతమవుతున్న ఉత్తరకొరియాకు చైనా ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉంది. ఈ లివరేజ్‌ను వాడి జిన్‌పింగ్ కిమ్‌ను చర్చల బల్లకు తీసుకొచ్చే ప్రయత్నం చేయవచ్చు.

ట్రంప్ తన మొదటి అధికారకాలంలో కిమ్‌తో నేరుగా చర్చలు జరిపి విశ్వాన్ని ఆశ్చర్యపరిచారు. 2019లో వియత్నాంలో జరిగిన ఆ చారిత్రాత్మక భేటీ చివరకు అణ్వాయుధ నిరాయుధీకరణ అంశంపై ఒప్పందం కుదరకుండానే ముగిసింది. అయితే ట్రంప్ మళ్లీ అధికారంలోకి వచ్చిన ఈ సందర్భంలో మళ్లీ అలాంటి చర్చలకు అవకాశాలు కలిగించేందుకు జిన్‌పింగ్ ముందడుగు వేస్తున్నారని భావిస్తున్నారు. ప్రాంతీయ స్థిరత్వం చైనాకు ఎంత ముఖ్యమో అంతే ముఖ్యంగా అమెరికన్ ప్రభావాన్ని తగ్గించడం కూడా లక్ష్యంగా ఉంది. ఉత్తరకొరియాను తనవైపు ఉంచుకుంటూ అదే సమయంలో అమెరికాతో మధ్యవర్తిత్వం వహించడం -ఈ రెండింటినీ సాధించే ఈ పర్యటన జిన్‌పింగ్ దౌత్య చాతుర్యానికి పెద్ద నిదర్శనంగా మారవచ్చు.

## హెచ్-1బీ వీసా సంక్షోభం

### అమెరికాలో భారతీయుల డాలర్ కల చెదిరిపోతుందా?

అమెరికా టెక్‌రంగంలో వీచిన లేఆఫ్స్ తుఫాను వేలాది భారతీయ కుటుంబాలను ఊహించని సంక్షోభంలోకి నెట్టింది. మెటా, అమెజాన్, ఒరాకిల్ సహా పలు అగ్రశ్రేణి సంస్థలు భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుండటంతో వారి ఉపాధి మాత్రమే కాదు -అమెరికాలో నివసించే హక్కు కూడా ప్రమాదంలో పడింది. ఈ ఏడాది మాత్రమే 1,10,000 మందికి పైగా ఉద్యోగాలు కోల్పోయినట్టు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. హెచ్-1బీ వీసాపై అమెరికాలో పని చేసే వ్యక్తులకు ఉద్యోగం పోవడమంటే ఆటోమేటిగ్గా వారి వీసా హోదా రద్దవుతుంది. అమెరికా నిబంధనల ప్రకారం, ఉద్యోగం పోయిన వ్యక్తికి కేవలం 60 రోజుల గ్రేస్ పీరియడ్ మాత్రమే లభిస్తుంది. ఆ 60 రోజుల్లోపు కొత్త ఉద్యోగం పొంది స్పాన్సర్‌షిప్ నమోదు చేయించుకోకపోతే వారు చట్టవిరుద్ధ నివాసితులుగా మారి బలవంతంగా దేశం వదలాల్సి వస్తుంది. ఈ 60 రోజుల గడువు అనేకమంది భారతీయ నిపుణులకు అత్యంత కష్టమైన పరీక్షగా మారింది. ఉద్యోగం వెతుక్కోవడం, ఇంటర్వ్యూలు ఇవ్వడం, కంపెనీ స్పాన్సర్‌షిప్ పొందడం -ఇవన్నీ రెండు నెలల్లో పూర్తి చేయడం లేఆఫ్స్ పెరిగిన ఈ వాతావరణంలో చాలా కష్టంగా ఉంది. ముఖ్యంగా ఇప్పుడు మార్కెట్‌లో ఉద్యోగాలు తక్కువగా ఉన్నందున పోటీ మరింత తీవ్రంగా ఉంది. ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారంగా కొంతమంది బీ-2 విజిటర్ వీసా కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ వీసా పొందితే మరో ఆరు నెలలు అమెరికాలో ఉంటూ ఉద్యోగ వేట కొనసాగించవచ్చు. ఇటీవలి కాలంలో ఈ బీ-2 వీసా దరఖాస్తులు భారీగా పెరిగాయి. అయితే ఇందుకు విస్తారమైన డాక్యుమెంటేషన్ అవసరమవుతుంది. పైగా హెచ్-1బీ స్టేటస్ నుండి బీ-2కి మారడం చట్టపరమైన సంక్లిష్టతలకు దారితీయవచ్చని ఇమిగ్రేషన్ న్యాయవాదులు హెచ్చరిస్తున్నారు. ఇందులో మరింత దయనీయమైన కోణం ఏమిటంటే అనేకమంది ఏళ్ళ కష్టార్జితంతో అమెరికాలో సొంత ఇళ్ళు కట్టుకున్నారు. గృహరుణాలు తీసుకున్నారు. పిల్లలను అమెరికన్ స్కూళ్ళలో చదివిస్తున్నారు. గ్రీన్ కార్డ్ కోసం సంవత్సరాల తరబడి వేచి ఉన్నారు. ఇప్పుడు ఒక్కసారిగా ఉద్యోగం పోవడంతో ఈ కలలన్నీ కూలిపోయే ప్రమాదం ఏర్పడింది.

భారతీయ ఐటీ నిపుణులు అమెరికా టెక్ రంగంలో కీలక స్థానాన్ని ఆక్రమించారు. సిలికాన్ వ్యాలీ నుండి సియాటెల్ వరకు వారి సేవలు లేనిదే పలు సంస్థలు నడవడం కష్టమే. అయినప్పటికీ లేఆఫ్స్ తుఫానులో వారూ సమానంగా దెబ్బతింటున్నారు. ఈ పరిస్థితిలో భారత్ ప్రభుత్వం వారికి ఏవిధమైన సహాయం అందించగలదనే చర్చ మొదలైంది.

## గాజా సహాయ నావపై దాడి

### ఇటలీ-ఇజ్రాయెల్ మధ్య దౌత్య సంక్షోభం



గాజాకు మానవతా సహాయం తీసుకువెళ్తున్న అంతర్జాతీయ నావపై ఇజ్రాయెల్ బలగాలు జరిపిన చర్యలు ఒక ముఖ్యమైన యూరోపియన్ మిత్రదేశంతో దౌత్య సంక్షోభాన్ని తెచ్చింది. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ తమ పౌరులతో ఇజ్రాయెల్ బలగాలు అవమానకరంగా వ్యవహరించిందని తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్ తక్షణం క్షమాపణ చెప్పాలని, నిర్బంధించిన ఇటలీ పౌరులను విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తుర్కియే నుండి బయలుదేరిన గ్లోబల్ సుముద్ నౌక గాజాలో ఆకలితో అలమటిస్తున్న పౌరులకు సహాయ సామగ్రి అందించేందుకు సముద్రమార్గంలో ముందుకు సాగింది. గాజా సముద్ర మార్గాన్ని ముట్టడించిన ఇజ్రాయెల్ బలగాలు ఈ నావను అడ్డగించి, అందులోని మానవతా సంస్థల కార్యకర్తలను నిర్బంధించాయి. నిర్బంధించిన వ్యక్తుల చేతులు వెనక్కి కట్టి, మోకాళ్ళపై కూర్చోబెట్టి, నుదురు నేలకు ఆనించిన వీడియోను ఇజ్రాయెల్ మంత్రి ఇటమార్ బెన్ గ్వీర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వివాదాస్పదమయ్యారు. ఈ చర్య అంతర్జాతీయంగా తీవ్ర నిరసనలు రేపింది. ఇటలీ-ఇజ్రాయెల్ సంబంధాలలో ఈ సంఘటన కొత్త ఉద్రిక్తతలకు దారితీసింది. ఇజ్రాయెల్ సాంప్రదాయ మిత్రదేశమైన ఇటలీ కూడా ఈ వైఖరికి వ్యతిరేకంగా నిలబడడం గాజా సంఘర్షణలో ఇజ్రాయెల్ అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న మారుతున్న అభిప్రాయాలను ప్రతిబింబిస్తోంది. పౌరుల ఆకలి సమస్యను పరిష్కరించే మానవతా కార్యక్రమాలను నిరోధించడం అంతర్జాతీయ మానవతా చట్టాలకు విరుద్ధమని అనేక దేశాలు పేర్కొంటున్నాయి.

స్పోర్ట్స్

చైతన్యరథం

## అథ్లెట్ల పాలిట 'టెంపుల్'!



న్యూఢిల్లీ: క్రీడా రంగంలో సాంకేతికత పోషిస్తున్న పాత్ర అంతా..ఇంతా కాదు. క్రికెట్‌లో అయితే ఇప్పుడు ప్రతిదీ టెక్నాలజీనే. క్రమంగా సాంకేతికత అన్ని ఆటల్లోకి ప్రవేశిస్తోంది. తాజాగా..బ్యాడ్మింటన్‌లోకీ అడుగుపెట్టింది. ఏస్ షట్లర్ పీవీ సింధు ఈ మధ్య పోటీల సమయంలోనూ, బయటా కణత వద్ద ఓ పరికరం ధరించి కనిపిస్తోంది. బెంగళూరులో ఇటీవల ఓ క్రీడా సమ్మేళనంలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కలిసిన సందర్భం లోనూ సింధు ఆ పరికరంతో కనిపించింది. దాంతో అది ఏమిటనే విషయమై ఆసక్తి ఏర్పడింది. అది కృత్రిమ మేధస్సుతో పనిచేసే ఓ చిప్. పేరు 'టెంపుల్'. అథ్లెట్ల మెదడులో రక్తప్రసరణ ఎలా జరుగుతుందో ఆ పరికరం తెలియజేస్తుంది. క్రీడాకారుల మానసి క పరిస్థితిని గుర్తిస్తుంది. వారిలో ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో విశ్లేషిస్తుంది. ఈ సమాచారం ఆధారంగా ఆటగాళ్ల శిక్షణ అంశాల్లో కోచ్‌లు కచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో వ్యవస్థాపకుడు దీపిందర్ గోయెల్ ఈ పరికరాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఇది ప్రయోగాత్మక దశలో ఉంది. అన్నీ పూర్తయి అందుబాటులోకి వస్తే అథ్లెట్లకు 'టెంపుల్' వరమేనని క్రీడా వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

## రోయింగ్ కోచ్ ఇస్మాయిల్‌కు మొండిచేయి



న్యూఢిల్లీ: సుదీర్ఘకాలంగా జాతీయ రోయింగ్ జట్టుతో పనిచేస్తున్న ద్రోణాచార్య అవార్డు గ్రహీత, దిగ్గజ కోచ్ ఇస్మాయిల్ బేగ్‌కు భారత రోయింగ్ సమాఖ్య మొండిచేయి చూపింది. జపాన్ వేదికగా జరిగే ఆసియా క్రీడలకు భారత జట్టు కోచ్‌ల బృందంలోకి ఇస్మాయిల్‌ను తీసుకోలేదు. తెలుగువాడైన ఇస్మాయిల్ శిక్షణలోనే గత ఆసియాడ్‌లో భారత్ 5 పతకాలు సాధించింది.

## అక్టోబరు 11 నుంచి రంజీలు

**బీసీసీఐ దేశవాళీ క్యాలెండర్ విడుదల**

న్యూఢిల్లీ: దేశవాళీ క్రికెట్ క్యాలెండర్ 2026-27 షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఈ సీజన్‌లో పురుషులు, మహిళలు, వివిధ వయో విభాగాలకు సంబంధించి మొత్తం 1788 మ్యాచ్‌లను బోర్డు నిర్వహించనుంది. ఆగస్టు 23 నుంచి దులీప్ ట్రోఫీ, అక్టోబరు ఒకటినుంచి ఇరానీ ట్రోఫీ జరుగనుంది. మరో వారం తర్వాత తొలి దశ రంజీ ట్రోఫీ మ్యాచ్‌లను అక్టోబరు 11 నుంచి నవంబరు 5 వరకు, రెండో దశను జనవరి 17 నుంచి మార్చి 3 వరకు నిర్వహించనున్నారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని నవంబరు 14 నుంచి జరపనున్నారు. దేశవాళీ వన్డే ట్రోఫీ విజయ్ హజారే డిసెంబరు 14 నుంచి జరుగుతుంది.

# రాంచీకి ధోని..ప్లే ఆఫ్స్‌కి చేరితే వస్తాడా?



చెన్నై: ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అంటే ధోనీ.. ధోనీ అంటే చెన్నై సూపర్ కింగ్స్. ఆ జట్టుకు ధోనీ ఐదు సార్లు టైటిల్స్ అందించాడు. వయసు పెరుగుతున్నా, గాయాల పాలవుతున్నా ధోనీని ఆ జట్టు వదులుకోవడం లేదు. దీంతో గతేడాది చివర్లో బ్యాటింగ్‌కు వచ్చి అభిమాను లను అలరించాడు. ఈ సీజన్ లో కూడా అలాగే చేస్తాడని అందరూ అనుకున్నారు. అయితే అతడు ఇప్పటివరకు సీఎస్కే తరఫున బరిలోకి దిగలేదు. ఫిట్‌నెస్ సమస్యలతోనే అతడు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. సీఎస్కే ఇప్పటికే లీగ్ దశలో 13 మ్యాచ్‌లు ఆడేసింది. తన చివరి లీగ్ మ్యాచ్‌ను గుజరాత్ టైటాన్స్‌తో ఈ రోజు (గురువారం) అహ్మదాబాద్‌లో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో అయినా ధోనీ ఆడతా దని అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. అయితే వారికి నిరాశ తప్పడం లేదు. ఎందుకంటే ధోనీ అహ్మదాబాద్‌కు కాకుండా రాంచీ వెళ్లాడు. ఎందుకు వెళ్లాడనేది తెలియదు కానీ, ఈ రోజు మ్యాచ్‌కు మాత్రం అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం సీఎస్కే 12 పాయింట్లతో ఏడో స్థానంలో ఉంది. గుజరాత్‌తో మ్యాచ్‌లో గెలిస్తే సీఎస్కే ఖాతాలో 14 పాయింట్లు ఉంటాయి. పంజాబ్, కేకేఆర్, ఆర్ఆర్ తమ చివరి మ్యాచ్‌ల్లో ఓడిపోతే సీఎస్కేకు ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం వస్తుంది. ఒకవేళ అద్భుతం జరిగి చెన్నై జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరితే ధోనీ ఆడతాడని వార్తలు వస్తున్నాయి. మరి, ధోనీని మరోసారి మైదానంలో చూడాలనుకునే అభిమానుల ఆశలు నెరవేరతాయో లేదో చూద్దాం.

# ఆరో స్థానానికి టీమిండియా

**డబ్ల్యూటీసీ పట్టికలో బంగ్లా పైపైకి**

దుబాయ్: పాకిస్థాన్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను బంగ్లాదేశ్ క్లీన్ స్వీప్ చేయడం టీమిండియాపై ప్రభావం చూపింది. డబ్ల్యూటీసీ (వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్) పట్టికలో ఇప్పటిదాకా ఐదో స్థానంలో కొనసాగిన టీమిండియా.. ఇప్పుడు ఓ స్థానం కోల్పోయి ఆరుకు పడిపోయింది. భారత్‌ను దాటి బంగ్లాదేశ్ 5 స్థానానికి చేరుకుంది. తాజా డబ్ల్యూటీసీ సీజన్‌లో తొమ్మిది టెస్టులాడిన భారత్.. 4 విజయాలు, 4 ఓటములు, ఓ డ్రాతో 48.15 శాతం పాయింట్లతో ఉంది. నాలుగు టెస్టులకు గాను బంగ్లా 2 విజయాలు, ఓ ఓటమి, డ్రాతో 58.33 శాతం పాయింట్లతో పైకి ఎగబాకింది. పట్టికలో ఆస్ట్రేలియా (87.50 శాతం) టాప్‌లో ఉండగా.. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక 2, 3, 4 స్థానాల్లో నిలిచాయి. ఇంగ్లండ్, పాకిస్థాన్, వెస్టిండీస్ వరుసగా 7, 8, 9 స్థానాల్లో కొనసాగుతున్నాయి.



## బంగ్లాదేశ్ క్లీన్ స్వీప్

**రెండో టెస్ట్‌లోనూ పాక్ చిత్తు**



సిల్హెట్ (బంగ్లాదేశ్): పాకిస్థాన్‌తో రెండో టెస్ట్‌లో బంగ్లాదేశ్ 78 పరుగులతో విజయం సాధించి సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. అలాగే బంగ్లాదేశ్ టెస్ట్ చరిత్రలో వరుసగా నాలుగు టెస్టులు నెగ్గడం కూడా ఇదే తొలిసారి. గత ఏడాది ఐర్లాండ్‌ను 2-0తో ఓడించింది. 437 పరుగుల ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 316/7తో బుధవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్థాన్ 358 రన్స్‌కు ఆలౌటైంది. కిందటి రోజు బ్యాటర్లు రిజ్వాన్ (94), సాజిద్ ఖాన్ (28) ఆఖరి రోజు ఉదయం గంట పాటు బంగ్లా బౌలర్లను నిలువరించారు. ఇక..బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 278, రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులు చేసింది. పాకిస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో 232 రన్స్ సాధించింది.

## రెండోరౌండ్‌కు దేవిక, మాళవిక



కౌలాలంపూర్: మలేసియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్న మెంట్‌లో దేవికా సుహాగ్, మాళవికా బన్సోద్, అస్మితా చాలిహా ముందంజ వేశారు. దేవిక 19-21, 21-18, 21-19తో పార్క్‌గా ఎన్ (కొరియా)పై, మాళవిక 21-17, 16-21, 21-9తో హొన్నె (జర్మనీ)పై, అస్మిత 21-16, 21-13తో తలితా (ఇండోనేసియా)పై నెగ్గి రెండోరౌండ్ చేరారు. ఇక ప్రణయ్-నరవొక (జపాన్)చేతిలో, లక్ష్యసేన్-ఉబైదిల్లా (ఇం డోనేసియా), తరుణ్-వాంగ్ పోవీ (తైపీ) చేతిలో ఓడారు.

# తొలి టీ20 ప్రపంచకప్ గెలుస్తాం

ఢిల్లీ: వన్డే ప్రపంచ కప్ 2025 గెలిచిన భారత మహిళల జట్టు ఇప్పుడు టీ20 వరల్డ్ కప్ కోసం సిద్ధమవుతోంది. జూన్ 12 నుంచి ఈ మెగా టోర్నీ ఇంగ్లండ్ వేదికగా జరగనుంది. జులై 5న ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో ఫైనల్ పోరు జరగ నుంది. 1983లో కపిల్‌దేవ్ సారథ్యంలో భారత పురుషుల జట్టు తొలి ప్రపంచకప్‌ను ఆ మైదానంలోనే ముద్దాడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ ప్రస్తుతం తన ముందున్న లక్ష్యం గురించి వెల్లడించింది. లార్డ్స్ వేదికపై టీ20 ప్రపంచ కప్ 2026 టైటిల్‌ను గెలవాలని ఆశిస్తున్నట్లు తెలిపింది. 'కపిల్ దేవ్ సారథ్యంలో భారత పురుషుల జట్టు లార్డ్స్ మైదానంలో తొలి ప్రపంచ కప్ గెలి చింది. అదే మైదానంలో మేము కూడా మా తొలి టీ20 ప్రపంచ కప్ గెలిస్తే అద్భుతంగా ఉంటుంది. ఒకసారి ప్రపంచకప్ ముద్దాడిన



తర్వాత జట్టులో ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం మేము ఒత్తిడిలో లేము. మరోసారి వరల్డ్ కప్ ముద్దాడే క్షణాన్ని ఆస్వాదించేందుకు సిద్ధంగా ఉన్నాం. మా జట్టు ఇప్పుడు మరింత ఉత్సాహంగా ఉంది. వన్డే ప్రపంచ కప్‌లో భారత జట్టు విజయం సాధించడం మహిళల క్రికెట్‌పై ఎంతో ప్రభావం చూపింది. దాన్ని ఇలాగే కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం. భారత మహిళా జట్టుకు ఓ ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఉంది. కీలక మ్యాచుల్లో గెలవాలంటే ఎలాంటి పరిస్థితుల్లో అయినా పోరాడే ప్లేయర్లు అవసరం. మా జట్టులో అందరూ అలాంటి ప్లేయర్లే ఉన్నారు. ఆఖరి వరకు పోరాడి విజయం సాధించాలనే కసితోనే ఆడుతాం' అని జెమీమా వెల్లడించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలో బరిలోకి దిగనున్న భారత మహిళల జట్టు.. టీ20 ప్రపంచకప్ 2026లో గ్రూప్-1లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లతో పోటీ పడనుంది. జూన్ 14న బర్మింగ్‌హామ్‌లో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌తో భారత జట్టు టోర్నీని ప్రారంభించనుంది.

చైతన్య రథం
సినిమా
శుక్రవారం 22 మే 2026 XI



## వింటేజ్ చిరుని చూపిస్తా

మెగాస్టార్ చిరంజీవి హీరోగా బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లి దర్శకత్వం లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'మెగా158'. ఈ ప్రాజెక్టను గురువారం పూజా కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఇక ఈ సినిమా కోసం అభిమానులు చూపించిన ప్రేమ, ఉత్సాహంపై దర్శకుడు బాబీ సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ నోట్‌ను పంచుకున్నాడు. ఫ్యాన్స్ అందించిన భారీ రెస్పాన్స్ తనపై మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నాడు. తాను 'మెగా158' చిత్రాన్ని ఒకే ఒక స్పష్టమైన ఉద్దేశ్యంతో తెరకెక్కిస్తున్నట్లు బాబీ ఈ నోట్‌లో స్పష్టం చేశాడు. మనం ఎప్పుడూ సెలబ్రేట్ చేసుకునే 'మెగాస్టార్' ఇమేజ్‌కు మాత్రమే కాకుండా, తరాల తరబడి అందరూ ఎంతగానో అభిమానించే ఆయనలోని ఒక గొప్ప నటుడిని గౌరవించే విధంగా ఈ సినిమా ఉండబోతోందని హామీ ఇచ్చాడు. చిరంజీవిలోని వింటేజ్ నటనను, మాస్ ఎలిమెంట్స్‌ను ఈ చిత్రంలో అద్భుతంగా చూపించబోతున్నట్లు హింట్ ఇచ్చాడు. చివరగా, ఈ సినిమా వింటేజ్ అభిమాను లకే కాకుండా.. ఈ తరం ప్రేక్షకులకు కూడా ఒక సరికొత్త అనుభూతిని ఇస్తుందని బాబీ ధీమా వ్యక్తం చేశాడు. థియేటర్లలో మెగాస్టార్ సృష్టించబోయే ర్యాంపేజికి అందరూ సిద్ధంగా ఉండాలం టూ ఫ్యాన్స్‌లో పూనకాలు తెప్పించాడు. ఈ ఎమోషనల్ నోట్‌తో 'మెగా158' చిత్రంపై అంచనాలు ఒక్కసారిగా మరింత పెరిగాయని చెప్పాలి.

## నిశ్శబ్దం దాచిన తుపాన్‌గా..




అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను షేర్ చేశారు. 'ప్రతి అడవిలో ఒక నిశ్శబ్దం ఉంటుంది. అది ఒక పెద్ద తుఫానును దాచి ఉంచుతుంది' అంటూ ఈ సినిమా బ్యాక్‌డ్రాప్‌పై మేకర్స్ ఒక హింట్ ఇచ్చారు. ఈ చిత్రం పూర్తి వైల్డ్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్ర ప్రీ-లుక్ పోస్టర్ చూస్తుంటే సత్యదేవ్ ఈసారి సరికొత్త రగ్గడ్

టాలీవుడ్ వర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ ప్రస్తుతం చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్నాడు. ఇప్పటికే 'రావు బహదూర్' అనే చిత్రాన్ని ఆయన రిలీజ్‌కు రెడీ చేశాడు. ఇక తన నెక్స్ట్ చిత్రానికి సంబంధించిన అప్డేట్స్ ఇచ్చేందుకు ఆయన సిద్ధమయ్యాడు. ఆయన కెరీర్‌లో 16వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న 'ఎస్‌డి16' సినిమాకు సంబంధించిన టైటిల్ మరియు ఫస్ట్‌లుక్‌ను మే 22న ఉదయం 11:07 గంటలకు అధికారికంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన లుక్‌లో, విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రానికి అజయ్ నాగ్ దర్శకత్వం వహిస్తుండగా, రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శశిధర్‌రెడ్డి పడమటి, శివచరణ్ రెడ్డి జక్కిడి ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తుండగా సింజిత్ ఎర్రమిల్లి సంగీతం అందిస్తున్నాడు. మరి ఈ చిత్రానికి ఎలాంటి టైటిల్‌ను ఫిక్స్ చేస్తారో.. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ ఎలా ఉండబోతుందో తెలియాలంటే కొద్దిగా వెయిట్ చేయాల్సిందే.

## జాగ్రత్తపడుతున్న ప్యారడైజ్





న్యాచురల్ స్టార్ నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో, రా యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు న్నాయి. మోహన్‌బాబు విలన్‌గా నటిస్తున్న సినిమాను ఆగస్ట్ 21న విడుదల చేసేందుకు చిత్రబృందం పక్కా ప్లానింగ్‌తో ఉంది. అయితే, ఇటీవల టాలీవుడ్‌లో జరిగిన కొన్ని పరిణామాలు ఇప్పుడు ఈ మూవీ టీమ్‌ను ఆలోచనలో పడేశాయి. ఇటీవల విడుదలైన 'పెద్ది' ట్రైలర్‌కు ఊహించని విధంగా మిక్స్ టాక్ రావడం.. అలాగే 'డ్రాగన్' గ్లింప్స్‌పై సోషల్ మీడియాలో జరిగిన చర్చలు ప్రేక్షకులలో ఉన్న క్రేజ్‌ను కాస్త తగ్గించాయి. 'సలార్', 'కేజీఎఫ్' వంటి బ్యాక్‌డ్రాప్‌లను పోలి ఉండటంపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఈ పరిణామాలను నిశితంగా గమని స్తున్న 'ప్యారడైజ్' బృందం, తమ సినిమా విషయంలో ఇలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త పడాలని డిసైడ్ అయింది. ప్రస్తుతానికి ఈ సినిమా నుండి వచ్చిన 'ఆయా షేర్' పాట చార్ట్ బస్టర్‌గా నిలిచినప్పటికీ, ఇకపై వేసే ప్రతి అడుగు చాలా కీలకం. అనిరుధ్ రవిచందర్ అందించబోయే మిగతా సాంగ్స్,అలాగే రాబోయే టీజర్, ట్రైలర్ల విషయంలో చాలా కేర్ తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులతోపాటు నార్త్ ఆడియన్స్‌ను కూడా దృష్టిలో పెట్టుకుని, పబ్లిసిటీ మెటీరియల్‌ని పక్కాగా ప్లాన్ చేయకపోతే సినిమా హైప్‌కు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

## జైలర్-2 టార్గెట్ అదేనా?

బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన 'జైలర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'జైలర్-2'పై భారీ అంచనాలున్నాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ షూటింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లోనే పూర్తయింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే, చిత్రాన్ని తొలుత వేసవి బరిలో రిలీజ్ చేయాలని భావించారు. కానీ, కొన్ని కారణాలవల్ల అది వాయిదా పడింది. ఇక తాజా సమాచారం ప్రకారం, మేకర్స్ ఈ చిత్రాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 10 లేదా 11న థియేటర్లలోకి తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. లాంగ్ వీకెండ్‌తోపాటు వినాయక చవితి పండుగను క్యాష్ చేసుకునేలా ఈ డేట్స్‌ను పరిశీలిస్తుండగా, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. మొదటి భాగంలాగే ఈ సీక్వెల్‌లో కూడా భారీ తారాగణం నటిస్తోంది. శివ రాజ్‌కుమార్, ఎస్.జె.సూర్య, మోహన్‌లాల్, రమ్యకృష్ణ, మిర్నా మీనన్, యోగిబాబు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.



## సలార్-2పై ప్రశాంత్ క్లారిటీ



కన్నడ ఇండస్ట్రీ నుంచి పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసిన దర్శకుల్లో ప్రశాంత్ నీల్ ఒకరు. ప్రస్తుతం గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్‌తో డ్రాగన్ సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన బర్త్‌డే స్పెషల్ గ్లింప్స్ నెట్టింట సునామి సృష్టిస్తోంది. తారక్‌ను ఇదివరకెన్నడూ చూడని నయా అవతార్‌లో చూపించబోతున్నట్లు విజువల్స్ చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ప్రశాంత్ నీల్ లైనప్‌లో ప్రభాస్‌తో చేయబోయే సీక్వెల్ ప్రాజెక్టు సలార్-2 ఉందని తెలిసిందే. ప్రస్తుతం తాను డ్రాగన్‌పైనే ఫోకస్ పెట్టానని ప్రశాంత్ నీల్ చెప్పగా.. డ్రాగన్ తర్వాత ప్రశాంత్ నీల్ మరో స్టాండలోన్ సినిమాపై పనిచేయనున్నాడని పుకార్లు హల్‌చల్ చేస్తున్నాయి. వీటిపై తాజాగా ప్రశాంత్ నీల్ క్లారిటీ ఇచ్చాడు. డ్రాగన్ తర్వాత తాను సలార్-2పై పనిచేయనున్నట్లు చెప్పాడు. సలార్-2 కూడా సెట్స్‌పైనే ఉందని డ్రాగన్ తర్వాత తప్పకుండా ఈ సినిమాకు పనిచేయడం జరుగుతుందని క్లారిటీ ఇచ్చేశాడు. ప్రశాంత్ నీల్ తొలిసారి తెలుగు హీరోల్లో ప్రభాస్‌తో కలిసి సలార్ సినిమా చేయడంతో ఈ క్రేజీ కాంబో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించింది. ఇక ఇప్పటికే పూర్తి కావాల్సిన సలార్-2ను డ్రాగన్ సినిమా కారణంగా ముందుకు నెడుతూ వస్తున్నాడు. ఈ క్రమంలో యశ్‌తో చేయబోయే కేజీఎఫ్-3 సినిమాపై కూడా ప్రేక్షకుల్లో డైలామా నెలకొంది. ఇదిలా ఉంటే మరోవైపు ప్రశాంత్ నీల్ మైథలాజికల్ సబ్జెక్టుపై పనిచేసేందుకు రెడీ అవుతున్నాడని.. యాక్షన్ జోనర్‌నుంచి త్వరలోనే బయటకు రాబోతున్నాడంటూ వార్తలు కూడా ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి.

## దేవర-2 ఉన్నట్టా? లేనట్టా?

ఎన్టీఆర్ హీరోగా రానున్న తాజా సెన్సేషనల్ ప్రాజెక్ట్ "డ్రాగన్". ఈ చిత్రం తర్వాతఎన్టీఆర్ లైనప్‌లో మరిన్ని భారీ సినిమాలున్నాయి.అయితే వీటిలో దేవర-2 ఉందా? లేదా? అన్న



దానిపైనే చర్చ మొదలైంది. దర్శకుడు కొరటాల శివ ఈ సినిమా స్క్రిప్ట్ పనులు కూడా పూర్తి చేసినట్టు టీం నుంచి క్లారిటీ వచ్చింది. కానీ సినిమా ఉంటుందా ఉండదా అనే సస్పెన్స్ మాత్రం అలానే కొనసాగుతోంది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా విషయం లో తారక్ పుట్టినరోజు సందర్భంగా దేవర నిర్మాణ సంస్థ బర్త్ డే విషెస్ చెప్పారు. కానీ దేవర-2కోసం ఎలాంటి హింట్ ఇవ్వలేదు. పైగా ఇంకా ఇంట్రెస్టింగ్ అంశం ఏంటంటే మొన్నామధ్య జాన్వీ కపూర్‌కి బర్త్ డే విషెస్ చెప్పిన దేవర హ్యాండిల్ నుంచి తారక్ పుట్టినరోజు విషెస్ కూడా రాలేదు. సో వీటితో దేవర-2 ప్రస్తుతానికి హోల్డ్‌లో ఉందా? లేక పూర్తిగా లేనట్టేనా? అనే ప్రశ్న మళ్లీ మొదటికే వచ్చింది.